THE ANDHRA PATRIKA, MADRAS



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త.
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

Regd. No. M. 1118 | సంపుటం 37. సంచిక నెం. 159 | వికృతి సం॥ శ్రావణ బ॥ ఏకాదశి శుక్రవారం 8-9-1950 | విడిపత్రిక వెల 1 అణా.

'భారతీయులు కార్యశూరులనిరుజువుచేయవలసినసమయమిది'

కేవలం వాక్శూరులేననే అపవాదును పోగొట్టవలెననినెహ్రూ హెచ్చరిక

అస్సాంలో ప్రధాని నెహ్రూ పర్యటన సమాప్తి

ఢిల్లీకి ప్రయాణం

గౌహతి, సెప్టెంబరు 7 అస్సాంభూకంప పీడిత ప్రాంతంలో మూడు రోజుల నిర్విరామ కార్యక్రమాన్ని ముగించుకొని భారతప్రధాని నెహ్రూ నేటి ఉదయం 9-10 గంటలకు ప్రత్యేక విమానంలో కాహికుచీ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళారు

నెహ్రూవెంట ఆయనపుత్రి శ్రీమతి ఇందిరాగాంధి, పరిశ్రమలమంత్రి హరికృష్ణ మెహతాబ్ గారులుగూడా నున్నారు విమానంలో బయలుదేరడానికి పూర్వం షిల్లాంగ్ నుంచి ఏరియా ఉద్యోగులను కలుసుకొని ముచ్చటించారు. విమానాశ్రయంవద్ద సైనికులు గౌరవవందనంజరిపి వీడ్కోలు చెప్పారు.

గౌహతి పట్టణంనుంచి కాహికూచి విమానాశ్రయంవరకు వున్న 13 మైళ్ళ దారి పొడుగునా ప్రజా సమూహాలుచేరి ప్రధానికాయలో వెళ్లుతున్నప్పుడు హర్షధ్వానాలు చేశారు.

అస్సాం ప్రజలకు పండ్రోలు సందేశం

భూకంపపీడితప్రాంతాలలో తక్షణ కర్తవ్యం పేదవారికి నివాస నిర్మాణమని ప్రకటన: స్వయం సహాయ ప్రాధాన్య వివరణ

గౌహతీ, సెప్టెంబరు 7: "భారతీయులు వాక్శూరులేగాని కార్యశూరులు గారన్న ప్రవాదును రద్దుచేయాలి. ప్రజలు చైతన్యయుతమైన శక్తినీ, పనులనూ ప్రదర్శించాలి" అని భారతప్రధాని పండిట్ నెహ్రూ అస్సాం ప్రజలకు పిడ్రోలు సందేశం ఇచ్చారు.

నేటి ఉదయం ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఇంకా ఈవిధంగా ఉద్బోధించారు.

అస్సాములో భూకంపంవల్లా, వరదలవల్లా బాధితులైన వారికష్టాలలో భారతీయులందరూ పాలుపంచుకోవలసి ఉన్నప్పటికీ, దెబ్బతిన్న ప్రాంతాలను పునర్నిర్మించుకొనే భారం రాష్ట్రప్రజలదే.

భూకంపంవల్ల నష్టపడనివారు దెబ్బతిన్న ప్రాంతాలవిషయమై ఏమిచేస్తారన్నది చూడవలసి ఉన్నది ప్రభుత్వం సాధ్యమైనంతగా సహాయపడుతుంది. కాని పనిచేసే ఉత్సాహం ప్రజలనుంచి రావలసిఉన్నది తమ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం చేసుకొనడానికి వారే కృషి చేయాలి.

సహాయం జరగవలసి ఉన్నది పేదలైన బాధితులకుగాని, ధనికులకుకూడా సహాయం చెయ్యడంలో ఒక సూత్రానికి కనిపించాలి

సహాయ పునరావాసాల సమస్యను సైన్యవంతమైన దృక్పథంనుంచి చూడాలి కాని దీనికై అస్సాము ప్రజలు, అందులోనూ బాధితులు కానివారు, ముందుకువచ్చి కృషి

6-వ పేజీ చూడుడు

ధ్వజస్తంభం బంగారు తొడుగు అపహరణ

తిరుపత్తేరీ సెప్టెంబరు 7: ఇచ్చటికి చేరువనున్న మేల విరరాఘవపురములోని వైష్ణవదేవాలయ ధ్వజస్తంభం బంగారు తొడుగులో శాంతిభాగమును ఎవ్వరో అపహరించిరని యిచ్చటికి వార్తవచ్చినది.

చిట్టగాంగ్‌కు 1,200 మంది పాకిస్తాన్ సైనికులు

కొలంబో సెప్టెంబరు 7: 1,200 మంది పాకిస్తాన్ సైనికులు తూర్పు పాకిస్తానువందలి చిట్టగాంగ్‌కు ఈ మీదుగా వెళ్లెదరని, నేడు వారిద్వుటికి వచ్చెదరని అనుకొనుచున్నారు రమఱేడ బొగ్గువేసికొనుటకు కాల్దుకోలంబో వారిద్వుటనుండెదరని తెలియుచున్నది. ఈ సైనికులు పాకిస్తానునుండి తూర్పుపాకిస్తానుకు వెళ్లుచున్నారని, భూమిమీద భారతదేశమునుండా వెళ్లుటకంటె సముద్రమీదవెళ్లుటవల్ల ఖర్చు తక్కువని సింహళీయులందలి పాకిస్తాన్ హైకమిషనరు పలీమ్‌ఖాన్ గారు చెప్పారు

చెన్నరాష్ట్రంలో కాల్చబడిన కమ్యూనిష్టులు

ఆంధ్రజిల్లాలలో పోలీసులు కాల్చివేసిన కమ్యూనిష్టులసంఖ్య 78 అరెస్టు చేయబడిన వారిసంఖ్య 1772 విచారణకై కోర్టులకు హాజరుచేసిన కమ్యూనిష్టులసంఖ్య 832 ప్రజలు ఒప్పచెప్పిన కమ్యూనిష్టులసంఖ్య 82 అయియున్నదని న్యాయశాఖామంత్రి శ్రీ మాధవ మీనన్ గారు గురువారం అసెంబ్లీ సమావేశంలో శ్రీ వి రాఘవయ్యగారి ప్రశ్నకు బదులుగా చెప్పిరి

పుల్ల చెరువులో పోలీసుస్టేషనుపై దాడి

కర్నూలుజిల్లా మార్కాపూరు తాలూకా పుల్ల చెరువులోని పోలీసుస్టేషనుపై జూలై 1 తేదీ కమ్యూనిస్టులు దాడిగా వచ్చిన సంగతి వాస్తవమేనని ఆసంఘటన వ్యవహారమునూర్చి యింకా విచారణ సాగుచున్నందున వివరాలు బయటపెట్టడం లేదు కరం కాదని శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నకు సమాధానముగా మంత్రి మాధవ మీనన్ గారు చెప్పిరి

ఈసంఘటనలో ప్రాణనష్టమేమీ కలుగలేదని మాత్రం అనుబంధ ప్రశ్నకు సమాధానమిచ్చినట్లు తెలియవచ్చినది.

వేగూ ఆక్రమణకు ఉత్తర కొరియుల్ల విశ్వప్రయత్నం

నగరానికి 7 మైళ్లలో తీవ్ర యుద్ధం

టోక్యో, సెప్టెంబర్ 7: కొరియా 120 మైళ్ల రంగం అంతటా ఉత్తర కొరియన్లు జరుపుతున్న దాడుల తీవ్రత ఎంతమాత్రమూ తగ్గలేదనీ, అయితే మిత్రరాజ్య బలాలు వాటిని తిరగకొట్టటమో, నిరుపయోగంచేయటమో చేసినవనీ అమెరికన్ 8 వ సైన్య కార్యాలయం నేడు ప్రకటించింది

మిత్రరాజ్యాల చేతిలోఉన్న కీలకనగరం టేగూకు ప్రమాదం ఇంకా ఎక్కువయినది అన్ని వైపులనుంచీ 60 వేలమంది కమ్యూనిష్టు సైనికులు టేగూమీదికి దూసుకువస్తూన్నారు ఉత్తరాన మిత్రబలాలు కత్రుదాడికి వెనక్కు తగ్గిపోయినవి ఇప్పుడు కమ్యూనిష్టు సేనలు నగరానికి 7 మైళ్లలోకి రావటంతో, నగరం ఫిరంగి పేటలోకి వచ్చింది

తూర్పున పోహాంగ్-టేగూ రహదారిపైని కమ్యూనిష్టులు 10 మైళ్ల దక్షిణాన వున్న గండికొట్టి కోంగ్జూవైపుకి తిరుగుతిరిపోతున్నారు ఈ గండిని పూడ్చటానికి అమెరికన్ రిజర్వు బలాలు ఉరికించబడినవి

పోహాంగ్ రేవుకి 6 మైళ్లు దక్షిణంగా ఉన్న విమానమైదానాన్ని శుక్రవారాత్రి అమెరికన్ సేనలు ఖాళీ చేసినవి.

మిత్రరాజ్యాలసేనలు కోంగ్జూకి ఉత్తరంగానూ, టేగూకి 20 మైళ్లు తూర్పుగా వున్న కీలకశైలల రోడ్డు కూడలి యోంగ్నాక్ దగ్గరా ఉత్తర కొరియన్ల థాటిని నిలవరించినవని అమెరికన్ 8 వ సైన్యకార్యాలయం ప్రకటించినది.

టేగూనగరానికి ఏర్పడ్డ ప్రమాదాలన్నిటిలోకి ఉత్తరంనుంచి కమ్యూనిష్టులు చేస్తున్న దాడి బలవత్తరమైనది. నగరానికి ఉత్తరంగా ఉన్న కాపాక్ దుర్గాన్ని శత్రువు స్వాధీనపరచుకొన్న అమెరికన్ మొదటి అశ్వికపటాలం ఈ సంగతి నిర్ధారించుకున్నది ఈసందు కనిపెట్టి 2 బలిష్ఠమైన కమ్యూనిస్టుదళాలు నగరానికి ఈశాన్యంగా ఉన్న కొండ కనుమల్లోకి ఎగరికి తెలియకుండా దూసుకువచ్చినవని టేగూని ఎదుర్కొంటున్న కమ్యూనిష్టు సేనలకు 84 రష్యన్ టాంకులు ఉన్నవి.

టేగూకి పైభాగాన కాంక్‌టాంగు రహదారిపైని ఉన్న బ్రిటిష్ సేనలు ఈ నెల 5 వ తేదీ కత్రు కమ్యూనిస్టుదళాల దాడులను తిరగకొట్టినవని, మధ్యభాగంలో అమెరికను నాకౌదళ సైనికులు, రెండవపటాలాలు కలసి కమ్యూనిష్టులు జరిపిన అనేక దాడులను తిరగకొట్టినవి

తూర్పున రేవును రక్షిస్తున్న అమెరికన్ 25 వ పటాలం నిన్నరాత్రి తీవ్రమైన ఫిరంగి కాల్పులకు లోనయినది.

అమెరికన్ సప్లాయి

వాషింగ్టన్, సెప్టెంబరు 6 సెప్టెంబరు 1 వ తేదీ నరకూ కొరియాయుద్ధంలో 8868 మంది అమెరికన్ సైనికులు నష్టపడ్డారని అమెరికన్ రక్షణశాఖ నేడు ప్రకటించింది. ఆగస్టునెల చివరలో ప్రకటించిన లెక్కకన్నా ఇందులో 2 వేలు ఎక్కువ నష్టాలు ప్రకటించబడ్డవి.

599 మంది చనిపోయినట్లూ, 5886 మంది గాయపడినట్లు, గాయపడ్డవారిలో 88 మంది మరణించినట్లూ 2698 మంది కనిపించకపోయినట్లు ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

యాటంబాంబుని షేధతీర్మానానికి బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ల సభలో ఓటమి

బ్రైటన్, సెప్టెంబర్ 6: అటరబాంబులను నిషేధించి, ప్రస్తుతం ఉన్న బాంబులను నాశనంచేసి, అంతర్జాతీయ కంట్రోలును నెలకొల్పటం కోసం, బ్రిటన్ ఐక్యరాజ్య సమితిద్వారా ప్రయత్నించాలన్న ప్రతిపాదన నేడక్కడ జరుగుతున్న బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్స్ కాంగ్రెసు సమావేశంలో ఓడిపోయింది. చర్చ జరుతున్నప్పుడు హాలులో పెద్ద గందరగోళం జరిగింది.

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్థూలంగా సమర్థిస్తూ సమావేశం ప్రతిపాదించిన విదేశ వ్యవహారాల నివేదికపై జరగ్గా ఈ తీర్మానాన్ని చర్చిస్తూ సమావేశ నిర్వాహకులు ప్రకటించటంలో ఈ గలభా బయలుదేరి, 10 నిమిషాలపాటు జరిగింది పత్యులలకా అరుచుకుంటూ నివేదిక మీదికి రాబటానికి తోసుకున్నారు.

హెచ్ గుమస్తాల యూనియన్ అధ్యక్షుడూ, పార్లమెంటు సభ్యుడూ అయిన వాల్టర్ పాలీ సభా నిర్వాహకుల నిర్ణయాన్ని ఖండిస్తూ, తీర్మానాన్ని దాని అర్హతా పర్యవసాల మీదనే చర్చించటం అవసరమని ఉద్ఘాటించాడు లేకపోతే కూట్టాడే వారికి పైను గాలదని ఆయన అన్నాడు. కొంత సేపు తీవ్రమైన వర్షణలు జరిగినవి మీదట పాలీ, ఆయన సహచరులూ కూట్టాడ టానికి కారణమైన వ్యాధినిర్వటానికి అధ్యక్షుడు బులర్ అంగీకరించాడు.

ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి సర్ విన్సెంట్ ట్యూనన్ మాట్లాడుతూ, ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులను పట్టి, రష్యాపైఖరిని పట్టి సభ్యులంతా అమెరికాలోని అటంబాంబులను నాశనంచేయాలన్న ఈ ప్రతిపాదనను తోసివేయాలని హెచ్చరించాడు.

వైజ్ఞానిక సంస్థల ఉద్యోగుల సంఘం తరపున డా॥ పి డెల్లియు బ్రియాన్ తీర్మానాన్ని సమర్థించాడు.

వోటు చేయగా మొత్తం 8½ లక్షలసభ్యులలోనూ 56 లక్షల మంది తీర్మానాన్ని ప్రతిఘటించినట్లు తేలినది

తూర్పు ఆసియాదేశాల ఆర్థిక ఒప్పుదల సమస్య

సమితి ప్రత్యేకసంఘం ఆలోచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: ఇటీవలి తూర్పు ఆసియా దేశాలలో అభివృద్ధి చెందిన సంపదలను ఆర్థికాభివృద్ధి కోసం ఎట్లా వినియోగించడం అనే సమస్యను ఐక్యరాజ్య సమితి ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం ప్రత్యేకంగా చర్చిస్తున్నదని సంఘ కార్యదర్శి డాక్టర్ పి ఎస్ లోకనాథన్ చెప్పాడు. ఈ విషయమై సంఘోద్యోగులు ఇద్దరు కిందటి వారం భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారని, పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చించటానికి ఇప్పుడు కరాచీలో ఉన్నారని ఆయన తెలియజేశాడు. ఇప్పుడాయన కరాచీలోనే ఉన్నాడు.

ఈ తదన సంఘ సమావేశం కరాచీలో జరుగుతుందనీ, 1951 ఫిబ్రవరి 27 వ తేదీన ప్రారంభం కావచ్చునని, పాక్ ప్రధాని లియాకత్ అలీఖాన్ ప్రారంభించవచ్చునని ఆయన నేడు చెప్పాడు.

సంఘ ప్రతినిధులు కిందటి వారం భారత ప్రభుత్వంతో ఈ కింది అంశాలను చర్చించారు:

ప్లానింగుకు సంబంధించిన సమస్యలు; వాణిజ్య ఒప్పందాలు అమలు జరుగుతున్న పద్ధతి; ఈ ప్రాంతదేశాలు ఒకదానితో నొకటి చేసుకునే వ్యాపారాన్ని ఎక్కువ చేసే అవకాశాలు; ఈ ప్రాంతంలోని చిన్న పరిశ్రమలూ, గృహపరిశ్రమలూ పెంపొందించే అవకాశాలు.

ఈ అంశాల్లో ఇతర ప్రభుత్వాలు సంపాదించిన అనుభవాలకు భారత ప్రభుత్వోద్యోగులకు తెలుసు కేయటమే సంప్రదింపుల లక్ష్యమని ప్రకటించబడినది.

కొరియా, ఫార్మోజాల భవిష్యత్తును నిర్ణయించడంలో ఆసియా సలహాకుస్థానం

అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 6 అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ నేడు పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ, కొరియాదేశంలో పడగొట్టిన విమానంలో రష్యనువైమానికుడుండడంలో విశేషం ఉన్నదని అన్నాడు. విమానం రష్యాదికావచ్చు, కాకపోవచ్చు ఒక్క విమానం ఇట్టివాడి దొండుకు చేసిందో తెలియదు కాని అందులో రష్యనువైమానికుడుండడంవల్ల కొరియాయుద్ధం విజయవంతంగా ముగిందకలసిన అవసరం వ్యక్తమౌతున్నదని ఎచిసన్ అన్నాడు

కొరియా, ఫార్మోజాల భవితవ్యాన్ని బ్రిటన్, ఫ్రెంచి, అమెరికను విదేశాంగమంత్రులు నిర్ణయించకపూర్వం ఆసియా దేశాల సలహా తీసుకొన బడుతుందని ఎచిసన్ చెప్పాడు

ఆయన ఇంకా ఈ కింది విషయాలను చెప్పాడు.

కొరియాలోని అమెరికను విమానాలు యుద్ధలక్ష్యాలపై మాత్రమే బాంబులు వేస్తున్నవి

పశ్చిమయూరపు రక్షణ యత్నాలలో పశ్చిమజర్మనీ పాల్గొనడానికి ఉచితమైనవిధానం ఆలోచించడం వాంఛనీయం. పైవారం న్యూయార్కులో బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ విదేశాంగమంత్రులు సమావేశమైనప్పుడీ విషయం చర్చిస్తారు.

తూర్పుయూరపు దేశాలకు బ్రిటిష్ యంత్రపరికరాలు పంపడం విషయమై అమెరికా బ్రిటనులకుమధ్య త్వరలోనే ఒప్పందంకుదురుతుంది దీనినిగురించి కొంతకాలంగా సంప్రదింపులు సాగుతున్నవి.

అమెరికా తరపునా, ఐక్యరాజ్యసమితి తరపునా సేనాజాయకుడుగా పనిచేసే జనరల్ డగ్లసు మెకార్థర్ భాగ్యతపై చైనాజాతీయవాదులకువిమానసహాయం పెంచుతూ పెద్దదైనయుద్ధసామగ్రి పంపబడుతున్నది. ఫార్మోజాలోని సైనిక బలాలను బలపరచడం మెకార్థర్ బాధ్యత

ఫార్మోజాలోని చైనాజాతీయ వాదులు చైనాపై దాడిచేసేటందుకు ప్రోత్సాహం ఇచ్చేదర్యతేదీ అమెరికా చేయడంలేదు అట్టి దాడికి అవకాశంలేదు"

ఉత్తరకొరియాను నిరసించే అమెరికన్ తీర్మానంపై మండలిలో రష్యా 'వీటో'

లేక్ సక్సెస్, సెప్టెంబరు 6: నేడు భద్రతామండలిలో అమెరికా ప్రతిపాదనపై రష్యాప్రతినిధి జాకబ్ మాలిక్ వీటో ప్రయోగించాడు. ఇది రష్యా ప్రయోగించిన 44 వ వీటో.

అమెరికా ప్రతిపాదన, ఐక్యరాజ్యసమితిని నిర్లక్ష్యంగా చూస్తున్నందుకు ఉత్తర కొరియాను నిరసిస్తూ, తమిళ్లక్ష్యాన్ని అంతమొందించాలని, ఉత్తర కొరియాకు ఎతరూ తోడ్పడకూడనీ, యుద్ధం కొరియా వాటి విస్తరించే చర్యలు చేయకూడనీ కోరుతున్నది.

కొరియానుంచి విదేశీబలాలు నిష్క్రమించాలన్న రష్యాప్రతిపాదనకు 8 వోట్లు ప్రతికూలంగా వచ్చినవి తటస్థపు, యుగోస్లావియాలు వోటులో పాల్గొనలేదు.

చైనా సేనలతో కలిసిపోరిన 3 సైనిక దళాలు ప్రస్తుతం ఉత్తరకొరియా సేనలతో కలిసి పోరుతున్నవని చైనా జాతీయ ప్రతినిధి డా॥ సియాంగ్ చెప్పాడు.

ముందలి సమావేశం రేపు మధ్యాహ్నానికి వాయిదాపడింది.

లండన్, సెప్టెంబరు 6 కాశ్మీర్ సమస్య పత్రి సర్ ఓవెన్ డిక్సన్ శుక్రవారంనాడు లండన్‌కుంచి బయలుదేరి న్యూయార్క్ వెడతారు న్యూయార్క్ వెళ్లిన తరువాత, కాశ్మీర్ తగాదాలో తన మధ్యవర్తిత్వ వైఫల్యంపై భద్రతామండలికి నివేదిక సమర్పిస్తారు.

ప్రకటన

అంధ్ర బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు—మచిలీపట్టణము.

బ్యాంక్ నెట్ ఆఫీసు ఒకటి
1950-వ సం॥ సెప్టెంబరు 7-వ తేదీన
తిరుపతిలో (చిత్తూరు జిల్లా)
తెరవబడినది.

ఈ ఆఫీసులో అన్నివిధాలైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

ఇం. రామచంద్రమూర్తి,
యం. పి. సి. ఎ. ఐ. ఐ. బి.,
అక్టింగ్ జనరల్ మేనేజరు



రేడియో

సెప్టెంబరు 9 శనివారం

విజయవాడ

ఉ 7 తెలుగున వార్తలు. 7-15 అనంత లక్ష్మీకళాకోవిదకు (రి). 7 30 పట్నాల పల్లా రావు. క్లారినెట్ 8 ఆంగ్లమున వార్త 8-15 శ్రోతలకు కోరిన రికార్డులు. 8-30 పి. బాగరాజం.

మ 1 చిత్రవాణి (రి). 1-30 ఆంగ్లమున వార్త 1-40 హిందీలో వార్త 1-50 తెలుగున వార్త బొమ్మరిల్లు నిర్వహణ ఏడిద కామేశ్వరరావు. పిలుపుపాట కనిత్రయోదరి బాటిళ, ప్రపంచపుటింటలు పిరమిడ్లు. కబుర్లపోసు కొయలపేర్లు. తపాలాపంచి. చిలుకపల్లుకులు

సా 5-30 పట్నాల పళ్ళారావు క్లారినెట్ 6 ఆంగ్లమున వార్త 6-10 స్థానికప్రకటనలు, వాతావరణము. 6-20 గీతమంజరి ఘంటసాల వెంకటేశ్వరరావు (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం. మనప్రాచీన శాస్త్రసంపద యుద్ధము ప్రసంగం ఎస్. వెంకటరావు తూ చుకోరికగీతం, విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7 తెలుగున వార్త 7-15 సినిమా సంగీతం (రి) 7-30 ఉత్తరమాసకలో పరి. శ్రోతలకు త్తరాలు జవాబులు. 7-45 మద్రాస్ వరె. 9 ఆంగ్లమున వార్త 9-15 పరయిలిస్ త్రయము. నిలయవిద్వాంసులు. 9-30 ఎం. ఎస్ సుబ్బలక్ష్మి (రి) 9-45 వి రవీంద్రనాథ్ ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రా సహ.

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము. 7-30 యెలపుల్లి ఎం. కె రత్నవల్లి 8 ఆంగ్లమున వార్త 8-15 ఉదయ గానము (రి). 8-30 నిలయవిద్వాంసుడు.

మ 1. (బి) వరె 1-30 ఆంగ్లమునవార్త 1-40 హిందీలోవార్త 1-50 ఫిడిల్ సంగీతం (రి) 2-10 (బి) వరె 2-15 ఎ జ పెల్వం పిళ్లై 2-45 కదంబం (రి) 4 (బి) వరె

సా 5-30 తెరకుండూర్ వి. శ్రీనివాసాచార్ 6 ఆంగ్లమున వార్త 6 40 స్థానికప్రకటనలు వాతావరణము 6-20 హిందుస్థానీ సంగీతము. 7 గీతమంజరి (రి) 7-30 తమిళమున ప్రసంగం. 7-45 దేవరకోట వాసుదేవయ్యగారు వీణ 9. ఆంగ్లమున వార్త 9-15 ఆంగ్లమున కార్యక్రమం 9-30 (బి) వరె 10. పాశ్చాత్యసంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వార్త 7-15 నేలం డి చెల్లమయ్యంగార్ (రి) 7-30 (ఎ) వరె 8 30 బాలానందం నిర్వహణ జ్ఞాయపతి కామేశ్వరి

మ 1. మహిళామండలి రాజోయి చిన్నబాడ గేయము రచన ఆడవిబాపిరాజు. ఎదిగే శిశువు క్రమశిక్షణ ప్రసంగం ఎస్. పి. ద్వారా కాపార్థసారథి. దిల్లీలో వాద్యము ఇంచెనీ చూడండి పొయనమలు క్రమసంగం టి డి ఇందిరాబాయి 1-30 (ఎ) వరె 1-40 ఫిడిల్ సంగీతం (రి) 1-50 తెలుగునవార్తలు 2 వేణువు నిలయవిద్వాంసుడు. 2-15 పిల్లల కార్యక్రమం తమిళమున 4. పిల్లలకార్యక్రమం ఆంగ్లమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా. 5-30 (ఎ) వరె 5-20 హిందుస్థానీ సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రాచీన శాస్త్రసంపద. యుద్ధము. ప్రసంగం. ఎస్. వెంకటరావు. తూచుకోరిక గీతము. విశేషాలు. ప్రకటనలు. ధరలు. వాతావరణము. 7 తెలుగు వార్త 7-15 సినిమా సంగీతం (రి) 7-30 సంస్కృత సాహిత్యము. దండిపద బాలిత్యము. ప్రసంగం కోటముందర రామశర్మ. 7-45 (ఎ) వరె. 9-30 తంజావూరు ఎం త్యాగరాజన్. (రి) 9-45 పి. ఎ పెరియనాయకి. ఎ. ఐ ఆర్. ఆర్కెస్ట్రా సహ. 10 శాస్త్రీయ సంగీతం (రి)

హైద్రాబాద

ఉ 7 తెలుగున వార్త 7-15 ఎ ఆర్ వెంకటరామయ్య. 7-45 కలయిలో. నిలయ విద్వాంసుడు. 8 ఆంగ్లమున వార్త 8 16 వి. ఆర్. ధియోధార్. 9-15 భజన్ గీత్ ఆషా పర్వార్.

మ 12.30 సంగీత్ సంయోగ్ (రి) 1 కి హిందీ ఆశ్మ తలత్ మహమూద్ హుమంతి కుమార్ (రి). 1-10 శాస్త్రీయ సంగీతం (రి) 1-30 ఆంగ్లమున వార్త 1-40 కదంబం (రి). 1-50 తెలుగున వార్త

సా 5 వి. ఆర్ ధియోధార్. 5-20 భజన్ పాపాశాబటో పాధ్యాయ. 6 ఆంగ్లమున వార్త 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 గీత్ భజన్. పాపాశాబటో పాధ్యాయ. 6-35 భజన్. ఆషా పర్వార్. 6 45 గ్రామసీమ. గీతావళి 7 తెలుగున వార్త 7-15 గ్రామసీమ. మన వ్యవసాయ సమస్య- సహకార పద్ధతులు. వీణ ఎస్ కారతీబాయి. విశేషాలు. మార్కెట్ ధరలు. వాతావరణము 8-15 ఉర్దూలో ప్రసంగం. 8-30 ఎస్ కారతీబాయి. వీణ. 9 ఆంగ్లమున వార్త 9 15 హిందీలో వార్త 9-30 ఆకాశ వర్తమానాలు శ్రోతల పత్రికారికి జవాబులు. 9-40 ఖయాల్ సింగర్ ముక్తార్. వి. ఆర్. ధియోధార్. 10 భజన్ గీత్. పాపాశాబటో పాధ్యాయ. 10-20 వి. ఆర్. ధియోధార్.

"ప్రతినిధుల ఎన్నికకు, సలహా సంఘానికి ఏవిధమైన సంబంధమూ లేదు"

ఎన్నికల నిర్వహణకు పాటిల్ గారు సర్వతంత్ర స్వతంత్రులని వెంకట్రావుగారి వివరణ

చెన్నపట్నం, సెప్టెంబర్ 7: "ప్రతినిధుల ఎన్నికల నిర్వహణకు ఎస్ కె పాటిల్ గారు సర్వతంత్ర స్వతంత్ర అధికారములు గలిగి ఉన్నారు. 40 మంది ప్రతినిధులు 9 వ తేదీన ఎన్నుకొనే అయిదుగురు సలహాసంఘ సభ్యులకు ఎన్నికలతో నిమిత్తములేదు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు ఎన్నికలకు ఎట్టి సంబంధమూ ఉండరాదని అఖిలభారత కాంగ్రెసు సంఘము ఎన్నడో తీర్మానము చేసిఉన్నది." ఈ సలహాసంఘం రాష్ట్రకాంగ్రెసు పరిపాలనలో పాటిల్ గారికి సలహా ఇచ్చుటకు మాత్రమే ఉద్దేశింపబడినది," అని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావుగారు నేడు ఢిల్లీ నుంచి విమానంలో వచ్చిన మీదట ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా తెలిపిరి.

జాతీయ కాంగ్రెసు జరిగేలోపల ప్రతినిధుల ఎన్నికలు సాంతమునకా అది అడుగగా అది దుర్భటమని తమ అభిప్రాయమనియు, పాటిల్ గారు ఈ లోపల ముగించగలరని అభిప్రాయపడుచో తరుకన్న సంతోషించువారు ఉండరని వెంకట్రావుగారు సమాధాన మిచ్చిరి

పాటిల్ గారు ఎప్పుడు వచ్చెదరు, ఎన్నికలు ఎప్పుడు జరిపెదరన్న ప్రశ్నకు తమకు ఆపంగతి తెలియదనియు, ఎల్లుండి జరుగబోవు అఖిలభారత కాంగ్రెసుసంఘ ఎన్నికలలోను, సలహాసంఘ సభ్యుల ఎన్నికలలోను పాల్గొనుటకుమాత్రమే వచ్చితిమని వెంకట్రావుగారు తెలిపిరి.

వెంకట్రావుగారుతిరుచనాపల్లి ఎక్స్ప్రెస్ లో బయలుదేరి 9 విజయవాడలో జరుగు ఎన్నికలలో పాల్గొందురు. వాటి ఎక్స్ప్రెస్ లో బయలుదేరి జాగపూరుకు చేరి 10 వ తేదీకి ఢిల్లీ చేరెదరు 18 వ నాటికల్లు బయలు దేరి వచ్చెదరు.

ఆంధ్రకాంగ్రెసు కార్యాలయాధ్వర్యం

పాటిల్ ప్రతినిధి నేడో రేపో విజయవాడ వచ్చే సూచన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 6: ఆంధ్ర కాంగ్రెస్ ప్రత్యేకాధికారి ఎస్ కె పాటిల్ ప్రతినిధి రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయాధ్వర్యం వహించటానికి రేపో ఎల్లుండో ఇక్కడికి రావచ్చునని ఢిల్లీ నుంచి వచ్చిన ఒక కాంగ్రెస్ వాది తెలిపినారు. పాటిల్ జాతీయ కాంగ్రెసు ఆమోదరీతి మేరకే ఇక్కడికి రాగలరనీ, అప్పుడు ఎన్నికలు జరపడానికి పొద్దనమార్గాలు అన్వేషిస్తారనీ కూడా ఆ కాంగ్రెసువాది తెలిపారు

నేడు రాష్ట్రకాంగ్రెసు వర్గానికి చెందిన 26 మంది, వెంకటరావుగారి వర్గానికి చెందిన 8 మంది ఢిల్లీ నుంచి వచ్చారు.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘమును రద్దు చేస్తూ కార్యవర్గంచేసిన తీర్మానాన్ని పండిట్ నెహ్రూయే తయారుచేసినారనీ, దానిపై రంగారావుగారికి నెహ్రూకూ కొంచెం వాగ్వాదం కూడా జరిగిందనీ తెలిసింది.

కార్యవర్గనిర్ణయంపై శాసన సభ సభ్యుల వ్యాఖ్యలు

'ప్రకాశంగారి కృషి ఫలించవలెను'

శ్రీ వెంకటరెడ్డి ఎం. ఎల్. సి. గారు ఇట్లు తెలుపుచున్నారు:

"వర్కింగుకమిటీవారు నియమించిన పాటిల్ మున్నగువారు వచ్చి విచారణచేసి రాష్ట్రకాంగ్రెసు కార్యకర్తలు పాక్షికముగా వర్తించుచున్నారని స్పష్టముగా నిర్వేదించియుండుట అందరికీ తెలిసినదే. అందువలన అఖిలభారత కాంగ్రెసు వర్కింగుకమిటీవారు ప్రత్యేకాధికారిని నియమించి, వ్యవహారమును పదుపనిచో గర్వంతరము ఏమున్నది? కాంగ్రెసు నిబంధనావళిలోగూడా రాష్ట్రకాంగ్రెసులపై తీవ్ర ఆరోపణలు ఉన్నపుడు వాటిని రద్దుచేసి స్పెషల్ ఆఫీసరును వేయవలెనని స్పష్టముగా ఉన్నది. వర్కింగుకమిటీవారు అంతటితో ఆగలేదు. ప్రజాస్వామ్య పద్ధతిలో వారికిగల అధికారములపై ఉన్న 88 మంది సభ్యులనే నొక్కివారు. రాష్ట్రకాంగ్రెసుపై పందలకొలదీ, వేలకొలదీ ఫిర్యాదులు పోయిందు వనే తూపని జరిగింది.

రాజకీయ పరిజ్ఞానము యత్కించిత్తైనా గలవారందరూ, ఆంధ్రరాష్ట్రములో రాష్ట్రకాంగ్రెసు ప్రజాస్వామ్య సూత్రములను ఎట్లు భగ్నపరిచినదీ, నియంతృత్వ ధోరణిలో ఎట్లు వ్యవహరించినదీ తెలుసుకొనియే ఉన్నారు అందుకు తార్కాణం కర్నూలు జిల్లా. కాగ ఇప్పుడు వర్కింగుకమిటీవారు ఒక ప్రత్యేకాధికారిని నియమించి ప్రశాంత వాతావరణమును కల్పించారు. ప్రాథమికసభ్య జాబితాల అనంబద్ధముగ నున్నవని పాటిల్ గారు తెలిపి ఉన్నారు అట్టివిడ ఆ జాబితాలను పలహా సంఘం వారితో సహా సభ్యులోకనచేసి పునః సవ్యమైన జాబితాలు చేసి ఎన్నికలు జరిపించినచో ఎంతయు సమంజసముగా ఉండగలదు.

ఇప్పటి ఈ అనుకూల పరిస్థితులలో ప్రకాశం ప్రభృతులు అంతర్గతత పైనే దృష్టిని లగ్నము చేయుట కర్తవ్యము అందుకు మూలోటి కారకందరూ అన్ని విధములా సహాయము చేయగలము."

"చాలా యోగ్యమైన నిర్ణయం"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని రద్దు చేయుచూ వర్కింగుకమిటీవారు గావించిన తీర్మానముపై రొక్కం రామమూర్తి ఎం ఎల్ ఎ గారు ఇట్లు వ్రాయుచున్నారు.

"ఇప్పటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమును రద్దుచేసి, దిల్లీ కాంగ్రెసుసంఘం ఎన్నిక అయ్యేదాకా వర్కింగు కమిటీవారు చేసిన ఏర్పాటు చాలా యోగ్యంగా ఉన్నది ఇంతకన్న వేరే మార్గాంతరం లేదు ఈ సంఘాన్ని రద్దు చేసి ఉండకపోతే ఆంధ్ర కాంగ్రెసు వర్గాలలో పూర్తిగా అరాజకం ఏర్పడిపోయేడి అఖిలభారత కాంగ్రెసు సంఘమును, జిల్లా కాంగ్రెసు సంఘాలను లక్ష్యముచేయక రాష్ట్రకాంగ్రెసు చూపిన అవిధేయత, కాంగ్రెసు వారులలో పురిగొల్పిన అశిక్షణ ఇంతవరకు తెచ్చినది. కోస్తాలలో దాదాపుగూడా వారేదారితీసి, వారి అదుపుతప్పిపోయిన వారిని దూషించుటకు పూనినారు.

ఈ వివాదంలో ప్రజాభిప్రాయమునుఅణచివేయకుండా చక్కగా ప్రతిబింబింపజేసి యథార్థ పరిస్థితులను ఎప్పటికప్పుడు ఎరుక చేసినందుకు "ఆంధ్రపత్రిక"కు ఎంతయు అభినందించుచున్నాను. ఉన్మత్తశ్లోకములను జాచుటవల్ల వ్యాధి కుదురదు. దుష్టాంగాన్ని అరికట్టి శిష్టాంగములను రక్షించుటే పరియైన ధర్మము. అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చేసినపని అదే అందుకు ఎవ్వరూ చింతింద పనసరము లేదు."

'ఇంతకన్న చేయదగినదిలేదు'

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసును రద్దుచేయుచు వర్కింగు కమిటీవారు గావించిన నిర్ణయంపై శ్రీ గోపదరం వెంకటరెడ్డి ఎం. ఎల్. ఎ. గారు ఇట్లు తెలుపుచున్నారు:- "ఆంధ్రరాష్ట్రములో ప్రస్తుత మేర్పడి ఉన్న పరిస్థితులలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ వారు చేసిన తీర్మానము సముచితమైనది ఇంతకంటె ఉత్తమ మార్గము ఇప్పటి పరిస్థితులలో ఏదియును లేదు"

'భేషైన తీర్పు'

మేదరి సాగేశ్వరరావు ఎం ఎల్ ఎ గారు ఇట్లు వ్రాయుచున్నారు:

"వర్కింగుకమిటీవారు భేషైన తీర్పును, తీర్మానమును చేసిఉన్నారు. పదిమందిఉన్న గ్రామంలో రామముందిరం ఉంటుందని మనకు తెలుసు. అట్లనే పదిజిల్లులున్న ప్రతిచోటున ఇప్పటి రాష్ట్రకాంగ్రెసువారి కీర్తి ప్రతిష్ఠలు సుప్రసిద్ధములు. దౌర్జన్యం, అక్రమం చెయ్యడానికిసూడా ఒకమతి అంటూ ఉన్నది. అసమర్థ దుర్జనత్వంలో ఇప్పటి రాష్ట్రకాంగ్రెసును మించినవారు ఆంధ్రదేశంలో బహుశః లేరు; ఇకముందు రాబోయే ఎడతెగనిపాపం జాడని కట్టిపడుపుతుందని మన పెద్దలు చెప్పుచున్నారు. రాష్ట్రకాంగ్రెసువారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన కర్మ వారిని కట్టిపడుపుతోంది.

"జరిగినదేదో జరిగినది. గత జలసేతుబంధనంవల్ల ప్రయోజనంలేదు ఇప్పటికైనా ఆంధ్ర జాయకులు మనదిరిగి చూచుకొని దేశానికి కల్గిన అపకీర్తిన్నును, నష్టాన్ని గమనించవలసి ఉన్నది. ఆంధ్ర జాయకులు ఇప్పటికైనా ఒకచోగూడి, రమ బుద్ధులను కలిపి, ఆలోచించి, సమర్థమూ, ప్రతిభావంతమూ, ప్రఖ్యాతియుతమూ అయిన రాష్ట్రకాంగ్రెసు నిర్మాణమునకు కృషిచేయవలసిన అవసరం ఉన్నదని."

విజయనగరంలో క్రికెటు పోటీ

విజయనగరం, సెప్టెంబరు 8: నేడు ఆంధ్రయూనివర్సిటీ క్రికెటు జట్టుకు జరిగిన క్రికెట్ పోటీలో మహారాజా కళాశాల జట్టు ఓడిపోయింది. మహారాజా కళాశాల జట్టు 71 పరుగులకు అందరూ అవుటు అవగా, యూనివర్సిటీ జట్టువారు 8 గురు అవుటు అయి, 80 పరుగులు చేసి జయంపొందారు. యూనివర్సిటీజట్టులో జి. ఎస్. ఎస్ రాజు 45 పరుగులు, మహారాజా కళాశాల జట్టులో వి ఎస్. వి వి. గోపాలరాజు 24 పరుగులూ చేశారు.

నగరంలో ఈత పోటీలు

మద్రాస్, సెప్టెంబరు 7: వై. ఎం సి ఎ కాలేజీ యాజమాన్యాన అక్టోబరు 18 14 లలో పురుషులకు, స్త్రీలకు విడివిడిగా ఈత పోటీలు జరుపబడుతున్నవి వీటిలో పోటీచేయదలచుకొన్నవారు అక్టోబరు 6 లోగా దరఖాస్తు చెయ్యవలెను.

క్రీడారంగం

ఎరిస్కిన్ కప్ టెన్నిస్

ఫైనల్సులో లాకాలేజీ గెలుపు

మద్రాసు, సెప్టెంబరు 7. లయోలా కాలేజీవారు పదుపుతున్న ఎరిస్కిన్ కప్ టెన్నిస్ టూర్నమెంటులో నిన్న హాయంకాలం లా కాలేజీజట్టు వి ఎన్ పంతులు, సి రామకృష్ణన్‌లు, లయోలా కాలేజీజట్టు సి. జి సోమయ్యా, వి. బాలసుందరంలను ఫైనల్సులో ఓడించారు. దీనితో x6 10 శోజులనుండి లయోలా కాలేజీ టూర్నమెంటులు జయప్రదంగా ముగిసినవి కాలేజీ రెక్టారు రివ రెండు గార్డోన్ గారు బహుమతులు పంచిపెట్టారు.

ఎం సి. సి టెన్నిసు టూర్నమెంటు

మద్రాసు, సెప్టెంబరు 7. ఎం సి సి హాట్ వెదర్ టెన్నిసు టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి.

స్త్రీలకు డబుల్సు. శ్రీమతి మాన్కీ శ్రీమతి హాథ్‌మాన్‌లు శ్రీమతి బుల్లాళ్, శ్రీమతి బ్రబేల్‌లను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్సు:-పిఠాపురంరాజకుమార్, రాజకుమారిణులు, వి వి. కాల్‌బర్న్, మిస్ కార్‌లను ఓడించారు.

పురుషులు సింగిల్సు:-ఎల్ జి పాంక్సు, ఎం సూర్యనారాయణన్‌ను ఓడించారు. జి. హెచ్. కాల్, ఆర్. పి. వి. కాల్‌రావును ఓడించారు.

పురుషుల డబుల్సు:-సి. రామస్వామి, ఎం వి. శాస్త్రీలు ఎఫ్. కోట్టుబల్, ఇ ఎ మిన్‌లను ఓడించారు.

వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్

బొంబాయి, సెప్టెంబరు 6. వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు జరిగిన ఆటలఫలితాలిట్లున్నవి

స్త్రీలు సింగిల్సు - (మొదటివరుస) మిస్ చెట్టీ ఫరియాస్, మిస్ దమాంబీల్‌ను ఓడించింది

పురుషులు డబుల్సు:- (రెండవ వరుస) ఎం. కె పోపాక్రిల్. ఎస్ ఎస్ జాటిల్‌లు బాల్‌భిగవత్, డి. డి. డెయాన్‌లను ఓడించారు. డేవింగ్ బూనాస్, జార్జిరెవన్‌లు టి. డాయు, ఎస్. వి సిర్వాల్‌లను ఓడించారు.

పురుషులు సింగిల్సు:- బాలఉల్లల్ ఎస్ బూజా గీని ఓడించాడు.

ఐ. ఎఫ్. ఏ. ఫీల్డు టూర్నమెంటు

కలకత్తా, సెప్టెంబరు 6. ఇండియన్ ఫుట్ బాల్ అసోసియేషన్ టూర్నమెంటులో నేటి సాయంకాలం టూర్నమెంగాలు జట్టు జట్టు భవానీ పూర్ జట్టును ఓడించారు.

ఇంటర్ రైల్వే ఫుట్ బాల్ టూర్నమెంటు

ఖర్గపూరు, సెప్టెంబర్ 6. ఇంటర్ రైల్వే ఫుట్ బాల్ టూర్నమెంటులో నేడు జి ఐ. పి. రైల్వే జట్టు వారు బి. ఎన్. రైల్వేజట్టును ఓడించి, ఫైనల్సుకు వచ్చారు. ఈ జట్టు యిప్పుడు ఇ. ఐ. ఆర్, ఎం. ఎస్. ఎం జట్టుతో గెలిచిన దానితో ఆడవలసి యున్నది. ఎం. ఎస్. ఎం. రైల్వే జట్టువారము ఇ ఐ. ఆర్ జట్టు వారు రేపు ఆడుతున్నారు.

హార్‌పుడ్‌లీగ్ ఫుట్‌బాల్

బొంబాయి, సెప్టెంబర్, 6 హార్ పుడ్ లీగ్ ఫుట్ బాల్ పోటీలో నేడు ఇండియా కల్చరల్ గ్రూప్, రసీద్ స్పోర్ట్స్ క్లబ్బు జట్టును ఓడించింది.

నగరంలో బిలియర్డ్సు ప్రదర్శన ఆట

మద్రాసు, సెప్టెంబరు 7: మద్రాసు యునైటెడ్ క్లబ్బులో నిన్న ఆర్. వి. రమణ (విశాఖపట్నం) కె. అర్జీన్, (సింహళం) లకు బిలియర్డ్సు ప్రదర్శన ఆట జరిగింది. ఇందులో అర్జీన్, రమణను ఓడించాడు. ఈ యిద్దరు ఆటగాళ్లు మచిలీపట్నం మున్నగు ఆంధ్ర పట్నాలకు వెళ్లి ప్రదర్శన ఆటలు ఆడుతారు.

మైసూరు స్నూకర్ ఛాంపియన్‌షిప్

బెంగుళూరు, సెప్టెంబరు 6 మైసూరు స్టేటు స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలో నేడు ఆర్. స్టీవన్సు టీటర్‌లో బన్‌ను ఓడించి ఫైనల్సుకు వచ్చాడు.

యు. ఎస్. నేషనల్ టెన్నిస్

న్యూయార్కు, సెప్టెంబరు 6. యునైటెడ్ స్టేట్సు నేషనల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో పురుషుల సింగిల్సు ఫైనల్సులో ఆర్థర్ ఆర్థర్, ఫ్రాంక్ షిల్డ్సు ను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్సు ఫైనల్‌లో మార్గరెట్ డ్యూపాంట్ (యు ఎస్ ఏ) కెన్ మెక్‌గ్రెగర్ (ఆస్ట్రేలియా) లు మిస్ డి హార్టిగ్ (యు ఎస్ ఏ,) ఫ్రాంక్ సెడ్గ్రూవ్ (ఆస్ట్రేలియా) లను ఫైనల్సులో ఓడించారు.

స్త్రీలు సింగిల్సు ఫైనల్సులో మార్గరెట్ డ్యూపాంట్, మిస్ హార్టిగు ను ఓడించింది

రైజింగ్ సన్ ఫుట్ బాల్ టూర్నమెంటు

మధుర, సెప్టెంబరు 6: రైజింగుసన్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడు సాయంకాలం హైదరాబాద్ పోలీసు జట్టువారు, [illegible] ఫుట్ బాల్ క్లబ్బు జట్టువారిని ఓడించారు.

నగర మునిసిపల్ చట్టసవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

మదరాసు సెప్టెంబరు 6 మదరాసు అసెంబ్లీ సభ యీదినం స్పీకరు శ్రీకే శివమన్న గంపిల్చి అధ్యాతుతిను సమా వేశమైంది ప్రశ్నోత్తరములు తరువాత సభాధ్యక్షుడు శ్రీగోపాలరెడ్డిగారు అసెంబ్లీ సమావేశం యీ నెల 14 వ తేదీవరకు జరుగగలదని తెలియపరచిరి.

శ్రీ విశ్వనాథంగారు ఆంధ్రలోగల 13 జిల్లాలందు కాంగ్రెసు ఎన్నికలు త్వరలో జరుగనున్నందున ఆంధ్రశాసనసభ్యులుకూడా ఎన్నికలసమయమున హాజరు కావలసిన అవసరముండునుగాన అసెంబ్లీసభ ప్రస్తుతం వాయిదా వేసి మరాంతమున తిరిగి కూడునట్లు చూడవచ్చునని కోరిరి

సభాధ్యక్షుడు అది సాధ్యంకాదని శ్రీ విశ్వనాథం కోరికను నిరాకరించిరి.

పాత శాసనముల రద్దు పునరుద్ధరణ బిలును న్యాయశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ గారు ప్రతిపాదించుచూ యీ బిల్లులో కొన్ని రద్దయిన పాత శాసనములను సవరించుట పునరుద్ధరించుట ప్రభుత్వం ఉద్దేశ్యమని, శ్రీభాష్యం గారు యీ బిల్లు సెలెక్టుకమిటీ ఆలోచనకు పెట్టబలెనని తేదీలచియున్న సవరణ అంగీకరించుటకు తనకెట్టి ఆక్షేపణ లేదని పలికిరి

శ్రీ భాష్యంగారు యీ బిల్లులో గల చాలా కొన్ని విషయములను గూర్చి లోతుగా చర్చ జరపడం తగదని వాటిని సావధానముగా ఆలోచించవలసి యున్నదని అందువల్ల బిల్లును సెలెక్టుకమిటీ ఆలోచనకు పెట్టవలెనని సవరణ ప్రతిపాదించిరి.

శ్రీ విశ్వనాథం, శ్రీ రాఘుయ్య, శ్రీమన్ సుబ్బయిబిళ్లై, వేగం అమీరుద్దీన్ గార్లు సవరణను బలపరచిరి. తరువాత సభివారు బిల్లును మంత్రి శ్రీ మాధవమీనన్ శ్రీయుతులు శ్రీ భాష్యం, టి విశ్వనాథం, బ్రహ్మానందరెడ్డి వి. యం. రామస్వామి మొదల్యారు, పెన్నెళంటి రాఘుయ్య, కె వరదాచారి, యస్ పరమానందరాయర్, లక్ష్మీ శంకరయ్యర్, రాజా గురుబాబాచెట్టి, పి. వెంకటసుబ్బయ్య యస్ నాగప్ప, ముహమ్మద్ ఇబ్రహీం, యాయి డ్రాస్, హెచ్. యస్. హుసేన్ గార్లు గల కమిటీ ఆలోచనకు పెట్టుటకు సభ వారు ఆమోదం తెలిపిరి.

నగర మునిసిపల్ చట్ట సవరణ బిల్లు

స్థానికశాఖా మాత్యుడు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నగర మునిసిపల్ చట్ట సవరణ బిల్లు కొన్నిలలో సవరింపబడిన రీతిని ప్రతిపాదించిరి. ట్రాము బండ్లపై పన్ను రు100 నుండి 900 వరకు కార్పొరేషను విధించుటకు అనుమతి కొనసాగుచున్న యీ బిల్లు మూలమున కార్పొరేషనుకు లభించే ఆదాయమును పెంచుకొనుటకు ప్రభుత్వం వాటాతీసుకొనదలచిన రీతిని గాక ఆయావస్తు పన్నులు కార్పొరేషనుకే వదలి వేయుటకు కొన్నిలు సభిలో ప్రభుత్వం అంగీకారమిచ్చినదని మంత్రిగారు తెలియజేసిరి

ప్రతిపక్షనాయకుడు ఇస్మేల్ గారు బిల్లును బలపరచిరి.

శ్రీ యస్. యస్ వరదాచారి గారు అసెంబ్లీవారి అభిప్రాయములకే ముఖ్యముగా వాటింప ప్రయత్నించవలెను గాని అసెంబ్లీవారి అభిప్రాయమును అనుసరించకుండా కొన్నిలవారి సవరణను ఒప్పుకొనడం సబబు గాదేనని కుడివిరి. అసెంబ్లీ ఒప్పుకొని సవరణను కొన్నిలలో ప్రభుత్వం ఒప్పుకొనియుండ రాదనిరి.

శ్రీ కె రాఘవయ్యగారు అసెంబ్లీ ఒప్పుకొని సవరణ కొన్నిల్లో త్యాజ్యమైనట్యయితే, అట్టి బిల్లును తిరిగి అసెంబ్లీలో పూర్తిగా చేరుకోవలసియున్నదని అందువల్ల సవరణను అంగీకరించకపోవడం సబబుగాదని చెప్పగా మంత్రి మాధవమీనన్ గారు కొన్నిలలందు ఆర్థికబిల్లులకు మాత్రమే సవరణమాత్రము వర్తించునుగాని యితరబిల్లుల విషయంలో అయ్యది ఊరక విశాఖన్సలే కాగలవు గనుక యెట్టి యిబ్బందిలేదని పలికిరి

శ్రీ వి. రాఘవయ్యగారు కార్పొరేషను సభలలోచేయగల పన్నులు నుండి ప్రభుత్వం కొంత భాగమును తీసుకొనడం యేమాత్రం అన్యాయము అక్రమము కాజాలదనిరి. ప్రభుత్వం యిలాగుదం కార్పొరేషనుకు అట్టి పన్నుల పూర్తిగా వదలి వేస్తే ట్రామువండ్లు జాతీయమగునపుడు కార్పొరేషనుకు చేకూరగల నష్టమును కార్పొరేషనువారు ప్రభుత్వంనుండి పరిహారము కోరడం జరుగునవనిరి

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ట్రాములబండ్లమీద పన్నువిధించడం తగదేమో లేదని ఒకవేళ పన్నువిధించేయెడల అది పూర్తిగా కార్పొరేషనైనా తీసుకోవాలని, లేదా ప్రభుత్వమైనా తీసుకోవాలని యనిరి. అదియునుగాక ట్రాము బండ్లను జాతీయము చెయ్యడం అత్యావశ్యకమనికూడా అనిరి.

[ఈ సమయంలో శ్రీమతి అమృతమ్మరాజా గారు అధ్యక్షపీఠమును అలంకరించిరి]

మంత్రి మాధవమీనన్ గారు స్థానికసంస్థల పన్నువిధించు పద్ధతి మారుచేయుటగాని అవసరమైతే అట్టి పన్నులో నుండి కొంత భాగాన్ని తీసుకొనడంగాని పభ్యులు సూచించిన విధమున తప్పకొనని, ట్రాము బండ్లకు యిచ్చవలసిన విధింపబడుచున్న రూ 100 పన్నును రూ 900 లకు హెచ్చుటకే మాత్రమే యీబిల్లు ఉద్దేశింపబడ్డది యిందులో మాత్రం కొత్తపన్నుగాని కొత్తపన్ను విధించుటకు అధికార మివ్వడంగాని జరిగినదని అనరాదనిరి. మంత్రి శ్రీ చంద్రమౌళిగారు కనుక అసెంబ్లీవారు కార్పొరేషనుకు అధికారమే యీ పన్నులో యేమాత్రభాగం గాని ప్రభుత్వం తీసుకొనకూడదని సవరణ ప్రతిపాదించుయుండలేదని అట్టి సవరణ కొన్నిలలో గానింపబడి అది న్యాయమైనదిగా ప్రభుత్వానికి దోచినందున దానిని ప్రభుత్వము అంగీకరించడం జరిగినదని నుడివిరి. ఆపైని కొన్నిలలో సరింపబడిన రీతిని నగర మునిసిపల్ చట్ట సవరణ బిల్లును సభవారు ఆమోదం తెలిపి శాసనము గావించిరి.

అంతటితో సభ మధ్యాహ్నమునకు వాయిదా పడెను.

నగరాభివృద్ధి బోర్డుబిల్లు

అసెంబ్లీసభ మధ్యాహ్నంఫలహారానంతరం సమావేశమైనపుడు నగరాభివృద్ధి బోర్డుబిల్లు సూర్యి కొలవారిగా చర్చ హెగి మరతులు ఆమోదింపబడెను. యెట్టిచర్చ లేకుండా మొదటి మూడుక్లాజులకు సభివారు ఆమోదం తెలిపిరి

జాల్గవక్లాజుసంగు నగరాభివృద్ధి బోర్డులో కార్పొరేషను సభ్యులకు ప్రత్యేకించిన రెండు స్థానాలను 5 స్థానాలకు పెంచవలెనని నగరాభివృద్ధి వ్యవహారములందు కార్పొరేషనకు యెక్కువ బాధ్యతయున్నందున కార్పొరేషనకు ప్రాతినిధ్యం పెంచడం న్యాయమని శ్రీ విశ్వనాథంగారు ఒక సవరణను ప్రతిపాదించిరి అబ్దుల్ హమీద్ ఖాన్ గారు విశ్వనాథంగారి సవరణను బలపరిచిరి

మంత్రి మాధవమీనన్ గారు సమాధానమిస్తూ బోర్డుట్రస్టీలసంఖ్య 10 అని నిర్ణయింపబడియున్నదని శ్రీ విశ్వనాథంగారి సవరణ నే అంగీకరిస్తే ప్రభుత్వము వాణిజ్యసంస్థలకు యివ్వదలచిన ప్రాతినిధ్యమునకు అవకాశంలేక పోవునని అందువల్ల సవరణను అంగీకరింపలేదని పలికిరి.

శ్రీవిశ్వనాథంగారు, కార్పొరేషనుకు ఎక్కువ ప్రాతినిధ్యము నిచ్చేవిషయము నే ప్రభుత్వం అంగీకరిస్తే బోర్డుసంఖ్యను 10 కన్నా ఎక్కువ పెంచినంత మాత్రమున యిబ్బంది యేమీ యుండదనిరి.

స్పీకరు శ్రీ

కర్నూలు జిల్లాబోర్డులో బనగానిపల్లివారికి ప్రాతినిధ్యం

త్వరలో ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

జిల్లాబోర్డు 1949-50 సంవత్సరపు పరిపాలనా నివేదికలోని అంశాలు

కర్నూలు, సెప్టెంబరు 5: ఈజిల్లాబోర్డు సమావేశం 2-వ తేదీ శ్రీ బ్యా రెడ్డి గారి అధ్యక్షతను జరిగినట్లు, 1949 50 సంవత్సరపు పరిపాలనా నివేదికను ఆమోదించిరి. నివేదికలో ఈ దిగువ అంశములు కలవు బనగానిపల్లె పంచాయతీ ఈ జిల్లాబోర్డు అధీనములోకివచ్చి, ఒకటిన్నర సంవత్సరములు గడచినను అక్కడి ప్రజలకు యింతవరకు జిల్లాబోర్డులో ప్రాతినిధ్యములేదు ఆ కొక్క క్రమము లేమి పద్ధతిని రద్దుచేసి ఆ ప్రాంతపు ప్రజలకు బోర్డుకు నియమించవలెను. అక్కడి ప్రాథమిక పాఠశాలలకు రెండు వందల సర్కారు బోర్డువారు తమ అధీనములోకి తీసుకొన్నప్పటికి యింతవరకు అందుకు గాను ప్రభుత్వ గ్రాంటు గానీ, లేక విద్య చిల్లర పన్నుగాని యివ్వకపోవడం విచారకరము అదేగా భవిష్యత్తులో విద్యాపెన్సును పనులు చేసుకోవచ్చునని యివ్వకే ఉత్తరవులు వచ్చినవి.

జిల్లాలో అనేక గ్రామాలకు సరియైనరహదారులు లేవు. ప్రభుత్వమువారు ప్రతి గ్రామమునకు రోడ్డు వేయవలెనని కాంక్షించినప్పటికి యిందుకుగాను తగు గ్రాంటు మంజూరు చేయకపోవడము శోచనీయము.

జిల్లాలో శ్రీశైలం, మహానంది, అహోబిలం వెంటనుగల పుణ్యక్షేత్రాలు వుండినను అభివృద్ధిచెందు యాత్రికులకు తగు వసతి కరమగు రహదారి సౌకర్యాలు లేకపోవడం విచారకరమని, యిందు విషయమై తగుచర్య తక్షణం తీసుకోవలెను. ప్రభుత్వ ఖర్చులతో జిల్లాలో 93 గ్రామాలలో నిర్బంధ ప్రాథమిక విద్యావిధానమును కొన్ని సంవత్సరముల క్రితం ప్రవేశపెట్టినను యీవిధానము పంపిణీ పద్ధతుగా తనిచేయకుండుట విచారకరము. యీప్రాంతాలలో విద్యార్థులసంఖ్య తగ్గిపోవుచు ప్రాథమిక విద్యాపట్టభద్రులకు శిక్షణనుబంధమైన నిబంధనలు అమలులోపెట్టి తల్లిదండ్రులకు శిక్షణతప్పనిసరుగా యీ విధానము "నిర్బంధి"మైనదిగా చేయవలెను.

జిల్లాలో ఉపాధ్యాయులకు వారి వారి పాఠశాలలు రెండు మూడు సంవత్సరాలు ఒకేచోట పనిచేయుచున్నారు. ప్రభుత్వ ఖర్చులతో జిల్లాలో 93 గ్రామాలలో నిర్బంధ ప్రాథమిక విద్యావిధానమును కొన్ని సంవత్సరముల క్రితం ప్రవేశపెట్టినను యీవిధానము పంపిణీ పద్ధతి

ప్రకటన

బొప్పిశెట్టి కొమ్ముల పంగతల గల 3 మూళ్లమెత్త పరిగల యెల్లకోడె గుంటూరు జిల్లా పొత్తూరు శివారు ఓబులనాయుడు పొలం బండి దొడ్డిలో పెట్టబడియున్నది

గ్రామమునవట్, పొత్తూరు.

చిట్ టెండరు నోటీసు

ఎం. డి. ఎస్. ఎస్. 316-వ పేజీలో K-2 ఫారములో తెలిపిన దినపనులకు సీలు వేసిన టెండర్లు 20—9—50 తేది సాయంత్రము 4 గంటలవరకు, విజయవగరము జి. ఎం. ఎఫ్. డివిజన్ ఎగ్జిక్యూటివు యింజనీరు గారి చేతనే విజయవగరములో వారి ఆఫీసువందు తీసుకొనబడును

(1) కౌతులపాలెమువద్ద గోస్తనీ నదిమీద ఒక హెడ్ స్లూయిస్ నిర్మించుట

(2) కౌతులపాలెమువద్ద గోస్తనీ నదిమీది ఒక ఆనకట్ట కట్టుట.

(3) ఒక కాలువ త్రవ్వుట

3. అమ్ముకము పన్ను కాకుండ ఒక్కొక అయిటమునకు రు 3/-ల వంతున చెల్లించి దరఖాస్తు పెట్టుకొన్న మేడల విజయనగరము జి. ఎం. ఎఫ్. డివిజన్, ఎగ్జిక్యూటివు యింజనీరు గారి నుండి టెండరుదారులకు 1—9—50 తేదినుండి ఆఫీసు లోపలి ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 5 గంటలవరకు పరిమైన ఫారములో టెండరు మెమ్యోర్సు యితర వివరములు మున్నగునవి ఫ్రీ చేయబడును

సి శేషావతారం,
సూపరింటెండింగ్ యింజనీరు,
ధవళేశ్వరము సర్కిలు

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టులో 1950-వ సం॥పు దావా నం 1350 లో 1950-వ సం॥పు యం. పి. నం. 6720. వాది. ఎ. భద్రం.

ప్రతివాదులు. ది ఇంటర్నేషనల్ ఎక్సుపోర్టు అండ్ ఇంపోర్టు కంపెనీ తరపున మానేజింగ్ డైరెక్టర్లు (1) యెరబోలు చంద్రశేఖరరెడ్డి, (2) పోలవరపు వెంకటకృష్ణశాస్త్రి, (3) పై సుబ్బరామిరెడ్డి

ప్రతివాదులకు: మీ ప్రోనోటు బాకీ మింజామరె వారికి రావలసియున్న మొత్తము రు 1,493/-లు రాబట్టుకొనుటకు గాను వాది మీపై దాఖలుచేసిన పైదావా మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు చీఫ్ జడ్జి గారి సమక్షమున 18-9-1950 తేది ఉదయము 10-30 గంటలకు తాయిదా వేయబడియున్నది. ఆ తేదీన మీరు హాజరుకాని పక్షమున దావా మీ పరోక్షమున డిక్రీ యివ్వబడును.

మద్రాసు. 7-9-50. } యం. వి శ్రీనివాసరావు, వాది తరపు అడ్వకేటు.



ఆదా చెయ్యటం

అంటే

భద్రత

మరియు

దేశమునకు సహాయపడటం

పెట్టించిన మూలధనం రు 3 కోట్లు
నిలువ నిధి రు. 52¼ లక్షలు

★

ది
యునైటెడ్
కమర్షియల్
బాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు:
2, రాయల్ ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా

చైర్మన్: జి. డి. బిర్లా

జనరల్ మేనేజరు. బి. టి. ఠాకూర్

గోల్డన్ జుబిలీ

వికృతి సం॥ శ్రావణ బ॥ ఏకాదశి 1950 సం॥ సెప్టెంబరు 8 శుక్రవారం

శు॥ ఏకాదశి ప 12 33 పున ప 11-30 వర్జ్యం సా 7-44 ల 9 28 శు

బ॥ ద్వాదశి సెప్టెంబరు 9 శనివారం

శు॥ ద్వాదశి ప 12 37 పుష్య ప 12-14 వర్జ్యం రా 1 8 ల 2-40 శు.

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ శ్రావణ బ॥ ఏకాదశి
శుక్రవారం

శ్రీ దేశముఖ్ హెచ్చరిక

సామాన్య ప్రజల ఆర్థికస్థితి దున్నహముగ నుండుటకు ప్రధాన కారణము ధనికవర్గములు ప్రభుత్వ స్థానములందుండుటేనని, ఆ స్థానములు పాటకజనము ఆక్రమించినగాని ఆర్థికవ్యవస్థను సామాన్య ప్రజల స్థితి అభివృద్ధి చెందటకు తగినట్లుగ పునర్నిర్మింప సాధ్యము గాదని, కమ్యూనిస్టులు చేయుచున్న ప్రచారమునందు క్రమక్రమముగ క్రింది తరగతి ప్రజలకు విశ్వాసము కలుగుచున్నది. రాజకీయాధికారము 'కల' వారినుండి హస్తగతము చేసుకొనినగాని తమ ఆర్థికస్థితి వృద్ధి గాదను నమ్మకము కార్మికవర్గములలోదు ప్రబలినది కనుకనే అనేక ప్రజాస్వామిక దేశములందును కమ్యూనిస్టు పక్షములు ప్రజలను ప్రభుత్వముపై తిరుగుబాటు చేయుటకు సన్నద్ధుల చేయకల్గుచున్నవి సోవియట్ రిప్యా తమ దేశముపై దురాక్రమణ జరిపినను, తాము తమ దేశము రిప్యా పాదాక్రాంతమగునట్లు చేయుటకు సోవియట్ సేనలతో సహకరించెదమని బహిరంగముగ ప్రకటనలు చేసిన కమ్యూనిస్టు నాయకులు కార్మికవర్గములో తమ ప్రాపకమును ఇనుమడింపచేసుకొనకలుగుచుండిరి.

ఇందుకు ప్రతికూలముగ ఎంత ప్రచారము చేసినను, ఈ వాదము నిర్హేతుకమని ఋజువుచేయుటకు ఎంత ప్రయత్నించినను, ప్రజాస్వామిక రాజ్యములు కార్మిక వర్గముల భక్తి, విశ్వాసములను చూరగొనలేకుండెను. కమ్యూనిస్టు నియంతృత్వ దేశములందుకంటె, ప్రజాస్వామిక దేశములందే, వ్యష్టికృషికి అవకాశములున్న దేశములందే సామాన్య ప్రజలస్థితి బాగున్నదని నిరూపించుటకు అమెరికా విశ్వప్రయత్నము చేయుచుండెను తమ ప్రజలజీవన ప్రమాణము సోవియట్ రిప్యా ప్రజలజీవన ప్రమాణముకంటె హెచ్చుగ నున్నదని ప్రచారము చేసెను. కాని ఆర్థికముగ, పారిశ్రామికముగ వెనుకబడియున్న ఆసియా దేశములస్థితివిచారించినఅమెరికా ప్రచారము యథార్థస్థితిని తెలుపుటలేదను సందేహము కలుగుచున్నది. ఈ దేశములయెడల అమెరికా, పాశ్చాత్యరాజ్యములు ప్రదర్శించుచున్న వైఖరి ఈ అనుమానములకు ఆధారమగుచున్నది.

ఆర్థికముగ, పారిశ్రామికముగ అభివృద్ధి పొందిన ప్రజాస్వామిక రాజ్యములు, దళిత దేశముల అభివృద్ధికి తోడ్పడవని గత మూడు సంవత్సరములుగ యూరప్, ఆసియా దేశాల సమస్యయెడ అమెరికా అనుసరించుచున్న భిన్న విధానములు ఋజువు చేయుచున్నవి. యూరపు పునరుద్ధరణకు అమెరికా ఒక ప్రత్యేక పథకమును తయారుచేసి, ఆ పథకమును అమలుచేయుటకు ప్రత్యేక ద్రవ్యనిధిని ఏర్పాటుచేసెను. తద్వారా యూరప్‌లో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టగల్గితిమని ప్రజాస్వామిక రాజ్యములు ప్రకటించుచుండెను. యూరప్ రాజ్యములకున్న కమ్యూనిస్టు ప్రమాదముకంటె ఎక్కువ ప్రమాదమున్న ఆసియా రాజ్యముల ఆర్థిక అభివృద్ధి సాధనకు అమెరికా ఇంతవరకు ఏమీ చేసియుండలేదు. అమెరికా మనస్ఫూర్తిగ పూనుకొన్నగాని ఆసియా పునర్నిర్మాణము సాధ్యముగాదని బ్రిటిష్ కార్మికపక్షము ఇటీవల ప్రచురించిన కార్మికపక్ష లక్ష్య ప్రకటనయందు విస్పష్టముగ, సహేతుకముగ విశదము చేసియుండెను.

భారత ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు పారిస్‌లో సమావేశమైన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు సభ్యుల సమావేశమునకు అధ్యక్షత వహించుచు ప్రపంచార్థికసమస్యలను సమీక్షించి, ఆసియాకును ఒక మార్షల్ పథకము అత్యంతావశ్యకమని హెచ్చరించిరి. ఆ సందర్భమునసే వారు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు లక్ష్యముల సాధనకు సభ్యత్వమున్న దేశములన్నియు పనిచేయవలెనని హెచ్చరించిరి.

ఆసియా ఆర్థిక సమస్యల పరిశీలనకు తత్సమస్యల పరిష్కార మార్గాన్వేషణకు ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘమొకటి మూడు సంవత్సరములుగ కృషి చేయుచున్నది ఈసారి వార్షిక సమావేశము లాహోరునందు జరుగనున్నది. ప్రస్తుతము కామన్వెల్త్ రాజ్యముల ప్రతినిధులు లండన్‌లో సమావేశమై ఆసియా దేశముల ఆర్థికాభివృద్ధికి సిడ్నీ సమావేశమునందు తయారుచేయబడిన పథకముల పరిశీలింపనుండిరి. ఈ సమయములో శ్రీ దేశముఖ్ గారు ఈ ప్రాంత సమస్యల ప్రాధాన్యమును, ఆ సమస్యల పరిష్కారమునకు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు వహింపవలసిన బాధ్యతలను వివరించుట ఉచితముగ నున్నది.

అమెరికా అధికారులు ఆసియా కొక మార్షల్ పథకమును తయారుచేయువరకు అంతర్జాతీయ ద్రవ్యనిధి పాలకవర్గము ఆసియా అవసరముల విషయమున ఎట్టిశ్రద్ధ వహింపకుండనుండజాలదు, అట్లే అమెరికాకూడ అంతర్జాతీయ ద్రవ్యనిధి చర్య తీసుకొనువరకు వేచియుండ వీలులేదు. ప్రపంచరాజ్యముల ద్రవ్యమారకపు ఏర్పాట్లు, స్థిరముగ నుండవలెనన్న వ్యాపార రంగమునను, ఆర్థిక రంగమునను ఇచ్చి పుచ్చుకొనుటలు వృద్ధి కావలెను. దేశములమధ్య ఆర్థిక అసమతత్వము ఎక్కువగనున్న ఇట్టి లావాదేవీలు వృద్ధికాజాలవు. శ్రీ దేశముఖ్ గారు చేసిన ఈ హెచ్చరికను ప్రపంచ ద్రవ్యనిధి సర్వసభ్య సమావేశము శ్రద్ధగ విచారింపవలసియుండును. వివిధ దేశములు ద్రవ్యోల్బణ ప్రమాదమును తగ్గించుటకు తీవ్ర ప్రయత్నములు చేయుచున్న సమయమున, ఆ ప్రయత్నములు సఫలము కానున్న సమయమున కొరియాయుద్ధము ప్రారంభమై ఇంత వరకు జరిగిన ప్రయత్నములను నిరర్థకము చేసెను. ఇపుడు పారిస్‌లో జరుగుచున్న ప్రపంచ ఆర్థిక ప్రవీణులు ఈ పరిస్థితులను శ్రద్ధగ పరిశీలించి, అటు ఆర్థిక మాంద్యముగాని, ద్రవ్యోల్బణము కారణముగ ధరల పెరుగుదలగాని జరుగకుండ చేయుటకు వీలైనట్టి నిర్ణయములను చేయవలసియున్నది.

విమానప్రమాదం

టోక్యో, సెప్టెంబర్ 7 కొరియా యుద్ధాన్ని అనుసరించేమిత్తి ఇక్కడకు వచ్చిన ముగ్గురు అమెరికన్ విశేషజ్ఞులు ఈ వేళ ఉదయం ఒక సుధ్యజపాన్ విమానాశ్రయం దగ్గర విమానం కూలిపోవుటంవల్ల మరణించినట్లు భావించబడుచున్నదని మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది. ఈ ప్రమాదంలో అమెరికన్ మరణించారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పైఖరిపట్ల సభ్యుల తీవ్ర అసంతృప్తి

రాజేశ్వరరావు-రణదివేలకు 'ఇచ్చిపుచ్చుకునే' ఒడంబడిక

కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రకమిటీ వారు చూపుతున్న అయిష్టతపట్ల పార్టీ సభ్యులలో తీవ్ర అసంతృప్తి ఏర్పడుతున్నది వీరి పరామర్శకి కూడా క్రమంగా తగ్గిపోతున్నది. వీరిలో కొందరు కేంద్రకమిటీని కూడా ధిక్కరించి పార్టీ సభ్యులకు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయమై సరాసరిగా ప్రత్యేక ఒక విజ్ఞప్తిచేయు నుద్యుక్తులౌతున్నట్లు కూడా తెలుస్తున్నది వీరి ప్రతిపాదనం విఫలమవడం జరిగితే కేంద్ర కమిటీ వీరిని పార్టీ నుండి బహిష్కరించవచ్చును ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి కూడా వీరు సిద్ధంగానే ఉన్నట్లు కన్పిస్తుంది.

ఇంతవరకూ పార్టీ కార్యదర్శిగా ఉన్న రణదివే అదర్శవాది, ఆచరణ విధానాలని చెప్పి పార్టీ సభ్యులను దారుణమైన దెబ్బలకు గురి చేశాడు. 80,000 మంది పార్టీ సభ్యులుగా ఉంటే నిర్దాక్షిణ్యంగా అందర్నీ పార్టీనుంచి వళ్ళగొట్టి పార్టీ సభ్యత్వాన్ని 12,000 తగ్గించారు.

పార్టీ సభ్యులు ఈ దెబ్బలకు దిమ్మరపోయారు ఇప్పటికే ఆశకోడి వంచి బయటపడే యథార్థస్థితిని చూపెగలుగుతున్నారు. కేంద్రకమిటీ సభ్యులు పాత వారు పోయి కొత్తవారు వచ్చారే గాని పార్టీ విధానం మాత్రం ఇప్పటికీ పాతదే అని వీరూ అభిప్రాయపడుతున్నట్లు కన్పిస్తుంది. చంద్రరాజేశ్వరరావు కార్యదర్శి అయినా అసలు అధికారి ఇప్పటికీ బి టి రణదివే అని భావించడం కూడా ఈ పార్టీ సభ్యుల్లో ప్రబలంగావుంది.

రాజేశ్వరరావు ధోరణికి, రణదివే ధోరణికి ఉన్న తేడా చాలా స్వల్పం ప్రజలమద్దతు పూర్తిగా పోయి, పనికాకా రాలా లేకుండానే కేవలం పార్టీ సభ్యుల "కుట్రల" వల్ల విప్లవాన్ని సాధించగలమని రాజేశ్వరరావు దిబెబఒప్పందం కుదుర్చుకున్నట్లుకూడా కొందరనుకుంటున్నారు తమ ఉద్యమాల విధానాలకూ తోడించి పార్టీ కొత్తగా బలుపుతరంగా దుద్దడానికి ప్రయత్నంచేస్తున్నట్లుకూడా పార్టీ కేంద్ర కమిటీ పైఖరితో అసంతృప్తిచెందినవారు అనుకుంటున్నారు.

అయితే ఈపార్టీ సభ్యులకు అసలుసిద్ధాంతములపై నమ్మకం పోలేదు ఇప్పటికీ వారంతా నూటికి నూరుపాళ్లు మార్క్సిస్టులుగా నేవుంటున్నారు. సిద్ధాంతంలో వారికి కలిగిన నమ్మకం పరిమైనదనేవని అంతర్జాతీయ వ్యవహారాల్లో, ముఖ్యంగా ఆసియా రాజకీయాల్లో వచ్చిన మార్పులు ఋజువు చేస్తున్నట్లు వీరు అంతా అభిప్రాయ పడుతున్నారు వీరికి ఇప్పుడు కొందరు దార్శనికులు, కవులు, కళాలం పరిపక్వం కాకముందు పాయిన పోరాటాలు సాగించడం. మార్క్సిస్టు కార్యాచరణ వ్యూహం ఎప్పుడూ మొదటి రెండికి భిన్నంగానే, ప్రతికూలంగానే ఉంటున్నది కారణం - ఆ మొదటి రెండు విధానాలనూ అనుసరిస్తే పార్టీ ప్రజాబాహుళ్యంతో సంబంధం లేకుండా, ప్రజలకు దూరంగా ఉండిపోవడం జరుగుతుంది. "ట్రాట్ స్కీస్టులు టోయిస్టు"రణదివే ఋజువారి తప్పులద్వారా ఈ సత్యాన్ని తిరిగి గ్రహించగలిగారు ఈ కమ్యూనిస్టు పాలపాటకు సభ్యులు సవ్వుకుంటున్నారు. కాని పాయింటపోరాటాన్ని పూర్తిగా కాదనే ఆలోచన వీరిలో ఎవరికీ లేదు అయితే ప్రజాబాహుళ్యం అలాంటి పోరాటానికి సిద్ధంగా ఉన్నప్పుడే అలాంటి పాయింట పోరాటాన్ని కొనసాగించడం సంధిసం, సాన్నం అని వీరు అనుకుంటున్నారు. దీనికి చిన్నమైన మరొక్క మార్గం ఉందని వీరికి తోచి ఉండలేదు ఇవాళ్ల రోజున పాయింట విప్లవం సాగిస్తామనడం కేవలం పగటికలే అని వీరు వాదిస్తున్నారు. దేశంలో ఆర్థికస్థితి తుగ్గుజారి అధ్వాన్నమౌతున్నది. ప్రజలకు సంఘటితపరచి ప్రజాభిమానాన్ని తిరిగి పొందడానికి ఇది మంచిసమయం. ఈ సమయాన్ని గుర్తించక ఈ అవకాశాన్ని జారవిడిచి, ఎవో భ్రమలోపడి పార్టీని ప్రజలకు, ప్రజాభిమానికి దూరంచేసిన జనకటి విధానాన్ని పార్టీ సాయత్వం అనుసరించడం ఈవర్గానికి తీవ్ర అగ్రహం కల్గిస్తున్నది.

రణదివే చాలా ప్రతిభావంతుడనే వీరం దరూ అంగీకరిస్తారు. అలాంటి వాడు తమిం చరాని ఘోర తప్పిదం చేసినందుకు అంతా విచారిస్తున్నారు. అలా విచారిస్తూ కూడా ఈయనను నేతనబుర్రలోనించి "కార్యాలవాద చెట్టలను, సిద్ధాంతాలను" తొలగించి వేసి కొని, సంస్కారంపొంది వాస్తవిక దృష్టితో పార్టీని నడుపుతాడని వారు ఆశపడుతున్నారు

పి.సి జోషీ గారి సంస్కరణవాదంలేదు ఎవరికీ గిట్టనంలేగు పార్టీనిర్మాణంలోనూ, ప్రజా శక్తుల సంఘటితి పరచడంలోనూ ఇతనికి శక్తి సామర్థ్యాలను ఎవ్వరూ కాదనడంలేదు అయినా కూడా ఇతన్ని పార్టీనుండి తొలగించడంలో కేంద్రకమిటీ వివేకాన్ని ఎవ్వరూ శంకించడంలేరు. ఇకడాంగే అంటే ఎవ్వరికీ ఆశే అంతనమ్మకం ఉన్నట్లు కన్పించడం లేదు అంతేగాదు బొంబాయిలో నూలు, వస్త్రమిల్లుల కార్మికులు సమ్మె ప్రారంభమైన మొదటిరోజుల్లో డాంగే పత్తాలేకుండా పోవడం పై వ్యంగ్యంగా వ్యాఖ్యానాలు ప్రారంభమైనవి. బొంబాయి సమ్మె విషయంలో పార్టీ తలపటాయింపు విధానంకూడా సభ్యుల అసంతృప్తికి కారణమైంది గతరెండేళ్లుగా పార్టీనిపట్టుకున్న జబ్బే ఇంకా పట్టుకు పీడిస్తున్నదని కూడా వీళ్ళంతా బాధపడుతున్నారు సోవియట్లు ప్రారంభించిన ఈసమ్మెలో కమ్యూనిస్టు సంఘము పాల్గొనవలసి ఉండి కూడ నీ మొదట నిర్మ యించుకొన్నట్లు ఒక రోజు లాంఛన సమ్మెమాత్రమే జరిపించి ఉండవలసిందనీ ఈ పార్టీ సభ్యులు అంటున్నారు. కార్మికులకు ఏలాంటి ప్రయోజనం కలగకుండానే, సమ్మె విఫలమై పరిసమాప్తమౌతుందని వీరి భావమైనట్లు కూడా తెలుస్తున్నది.

పార్టీ సభ్యులుగాఉన్న దిగువశ్రేణికి చెందినవారిలో నిర్లక్ష్యభావం ఎక్కువగా ఉంది పక్షవాతం పట్టుకున్నవారిలాగా ఉన్నారు. కేవలం సాహస ప్రదర్శనాశీలురు మరొక అపూర్వావకాశాన్ని పార్టీ సాయకత్వం చేతులారా పాడుచేస్తున్నదని పార్టీలోని ప్రధాన శ్రేణికి చెందినవారు ఆగ్రహం చెందుతున్నారు. వీరు తమపట్టును నెగ్గించుకొనవలసిన కేంద్ర కమిటీ ఎంతకల్లగాదన్నా, పార్టీ కాంగ్రెస్‌ను సమావేశపరచితీరుతారని భావించడానికి తగిన సూచనలు గోచరిస్తున్నవి (ప్రెస్సు ఆఫ్ ఇండియా)

కొరియాకు పాకిస్థాన్ సేనలు పంపడానికి కాశ్మీర్ సమస్య అడ్డు తగిలిందట

పాశ్చాత్య ప్రజాస్వామ్యం అడుగుజాడల్లో నడుచుకుంటామని సిడ్నీలో పాక్ హైకమీషనర్ ప్రకటన

సిడ్నీ, సెప్టెంబరు 6. "కొరియా యుద్ధంలో బ్రిటిష్ కామన్వెల్త్ సైన్యాల తోపాటు, పాకిస్థాన్ సైన్యాలు కూడా పాల్గొనియుండేవే కాని దేశభద్రతకు ప్రమాదం సంభవిస్తేనే పరిస్థితి తొలగనందున పాకిస్థాన్ సైన్యాలు కొరియాయుద్ధంలో పాల్గొనలేక పోయినవి" అని ఆస్ట్రేలియాలోని పాకిస్థాన్ హైకమీషనర్ అబ్దుల్లా హారూన్ నేడు పత్రికావిలేఖరులు కూడా కేళంలో ప్రసంగిస్తూ అన్నారు.

విశ్వరాజ్యసమితి తీర్మానాన్ని దర్యాప్తు, పాకిస్థాన్ సంపూర్ణంగా బలపరచింది కాని, కాశ్మీర్ సమస్య పరిష్కారం కానందున సమితితో దుగా సైన్యాలు అవిరుపంపే యథార్థమైన సహాయమేదీ చేయలేకపోయాం. మేము విశ్వరాజ్యసమితిసభ్యత్వం కలవాళ్లము కనుక, విశ్వరాజ్యసమితి యేతీర్మానంచేసినా దేని నిర్ణయానికిచ్చినా మాకిని భాగాన్ని బలపరుస్తాము.

దిక్సన్ మధ్యవర్తిత్వ వైఫల్యం

కాశ్మీర్ తగాదాలో సర్ ఓవెన్ దిక్సన్ మధ్యవర్తిత్వం విఫలమవడం, పాకిస్థాన్‌పట్ల ఆశాభంగం కల్గించింది కాశ్మీర్ సమస్య ఎప్పటివలె అపరిష్కృతంగా ఉంది. పాకిస్థాన్‌లో ముస్లిం ఘర్షణ జరిగినప్పుడు ఘటిల్లేట్లుంది. ఎవరూ సంఘర్షణ వాంఛించుటలేదు. కాశ్మీర్ లాంటి సమస్య, ప్రజాస్వామ్య రాజ్యాలన్నింటికీ ముప్పుతెచ్చిపెడుతుంది. విదేశజ్ఞానంగల దేశాలన్నీ, ముఖ్యంగా పొరుగ అధినివేశ రాజ్యమైనఆస్ట్రేలియా, యీ సమస్యాపరిష్కారంలోతోడ్పడవలసిన తరుణంవచ్చింది. "కాశ్మీర్ భారత దేశాధీనంలో ఉంటే పాకిస్థాన్ నడిగడ్డపైనే ముప్పుయనంగా దెబ్బతీయవచ్చు కాశ్మీర్, పాకిస్థాన్ చేతుల్లోకి వచ్చినా భారతదేశ భద్రతకు యీముప్పాత్రమైనా ప్రమాదంలేదు."

"భారతదేశ పరిపాలకులకు, సోవియట్ యూనియన్ పాలకులతో అత్యంత సాన్నిహిత్యం ఉన్నది. పాశ్చాత్య ప్రజాస్వామ్య సిద్ధాంతాలను నిలబెట్టుటకు పాకిస్థాన్ ప్రయత్నం గైకొన్నది. ఈ యాత్ర ప్రపంచంలో ఏ దేశమూ తటస్థంగా ఉండలేదు. అల్పసంఖ్యాకులను గౌరవంగా చూడు, అధిక సంఖ్యాకులు పరిపాలన సాగించే పాశ్చాత్య ప్రజాస్వామ్య పద్ధతి పట్ల మాకు పరిపూర్ణమైన నమ్మకముకలదు" అని హారూన్ అన్నారు.

గాంధి నగర్‌లో విందులు వుండవు

జామ్‌నగర్, సెప్టెంబరు 7: కాంగ్రెస్ మహాసభా సమావేశ సమయమున గాంధి నగరములో విందు లుండవు

గాంధి నగరములో ప్రతినిధుల శిబిరములందు ప్రతినిధులకు, ఆహ్వాన సంఘసభ్యులకు విందు ఆ చేయు సూచనల నన్నిటిని ఆహ్వాన సంఘము వారు నిన్నటి సభలో విశదీకరించి నిర్ణయించిరి కేవలము తేనీటివిందుతో సరిపెట్టుకు సూచనలను మాత్రము ఆహ్వానసంఘమువారు అంగీకరించి నిర్ణయించిరి దేశములో ఆహారపదార్థముల కొరత యేర్పడియుండుటచేత యిట్టినిర్ణయమును సభవారు గానించిరి.

మాస్టర్ తారాసింగ్ అరెస్టు

లూధియానాలో ఆక్షేపణీయమైన ఉపన్యాస ఫలితం

జలంధర్, సెప్టెంబరు 7 అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను ఈ రోజు తెల్లవారుజామున 3 గంటలకు అరెస్టు చేసినట్లు అమృతసర్ డిప్యూటీ కమిషనర్ పి టి ఐ విలేఖరికి తెలియజేశారు ఇటీవల ఇతడు లూధియానాలో ఆక్షేపణీయమైన ఉపన్యాసం చేసినందున లూధియానా డిప్యూటీ కమిషనర్ అరెస్టు వారంటును జారీ చేయవలసివచ్చింది తారాసింగ్ అమృతసర్‌లోని తమ నివాసంలో వుండగానే ఈ అరెస్టు జరిగింది.

అకాలీదళ అత్యవసర సమావేశం

అరెస్టుచేసిన మాస్టర్ తారాసింగ్‌గారిని కారులో ఈ ఉదయమే లూధియానాకు తీసుకొనివెళ్లారు తారాసింగ్‌గారు ఇటీవల కొన్ని రోజులుగా అస్వస్థతతో వుండడంచేత, అరెస్టుచేసేముందు ఒక సివిల్ సర్జన్ ఆయన ఆరోగ్యాన్ని పరీక్షించాడు. ఇండియన్ పీనల్ కోడులోని 185 (ఏ) 124—(ఏ) సెక్షన్ల కింద, ప్రజా శాంతిరక్షణ చట్టంలో 34-(ఏ) సెక్షన్ కింద నేడు వీరి అరెస్టు జరిగింది.

సజీర్ ఆధ్వర్యాన ఐక్య ఇండోనీషియాలో మాతన ప్రభుత్వం

జోగ్జకర్తా, సెప్టెంబర్ 6: ఇండోనీషియా రాజకీయపక్షాలలో కల్లా పెద్దదయిన మస్యూమీ (ముస్లిం) పార్టీ ప్రముఖుడు మహమ్మద్ నజీర్ నాయకత్వాన ఇండోనీషియాకు నూతన ప్రభుత్వం ఏర్పడ్డది. ప్రత్యేకశాఖ ఏమీలేకుండా ప్రధానిగామాత్రం తాను వ్యవహరిస్తానని, రేపు కొత్త మంత్రివర్గం పదవీస్వీకారప్రమాణం చేస్తుందనీ నజీర్ నేడు ప్రెసిడెంట్ సుకర్నో దగ్గరికి వెళ్లివచ్చినమీదట ప్రకటించాడు.

ఇండోనీషియా ఫెడరల్ మంత్రివర్గంలో రక్షణమంత్రిగా ఉన్న జోగ్జకర్తా సుల్తాన్ ఇంకనూ ఉపప్రధానిగా ఉండి దేశ ఆంతరంగిక భద్రత విషయమై చూస్తాడని తెలుస్తున్నది ప్రస్తుతం హోగ్గలో ఇండోనీషియా హైకమిషనర్ గా ఉన్న మహమ్మద్ రాం విదేశాంగ మంత్రిగా ఉంటాడు. జోగ్జకర్తా రిజర్వుగా ప్రభుత్వ ప్రధానిగా పనిచేసిన జాబారీం ఇందులో రక్షణమంత్రిగానూ, ఇతర శాఖాధికారిత్వమంత్రిగా ఉన్న జాబ్ అక్షరోం మంత్రిగానూ ఉంటారు.

కొత్తమంత్రి వర్గంలో మస్యూమీ మైనారిటీ ప్రతినిధులు, నజీర్‌తో కలిసిరానున్నారు ఏ పార్టీకి చెందని రిపబ్లిక్ జోగ్జకర్తా సుల్తాన్ ఒకడు మాత్రప్రధాని మరీర్ నాయకత్వాన నడుస్తున్న సోషలిస్టు పార్టీ, క్రిస్టియన్, కాథలిక్ పార్టీలు మిందలైన పార్టీ ప్రతినిధులు కి కుంది ఉన్నారు పెద్ద పార్టీలలో కన్న స్థానం కలుగుచే నేమవలిస్టు పార్టీకి కేవలం మూడుమంత్రి పదవులు లభించినవి.

సంపాదకలేఖలు

సూరూరుపేట స్టేషనులోని ఫలహారశాల

ఆర్యా, ఈ వూరి రైల్వేస్టేషనులోని కాఫీ, ఫలహారశాలను ప్రస్తుతం రైల్వేవారు స్వంతముగా నడుపుచున్నారు కాని త్వరలో ఆర్డరు 1-నుండి కంట్రాక్టరుద్వారా నడుపుటకు టెండరులు కోరియున్నారు కొన్ని పెలరూపాయలు రైల్వేవారికి కట్టి కంట్రాక్టు తీసుకొని, అంగుమీదట లాభములు చూచుకొను కంట్రాకుదారుడు రైల్వే ప్రయాణికులకు ఏ మాత్రం సౌకర్యముగా, సరసమైన ధరలకు కాఫీ, ఫలహారములు సరఫరా చేయగలుగునో ఊహించుకొనవచ్చును. ప్రస్తుత ఆహారపరిస్థితి దృష్టిలోనుంచి, ప్రయాణీకులకు నిజముగా సౌకర్యములు గలుగజేయు పనివలన ఉద్దేశ్యము రైల్వేవారి పక్షమున్నో కంట్రాకుపు యిచ్చు సూచనను రద్దుపరచి, ఇప్పటివలెనే తామే నడుపుట మంచిది

సూరూరుపేట ఒక ప్రయాణీకుడు.

* * *

జగ్గయ్యపేట పూరచెరువుక్రింది భూములకు జలాభావం

ఆర్యా, ఇక్కడి పూరచెరువుక్రింద సుమారు 300 యకరములభూమి పారుతున్నది. యీ చెరువుకు అనుసంధానపరచి పీరుమహమ్మద్ పేట భూముల మురుగునీరు "యర్రకాలవ" గుండా వచ్చు పదుపాయము గలదు. లోగాకట్టిన మురుగునీటి బంధములు ఎత్తులేనంగున, కాలవ పరిమైన మరమ్మత్తులేనందున రైతులు ఆ కాలువకు గండుకొట్టుట, అడుకట్టలుకట్టుట, కాలవలోని పెద్ద పెద్ద బండలు తీయకపోవుట మొదలగు కారణములచే చెరువులోనికి నీరువచ్చుటలేదు ఈ మూర్గమున నీరు వచ్చు పదుపాయము పాడుచేసిన రెండుపంటలు పండెగలదు ఆ బందమును మరమ్మత్తు చేయనలసినదిగా పి డబ్ల్యు డి వారిని కోరగా ఒకరద రికార్డుదాఖలా యీ చెరువుకు ముఖ్యమైనవరుగా లేనందున కాదుచేయుటకు వీలులేదన్నట్లు తెలియచున్నది.

ప్రజ లుతిండిలేక మలమల మాడుచున్న రోజులలో స్వల్ప నీటి వసరులు అని తెలచక ప్రభుత్వమువారు చర్యతీసుకొనుట అత్యవసరమై యున్నది. కట్టుకాచారం పద్ధతుల పాలేటి ఆనకట్ట బాగుచేయుటవలన ప్రస్తుతం సాగుఅగు 900 మందిలు గాక యింకా 2,8 వేల యకరములు పాగుకొనగల అవకాశముగలదు

జగ్గయ్యపేట మూర్తుల లక్ష్మీనారాయణం

* * *

ఆత్మకూరు అగ్రికల్చరు డిపో

ఆర్యా, ఇంతవరకు నందికొట్కూరు తాలూకాలో చేరిన ఆత్మకూరు సబ్ తాలూకాలో అగ్రికల్చరు ఆఫీసు, ఎరువులు, కొలతలు, ఇనుపసామగ్రి పంపిణీకేంద్రమైనా ఉంటేని ప్రకృతము ఆఫీసుకు మాత్రమే ఇచట ఉంచి డిపోను నందికొట్కూరుకు మార్చియున్నారు. ఈ సబ్ తాలూకాకు సలుపదిఅయిదు గ్రామములవరకు ఉన్నవి. వ్యవసాయదారులకు ప్రతి రైతుకు అవసరమైనది. సబ్ తాలూకాకారికి మెయిన్ తాలూకా 80 మైళ్లు ఉండును. ఎంత చిన్న కొలతలుట కావలసియున్నా ఈ 80 మైళ్లు వెళ్లి తెచ్చుకోవలసియుండును. కట్టెలు, పిడకలు, పలుగులు, పారలు, తగులు మొదలుగాగల చిన్నచిన్న వస్తువులు కక్కువ క్రయముగలవి. వస్తువులు చిన్నవి అయినా ఎక్కువ పనులకు ఉపయోగించునవి వీటికొరకై మెయిన్ తాలూకాకు వెళ్లి అటట పడిగాపులుగాచి ఒకటిరెండు రోజులు అవస్థలపాలై తెచ్చుకొనవలసివస్తున్నది కాబట్టి సూర్కుటులో తాకుటేలు పేలుడుకారు ఎక్కువగా ఉన్నారు. ఇందువలన ప్రభుత్వము ఒక రూపేణా రైతుకు చేయదలచిన మేలు మరొకవేపుతో మటుమాయమగుచున్నది అనవసరముగ ప్రభుత్వము నిధుల పొలసును.

కావున పూర్వమువలెనే ఆత్మకూరులోని అగ్రికల్చరు డిపో ఉంచి రైతులకు చేయదలచిన మేలు సక్రమముగ చేయబడుటకుగాని ప్రభుత్వమును కోరుచున్నాను.

కరిబన. శ్రీనర శాబుజాధరశర్మ.

* * *

మాతృభాషకు ప్రాధాన్యం వచ్చినదా?

ఆర్యా, స్వతంత్ర భారతదేశంలో వారి వారి మాతృభాషలకు ప

రష్యన్ శిక్షణ విమానంపై అమెరికన్ విమానాల దాడి

కొరియా తీరంలో కూల్చినందుకు రష్యా అధిక్షేపణ

వాషింగ్టన్, సెప్టెంబరు 6. సెప్టెంబరు 4 సోమవారంనాడు కొరియాతీరానికి 140 కిలోమీటర్ల (87 మైళ్ల) దూరాన సముద్రం మీద పోతున్న రష్యన్ శిక్షణ విమానంమీద 11 అమెరికన్ యుద్ధ విమానాలు కాల్పులుచేసి పడగొట్టినందుకు ఆక్షేపణచేస్తూ రష్యా ప్రభుత్వం మాస్కోలోని అమెరికను రాయబారి ఆలన్‌కర్క్‌కు అందజేయబడిందని నేడు మాస్కో రేడియో తెలిపింది.

అమెరికను విమానాలు విశ్వరాజ్యసమితి నిర్వహణకింద ఉన్నవి కనక, రష్యా ఆక్షేపణను విశ్వరాజ్యసమితి విచారించాలని కోరుతూ అమెరికను రాయబారి రష్యను ఆక్షేపణా పత్రాన్ని స్వీకరించి నిరాకరించాడు. దీనిని నేడు అమెరికా విదేశాంగశాఖ, ధృవపరిచింది వాషింగ్టన్ లోని రష్యను రాయబారి ద్వారా ఈ లేఖను అందజేసినప్పటికి, అమెరికా స్వీకరించదని తెలుపబడింది

రష్యా ప్రకటన

రుజావుకాబడిన సంఘటనల ఆధారంతో అమెరికాకు ఈక్రింది ప్రకటన రష్యాతిరుపు చేయబడింది

సెప్టెంబరు 4 సాయంకాలం 7-44గ ంటలకు, బాంబులుగాని టార్పిడోలుగాని ప్రయోగించే సాధనాలు లేని రష్యను శిక్షణవిమానం పోర్ట్ ఆర్థర్‌నుంచి అక్కడి కాకాసస్ కరుపు పరిహద్దులో గల హైయాంటావో దీనికి పోతి ఎడమ కొరియాతీరానికి 140 కిలో మీటర్ల దూరాన 11 అమెరికను యుద్ధ విమానాలు ఎట్టికారణంగాని పొరపాటుగాని లేకుండా దాడిచేసి, కాల్పులు చేసినవి కాల్పులఫలితంగా పోలియట్ శిక్షణ విమానం మండుతూ, హైయాంటావో దీనికి దక్షిణంగా 8 కిలో మీటర్ల (5 మైళ్ళ) దూరాన సముద్రంలో పడిపోయింది పడిపోయిన విమానంతోపాటు ఎగురుతున్న మరి రెండు శిక్షణ విమానాలు ఈసంఘటనను ప్రత్యక్షముగా చూసినవి

"ఈతెప్పు కప్పిపుచ్చుటకు విశ్వరాజ్యసమితిలోని అమెరికను ప్రతినిధులు, రష్యను విమానం అమెరికన్ నౌకాదళానికి మైళ్ళపై దూరంలో ఉండినది

"ఈసంఘటన గురించి అమెరికను లిచ్చిన వివరణను ఖండించుతూ రష్యా, అమెరికన్ యుద్ధనౌకలు చేసిన తప్పుకు క్షమాపణ తీవ్రంగా అధిక్షేపిస్తున్నది ఇది అంతర్జాతీయ నీతికి విరుద్ధమైనకార్య దినికి కారకులైనవారు విచారింపబడి శిక్షించబడాలి విమానం పక్షమైనందుకూ, ముస్లకు పై ఎట్లు తూటలు దిగినందుకూ పరిహారం ఇవ్వాలి,

"ఈచర్యలిల్ల కలిగే కారణ ఫలితాలను గురించి రష్యా అమెరికాను హెచ్చరిస్తున్నది"

సోవియట్ విదేశాంగమంత్రి విషిన్స్కీ అమెరికను రాయబారి ఆలన్‌కర్క్‌ను పిలిపించి పైలేఖ చదివి వినిపించాడు. కొరియా యుద్ధవార్యలకూ, ఈ సంఘటనకూ ఎటి సంబంధమూ లేదని అతను తెలిపాడు సోవియట్ విమానాన్ని పడగొట్టినది అమెరికన్ యుద్ధ విమానాలు కనక పూర్తి కాధ్యత అమెరికా పైనికాధికారులదని ఆయన చెప్పాడు

అమెరికను బలాలు విశ్వరాజ్య యూనియన్ కింద, తనిచేస్తున్నవి కనక రష్యా ఆక్షేపణా పత్రాన్ని అమెరికా స్వీకరించదని అమెరికన్ రాయబారి చెప్పిన జవాబు సమాధానంగా విషిన్స్కి ఈ మాటలు చెప్పాడు.

మండలిలో చర్చకు ఏర్పాటు

న్యూఎక్సెస్, సెప్టెంబరు 6 సెప్టెంబరు 4న రష్యన్ శిక్షణ విమానాన్ని అమెరికన్ యుద్ధ విమానాలు అకారణంగా పడగొట్టినందుకు రష్యా ప్రతినిధి కేకలేమాలిక్ భద్రతామండలిలో నేడు ఆక్షేపణ తెలిపాడు ఆయన అమెరికాకు రష్యాకు వ్రాసిన లేఖ చదివి వినిపించి, ఈ రష్యను అమెరికా రష్యాలకుమధ్య పరిష్కారం కాకూడని అన్నాడు.

ఈ సంఘటన గురించి ఎట్లి జర్యతీసుకోవలసినది నిర్ణయించేది భద్రతామండలి అని అమెరికను ప్రతినిధి వారన్ ఆస్టిన్ చెప్పాడు.

అమెరికా రష్యాకు పరిహారం ఇవ్వాలని ఉద్ఘాటిస్తూ కేకలేమాలిక్, విశ్వరాజ్య సమితికి ఇందులో ప్రసక్తి లేదన్నాడు

భద్రతామండలి కార్యక్రమంలో ఈ విషయం చేర్చబడిందనీ, కాలక్రమాన చర్చ జరుగుతుందనీ మండలి అధ్యక్షుడు తీర్పు ఇచ్చాడు.

మదరాసు గౌరవ మేజిస్ట్రేటులు

మదరాసు నగరంలో ఆరు తిరుగు జారిని గౌరవ మేజిస్ట్రేటులుగ ప్రభుత్వం కాలు నియమించిరి

కె. ఎం. ఘటికాచలం, శ్రీమతి స్నేహలతారెడ్డి, ఇందిరా శ్రీనాథుడు, టి. వి. రాజయం, సి. రత్నప్ప మదలియార్, కె. ఆర్. రాము, డా॥ డి. ఎస్. రాజ్యలక్ష్మి, కె. కేశవరావుపిళ్లై, కె. రామముంత రావు, హెచ్. ఎం. జగన్నాథం, ఎ. నాగరత్నమ్మ, ముత్తుసెంగోడియను, సుందరిశెట్టి, రతినాలందకే, లాలబాను గోవిందరాజు, టి. రాజగోపాలు, డబ్ల్యు ఎస్. వెంకటగోపాలు కాన్సు.

మద్రాసుకు మధ్యప్రదేశ బియ్యం

నాగపూర్, సెప్టెంబరు 6 ॥ ఆగస్టులో మొదటివారంలో వారాలలో సూమధ్యప్రదేశంనుంచి 14 వేలటన్నుల బియ్యం సంపబడ్డది మరి 5 వేలటన్నుల బియ్యంపంపబడుతున్నది, దీనితో ఆనెలలో మధ్యప్రదేశ మద్రాసుకు పంపవలసిన బియ్యం కోటాపూర్తి అవుతులది సెప్టెంబరులో మరి 19 వేలటన్నులబియ్యం మద్రాసుకు పంపబడుతుంది

వేరణను ఎక్కువ చేసేదిమి బియ్యపులెలీ పరిమాణాన్ని పంటలో 100 కి 60 వంతుల నుంచి 75 వంతులకి పెంచబడినది

కేంద్ర ప్రభుత్వం మధ్యప్రదేశాకి మధ్యభారత్ నుంచి 5 వేలటన్నుల జొన్నలను, కేటాయించింది

అస్సాంలో సహాయకార్యక్రమ నిర్వహణకు విస్తృతాధి కారులగల ప్రత్యేక సంఘం

స్థానపై రాష్ట్ర ముఖ్యమంత్రితో నెహ్రూ చర్చలు

గౌహతి, సెప్టెంబరు 6 ఉత్తర అస్సామ్ పర్యటనానంతరము నేటి సాయంకాలము గౌహతి విచ్చేసిన భారత ప్రధానామాత్యుడు పండిత నెహ్రూగారు నిరాలస్యముగా అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణురామ్ మేధీగారితో, మేధీగారి భవనమున, సంభాషణలలో నిమగ్నుడయ్యెను.

కొన్నాళ్లనుండి అస్వస్థులుగా నుండిన అస్సామ్ ముఖ్యమంత్రి పండిత నెహ్రూగారిని కలిసికొనుటకు నేటిఉదయము వచ్చిరి అస్సామ్ గవర్నరు శ్రీ జయరామ్‌దాస్ దౌలత్ రామ్‌గారును, భారత ప్రభుత్వ పరిక్రమం, సప్లయిశాఖమంత్రి శ్రీ హరికృష్ణ మహతాబ్ గారును చర్చలలో పాల్గొనిరి

అస్సామ్‌లో సహాయ కార్యక్రమములను నిర్వర్తించుటకు విస్తృతాధికారములు గల ఒక కమిటీ నేర్పరుచు విషయముపై చర్చలు కేంద్రీకృత మయ్యెనని తెలియుచున్నది ఈ సంఘస్థాపనము విషయమై అనుసరించవలసిన పద్ధతి జరుగునని అనుకొనుచున్నారు ఈ సమావేశానంతరము పండిత నెహ్రూగారు యితర మంత్రులతో దాదాపు ఒక గంటసేపు చర్చలు జరిపిరి భూకంపమువల్లను, వరదలవల్లను అపారముగా నష్టపడిన ప్రజలకు సహాయముచేయు కార్యక్రమము లను యుద్ధకార్యక్రమములను నిర్వర్తించిన రీతిని నిర్వర్తింపవలెనని భారతప్రధాని అస్సామ్ ప్రభుత్వమువారిని కోరిరని తెలియుచున్నది

అనంతరము పండిత నెహ్రూగారు కాంగ్రెస్ వారుల సమావేశములో పాల్గొనిరి ఈ సభకు పత్రికా ప్రతినిధులను రానివ్వలేదు బయిటనపట్టికి భూకంపమువల్ల నష్టపడిన ప్రాంతములలో సహాయ కార్యక్రమమును నిర్వర్తించుటకు కాంగ్రెసే పూనుకొనవలెనని, కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవింప జేయవలెనని పండిత నెహ్రూగారు కాంగ్రెస్ వారుల ముద్బోధించిరని తెలియుచున్నది

పండిత నెహ్రూగారు అస్సామ్ గవర్నరు గారితోను శ్రీ హరికృష్ణ మహతాబ్ గారితోను కలిసి ॥ శ్రీ॥ గోపీనాథ్‌బార్డోలాయ్ గారి భార్యను పండార్చించిరి శ్రీమతి ఇందిరాగాంధి అదివరకే బార్డోలాయ్ పత్నిని దర్శించి ఆమెను సమాశ్వాసించియుండెను గౌహతీయందలి చేనేతబట్టల కాండారమును గూడ శ్రీమతి ఇందిర వీక్షించెను

పండిత నెహ్రూగారి గౌరవార్థమై అస్సామ్ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ సిద్ధాంతకర్మగారు నేటిరాత్రి విందుచేసిరి ఈ విందులో అరువదిమందికి పైగా మహాశయులు పాల్గొనిరి

పండిత నెహ్రూగారు నేటి సాయంకాలము పత్రికా ప్రతినిధి సభ జరుపవలసియుండెను, కాని అది రేపటివరకు వాయిదా పడినది. పత్రికాప్రతినిధులసభ ముగియగానే పండిత నెహ్రూగారు ఢిల్లీకి బయలుదేరి వెళ్లెదరు.

యావద్భారత సానుభూతి

జోర్‌హాట్ సభలో ప్రధాని నెహ్రూ అభయం

గౌహతి, సెప్టెంబరు 6 విపదంబుధియందున్న అస్సామ్ ప్రజల యెడల యావద్భారతదేశ సానుభూతి కలిగియున్నదని నేటి మధ్యాహ్నము భారత ప్రధానామాత్యుడు జోర్‌హాట్ సభలో తనకు సమర్పింపబడిన అభ్యర్థనపత్రికకు సమాధాన మొసంగుచు చెప్పెను. అస్సామ్ ప్రజలు ధైర్యమును సేకరించి, ప్రకృతి సవాలును అంగీకరించి, ధైర్యస్థయిర్యములతో వెంటనే పునర్నిర్మాణ కార్యములకు తొడగొనవలెనని పండిత నెహ్రూగారు ఉద్బోధించిరి ఈ కష్టకాలములో అస్సామ్ ప్రజలు తమ పైబడిన కాఠిన్యతను యెట్లు నిర్వర్తించెరో యావద్భారతదేశ ప్రజలు శ్రద్ధతో పరిశీలించుచుండిరని పండితుడు పశ్చాత్తాపము భావపూర్వకముగా ఈ కార్యక్రమ ఆపత్కాలమందు అస్సామ్ ప్రజలు భాగుగా నిర్వర్తించెదరని ఆశించిరి. ప్రభుత్వియవారు ఐంద్రజాలికులు కారని, అద్భుత కార్యములను వారు చేయలేరని చెప్పుచు ప్రజల ప్రభుత్వములవారి పై విశేషముగా ఆధారపడక స్వశక్తిపై ఆధారపడవలెనని ఉద్బోధించిరి సహాయ కార్యములకై వెంటనే సాధనసంపత్తి సంతృప్తిని సమీకరించబడలేనని కోరిరి ప్రజల దుర్దశను అవకాశముగా గొని లబ్ధిదారులుగా బ్రతుకుచున్న వారికి పండితుడు తీవ్రమైన హెచ్చరిక గావించుచు, ఇట్టి వారికి కఠిన తరమైన శిక్షను విధించెదరని. ప్రధానవస్తువుల ధరలు పెరుగకుండా చేయుటకు ప్రభుత్వమువారు చేయుచున్న కృషికి ప్రజలు తోడ్పడవలెనని కోరిరి

అంతర్జాతీయ విమానమునూర్చి పండితుడు ప్రస్తావించుచు యూనిట్ ప్రపంచమునకు శాంతిసౌఖ్యములు చేకూర్చుటకు సానుభూతి మను విధానము భారతదేశము అవలంభించుచుండెనని జాతిజనకుని సందేశము జాడలలో భారతదేశము నడుచుచుండెనని చెప్పిరి. అంధకార మొంతని విడమై యున్నప్పటికి, ఝంఝా మారుతము ఎంతో భీకరమైన దైనప్పటికి భారతదేశము ఎన్నడు అరిపోని జ్యోతిని, ఉత్తరోత్తర ప్రకాశమునకు సత్పథమును చూపు జ్యోతిని సమజ్వలము గావించునని ఆయన చెప్పెను భారతదేశము వహించవలసిన పాత్ర మహత్తరమైనదని, ధైర్యముతోను, విశ్వాసముతోను ఈ పాత్రను మనము నిర్వహింపవలెనని. పండితుడుద్బోధించెను.

ప్రధాని ఉపన్యాసమును ముగించినప్పుడు సభా సదులు హర్ష నినాదములు గావించిరి

నెహ్రూ లియాకతాలీ ఒడంబడికకు అస్సామ్ ప్రజలకు పరమ సమ్మతమని, కాశ్మీరు సమస్య యెడల నెహ్రూగారు అవలంబించిన వైఖరి గూడా అస్సామ్ ప్రజలకు సమ్మతమని ఆహ్వాన పత్రము తెలిపెను. ధీరుడగు నెహ్రూ పండితుని జాయకత్వమున దేశగౌరవ ప్రతిష్ఠ అనుదినము ప్రతిక్షణము నిలబెట్టెనని.

జోర్‌హాట్ వద్దనున్న రాతియా విమానాశ్రయమునకుచేర్చి నప్పుడు ప్రజలవారికి బ్రహ్మాండమగు స్వాగతి మొసంగిరి అశనము లో విమానము దృష్టిగోచరమై నప్పుడును, విమానము క్రిందికిదిగి, పండితుడువచ్చినుండి బయటికివచ్చినప్పుడును ప్రజల హర్షనినాదములు గావించిరి ప్రజలపర్యాట్యటిహాస్కు వల్లి నత్రోకరికరికై పుల పేనకు కేలుత్రజలు కారులుదీర్చి నిలుచుండి ఉత్సాహపూర్వకముగా జయజయ ధ్వనులు గావించిరి.

ఖడ్గమృగములను వీక్షించవలెను

కాతూహలము

ప్రధాని దిబ్రూఘర్‌నుండి ఆసామువెళ్లుతూ వలోజగర్ ప్రసిద్ధములగు అస్సామ్‌ఖడ్గమృగములను వీక్షింపవలెనను కుతూహలముతో అడవి మృగములబోటకై ప్రత్యేకింపబడినకాలరంగా అడవిపైకొదిఎత్తున ఎగిరెను కాని ఆ సమయములో ఆప్రాంతములో ఉరుములు, మెరుపులతో గాలివాన జృంభణచేత ఆయన మనోరథము నెరవేరలేదు. ఆ యాన యన్న విమానము గాలిలో కొంతకాలము పెనుగులాడి విరపాయదుగా గౌహతీ దుర్గమును పట్టివైళ్లెను. ఈ ప్రచండ ఝంఝామారుతము పండితుని పరిశాతమును తీసుకివెళ్లుచున్న రెండవవిమానమును పైకొనెను ఈ విమానము మరియొకమార్గమున వెళ్లవలసివచ్చెను ఈ విమానము సురక్షితముగా పెనితోలా విమానాశ్రయము చేరెనని వార్తవచ్చినది.

హైకోర్టు పనులలో మళయాలం

ట్రివాండ్రమ్, సెప్టెంబరు 6: తిరువాన్కూరు, కొచ్చిన్ హైకోర్టు కార్యక్రమములో మళయాళం భాషను ఉపయోగించుటకు రాజప్రముఖుడు అనుమతి నొసంగియున్నాడు. హైకోర్టువారి తీర్పులు, డిక్రీలు, ఉత్తరువులు, ఆంగ్లభాషలోనే యుండును ఈ పందిర్యమున రాజప్రముఖుడు జారీచేసిన ఉత్తరువు 1950 సం॥ జనవరి 26 తేదీ నుంచి అమలులోకి వచ్చినదని గెజెటు ప్రకటన తెలుపుచున్నది

'యుద్ధ మేఘాలు తొలగితేనే నిర్మాణ కార్యక్రమం సాధ్యం'

ప్రపంచ బ్యాంకు, ద్రవ్యనిధి వార్షిక సభలో భారతప్రతినిధి దేశముఖ్ అధ్యక్షోపన్యాసం

పారిస్, సెప్టెంబరు 6: అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బాంకు అయిదవ వార్షికసమావేశం ఈవేళ ఇక్కడ ఫ్రెంచి బాంకు భవనంలో ప్రారంభమైంది. సమావేశానికి జెకోస్లోవాకియాతో కలుపుకొని 49 రాజ్యాల ప్రముఖ ఆర్థిక నిపుణులు హాజరైనారు, రష్యాతోపాటు జెకోస్లావియా ప్రతినిధికూడా రాడనుకున్న దేగాని ఆఖరినిముషాన జెకోస్లోవాకియా ప్రభుత్వం మనసు మార్చుకొని ప్రతినిధిని పంపింది సమావేశం మొత్తం 11 రోజులపాటు జరుగుతుంది. "ఇనపతెర" వెనకాల ఉన్న దేశాలలో సమావేశానికి హాజరైన దేశం జెకోస్లోవాకియా ఒక్కటే.

వార్షిక నివేదికలను ఆమోదించటం, బాంకు ద్రవ్యనిధి నిర్వహణ విధానాలను దర్శించటం ఎజెండాలోని ప్రధానాంశాలు. వార్షికనివేదిక రేపటి సమావేశంలో సమర్పింపబడుతుంది

ఫ్రాన్స్ అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్ అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధుల గవర్నర్లకు స్వాగతమిస్తూ ఇలా ఉపన్యసించాడు ప్రతి జాతి స్వతంత్రంగా నిలబడి ప్రజానీకం యొక్క యోగక్షేమాలు సురక్షితమై ఉంటేనే, ప్రపంచశాంతి శాశ్వతంగా నిలుస్తుంది

పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోవటంవల్ల వివిధ దేశాల కరెన్సీల మారకపుకట్టు ఒకతీరున ఉన్నవిధంగా ఇంకోతీరున ఉండకుండా తారుమారు అయిపోతూఉన్నవి. ఈ అస్థిరతవల్ల జీవనప్రమాణాలను అభివృద్ధిచేయడానికి చేసే ప్రయత్నాలన్నీ విఫలం అవకుండేగాక ప్రపంచశాంతిధ్రవిల సంరక్షణకై చేస్తున్న కృషికూడా దెబ్బతింటున్నది బ్రిట్టన్‌వుడ్ ఒడంబడికపై సంతకాలు చేసిన దేశాల్లో కొన్నికొన్ని ఈ అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధి కార్యకలాపాల్లో సహకరించ నిరాకరించడం శోచనీయం" సమావేశం ప్రారంభించి అనటంలోనే, నైజీరియా జాతీయ ప్రభుత్వ ప్రతినిధిని బహిష్కరించాల్సిందని కోరుతూ జెకోస్లావాకియా ప్రతినిధి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

బ్రిటిష్ కామన్‌వెల్త్ ప్రతినిధులకు చైనా ప్రజలతరఫున ప్రాతినిధ్యం వహించే అధికారంగాని అర్హతగాని లేదనీ, అందుచేత అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధి సమావేశంలోంచి బ్రిటిష్ కామన్‌వెల్త్ ప్రతినిధి బహిష్కరించాలని కోరుతూ చైనా "ప్రజా ప్రభుత్వ" విదేశాంగమంత్రి చూఎన్‌లై అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధుల అధ్యక్షులకు ఇంతకుముందు కేబుల్ ద్వారా ఒక సందేశం పంపాడు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి బాంకు గవర్నర్ల బోర్డుకు అధ్యక్షులైన చింతామణి దేశముఖ్ గారు 600 మంది ప్రతినిధులతో కూడిన ఈ మహాసభలో ఈవిధంగా అధ్యక్షోపన్యాసం చేశారు —

మేఘచ్ఛన్నమైయున్న ప్రపంచ రాజకీయాకాశం త్వరలోనే మబ్బులువిడి తెరిచి ఇవ్వగలదని ఆశిస్తున్నాను వివిధ దేశాలలో ప్రభుత్వాలు మిలిటరీ కార్యకలాపాలకుండి నిర్మాణ కార్యకలాపాలమీదికి దృష్టిమరల్చాలనా, ప్రపంచ పరిస్థితి స్తంగా కనిపిస్తున్న ద్రవ్యోల్బణపు పోకడలు సమసిపోవాలన్నా, రాజకీయవాతావరణం మబ్బుండుగా నిర్మలం కావటం అవసరం.

మార్షల్ సహాయ కార్యక్రమంక్రింద కల్గిన సత్ఫలితాలను సమ్మకానివ్వకుండా, దానిని కొనసాగించడమేగాక ఇతర ప్రాంతాలకు దానిని విస్తరింపచేయడానికికూడా మార్గం కనిపెట్టాలి"

దేశముఖ్ ఉద్బోధ

అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధి ఇంతవరకు సాధించిన మహత్తర విశేషాలను సాధించ పూనుకున్న ఉదార లక్ష్యాలను పేర్కొని చింతామణి దేశముఖ్ గారు ఇలా అన్నారు "ఈ ఆశయాలూ లక్ష్యాలూ బాగానే ఉన్నవి కాని మంచుకొనివస్తున్న యుద్ధ మేఘాలు చెదిరిపోతవా పోవా అన్నదే ప్రశ్న. ఏదిఏమైనా, ఉత్తరగతిఎట్లాఉన్నా, మనం మన శాంతికాముకత్వాన్ని మాత్రం ఒక్కక్షణం కూడా పరిత్యజించకూడదు.

ప్రపంచ ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యాన్ని ఏమరకుండా దానికోసం నిర్విరామంగా కృషిచెయ్యాలి. ఈ సంస్థద్వారా అంతర్జాతీయ ఆర్థికసంబంధాలను ఇక్కట్టుపెట్టటమే మన పరమావధిగా మనం పరిగణించాలి పోతే ఇంకో విషయాన్నికూడా దృష్టిలో పెట్టుకోటం అవసరం. ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు వేసుకొనేటప్పుడు, ఏ అంశాలకు దీర్ఘకాలిక ప్రాధాన్యం ఇవ్వాలో నేటికి కాస్తాకాలికమైన ప్రాధాన్యం మనటానికి ఇవ్వాలో స్పష్టంగా నిర్ణయించి ఆ ప్రకారం మన పథకాలను తయారుచేసుకోవాలి, బ్రిట్టన్ వుడ్స్ ఒడంబడిక ఏ పరిస్థితుల్లో జరిగిందో ఆ పరిస్థితులు ఇప్పుడు చాలా మారిపోయాయి; అయినా ఆ ఒడంబడిక లక్ష్యాలూమాత్రం అప్పటికి ఇప్పటికి సమానంగా వర్తిస్తాయి. ఆయా దేశాలకు అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధి చేయవలసినదస్తున్న సహాయం మూడ్డ ప్రకటం ఈ కాలం ఆర్థికంగా చాలా కష్టతరమైనదని స్పష్టం అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధి తమ మూలధనాన్ని లక్ష్యాలను విడనాడకుండా నిర్వహణ విధానాన్ని కాలానుగుణ్యంగా సవరించుకోవలసిన అవసరం ఏర్పడింది

ఈ సంస్థలలోని సభ్యరాజ్యాలు తమ కర్తవ్యాన్ని మనవటికన్న శ్రద్ధగా త్రికరణ శుద్ధిగా నిర్వర్తించటం ఎంతేనా అవసరం తమ సౌభాగ్యం అంతా ఈ రెండు సంస్థల మీద ఆధారపడి ఉన్నదని ప్రపంచ ప్రజానీకం ఎంతో ఆశ పెట్టుకొని ఉన్నది ప్రజల ఈ ఆశలను మన సహకారలోపంవల్ల మమ్మ చేయటం ఘోరమైన అపరాధం

ఒకదేశపు కరెన్సీని ఇంకోదేశపు కరెన్సీలోకి స్వేచ్ఛగా మార్చడానికి సర్వతోముఖంగా అవకాశం కల్పించాలని ఈ సంస్థ లక్ష్యం. ఈ ఉద్దేశ్యంతోనే యూరోపియన్ పేమెంట్సు యూనియన్ ఏర్పాటు చేయబడింది. ఇతర ప్రాంతాల్లోకూడా ఇటువంటి యూనియన్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చెయ్యాలి.

కరెన్సీల మారకం జటిలముఖంగా సాగడానికి వాణిజ్యకాంక్షలు కల్పించాలి అంటే అందుకు అనేకరకాల ప్రయత్నాలు జరగవలసియున్నది. ఒకటి, వివిధ దేశాల్లోను పరిశ్రమలకింద పెట్టుబడి కొన్ని పరిమితులకు బాటకూడదు; కాని బహుకటియన్న దేశాలనియంలో ఈ పాటింపు పెట్టుకోకూడదు, అనియమమే ఇక్కడా పట్టిస్తే ఆర్థికాభివృద్ధి పూర్తిగా అరికట్టుకు పోతుంది

ప్రపంచం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే, బహుకటియన్న దేశాలకు ఈ సంస్థ ఇతోధికంగా సహాయం చేయటం అవసరం" అంతర్జాతీయ బాంకు ద్రవ్యనిధిలో కొత్తగా సభ్యులుగాచేరిన పాకిస్తాన్, సింహళదేశాల ప్రతినిధులకు అధ్యక్షుడు ఉపన్యాస సంరంభంలో స్వాగతంచెప్పాడు.

పాకిస్తాన్ రూపాయి మూరకం రేటు సమస్య

అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ సమావేశంలో పాకిస్తాన్ రూపాయిమూరకం రేటు సమస్య గురించి చర్చిస్తుందా అని విలేకరులు అడిగినప్పుడు, కాదని అయిన కామత్ గారు ప్రశ్నించగా, ఆయన దానికి సమాధానమివ్వ నిరాకరించాడు ఒకవేళ పాకిస్తాన్ రూపాయిమీద మూర్చాలని నిర్ణయించినా, ఆ నిర్ణయం అధికారరీత్యా ఈ సమావేశంలో మటుకు జరగదు అనిమాత్రం ఆయన అన్నాడు. ఎక్కడాలో ఈ సమస్యను చేర్చకపోయినా ఈ విషయం మీద చర్చ తప్పకుండా జరుగుతుందనే విషయ జ్ఞాలు భావిస్తున్నారు కనుక రూపాయి మూరకం రేటు విలువను మార్చుకోవలసిందిగా అంతర్జాతీయ ద్రవ్యనిధి కను నిరాకరణ అడగలేదనీ, ద్రవ్యనిధి ముందు ముందు అట్టి సూచనలను చేయవచ్చుననీ, కాని ద్రవ్యనిధి ఏదైనా సూచన చేసినంత మాత్రంచేత దానిని పాటించితీరాలనే నిర్బంధం ఎక్కడాలేదనీ పాకిస్తాన్ ప్రతినిధి అన్నాడు.

మద్రాస్ వార్తలు

వస్త్ర విక్రయం

1948 ఆగస్టులో మిల్లులందు నుర్తు చేయబడిన వస్త్రములు గాని నూలుకాని 1950 సంవత్సరం 30 వరకు చెన్నరాష్ట్రంలో వర్తకులు విక్రయించుకో వచ్చునని కంట్రోల్సు డైరెక్టరుగారు ప్రకటించిరి

సర్ రామేశంగారి ఛాయాపటం

ఇండియను మ్యూచువలు లైఫ్ అసూరెన్సు సంస్థ భవనము ఆదివారము తేదీ సా. 5-30 గం॥ కు॥ మి. రాజమన్నారు గారు సర్ రామేశం గారి చిత్రపటమును ఆవిష్కరింతురు సర్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు అధ్యక్షత వహింతురు

స్వామి శివానందగారి జన్మదినం

ఋషికేశయందునున్న శ్రీ స్వామి శివానందగారి 64 వ జన్మదినము సెప్టెంబరు 8 వ తేదీన నేలాటి భక్తులు భారతదేశమునందంతటను జరిపెదరు 9 వ తేదీన శివానందయాత్రమండలివారు ఋషీకేశనుండి రామేశ్వరం వరకు యాత్రబయలుదేరెదరు. 11 వ తేదీ, 25 తేదీ విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ మీదుగ 30 వ తేదీ మదరాసు చేరుకొని, అక్టోబరు 8 తేదీ వరకు మదరాసులోనుందురు.

మద్యనిషేధం

గౌ॥ ఎన్. సంజీవరెడ్డిగారు మద్యనిషేధం అమలు జరుపుటకు సంబంధించి ఇండియా సరిహద్దులలో నిరోధాత్మక సూర్పి అదనపు అధికారులతో సంప్రదించుటకు ఈ నెల 15 తేదీ పాండిచ్చేరికి బోవుచున్నారు. 16 కూడ అటనుందురు.

సంస్కృతం రీడరు

యు. వెంకటకృష్ణరావు గారు (క్రిస్టియను కాలేజి సంస్కృతాధిపతి) మదరాసు అకడమికుకౌన్సిలుసభ్యులుగానియమింపబడిరి

విశాఖ శ్రీకాకుళం జిల్లా బోర్డు ఎన్నికలు వాయిదా

పి. ఎల్. ఎన్. రాజు, రొక్కం రామమూర్తి, గరిమెళ్ల పురూరస్వామి, గోన వీరరామస్వామి, బి. సత్యనారాయణరాజు, జోగినాయుడు, వీరన్న పడాల్, రామస్వామి గురువులుగారలు నిన్న మద్రాసు ముఖ్యమంత్రిని చూచి ఈనెల నాసిక్‌లో 18 వ కాంగ్రెసు సభలు గనక జిల్లాబోర్డు ఎన్నికలు వాయిదావేయ ఒక విజ్ఞప్తిని సమర్పించిరి స్థానిక శాఖామాత్యులు చంద్రమౌళిగారిని గూడా చూచి ఒక విజ్ఞప్తిని సమర్పించిరి

ప్రభుత్వంవారు ఎన్నికలను వాయిదా వేసెదరని తెలియుచున్నది

విశాఖజిల్లాబోర్డుకు కాంగ్రెస్ అభ్యర్థులు

విజయనగరం, సెప్టెంబరు 7 విశాఖపట్నం జిల్లాబోర్డు సభ్యత్వాలకు పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థులు జనరల్ తోమ, రిజర్వుపాలాలకు 10 రూ॥ లు సుముస్థాపాలకు 60 రు. అ॥ రుసుము తోను 18 వ తేదీ రాత్రిలోగా దరఖాస్తులు పంపాలని విశాఖ కాంగ్రెసు అధ్యక్షుడు పసుమర్తి వీరభద్రస్వామిగారు వ్రాస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థులు

విశాఖపట్నం, సెప్టెంబరు 7 శ్రీకాకుళం జిల్లాబోర్డు సభ్యత్వాలకు పోటీచేయదలచిన కాంగ్రెసుఅభ్యర్థులు ఈనెల 18 వ తేదీలోపున జామినేమన్లు దాఖలుచేయాలని ఉత్తరవిశాఖజిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు ఆశించారు శ్రీకాకుళంలో జిల్లాకాంగ్రెసు కార్యవర్గం 14 వ సమావేశమై అభ్యర్థులను నిర్ణయిస్తుంది. (స్వ. వి.)

పార్వతీపురం మునిసిపాలిటీ

విశాఖపట్నం జిల్లాలో పార్వతీపురం పంచాయతీ కృష్ణపల్లి గ్రామంలో సహా మునిసిపాలిటీగా మార్చుటలో ప్రభుత్వంవారు విచ్చేయించిరి. ఆక్షేపణ లన్నవారు 6 వారాలలో గవర్నరుగారికి తెలుపుకో వలెను.

మదరాసు విశ్వవిద్యాలయంలో సంస్కృతం రీడరుగా కొత్తపండితుని నియమింప విచ్చేయించిరి అక్టోబరు 16 లోగా వారభాస్తుల దాఖాస్తులను చూస్తారు.

మదరాసులో ఇంద్లు చాలనందున కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను నగరం నుండి మార్చమని కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వంవారు వ్రాసిరి. రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలనుకూడ కొన్ని మార్చ యత్నిస్తున్నారు. జిల్లాలలోనూ కొన్ని చోటు చోటు ప్రాంతాలపై అధికారంగల కార్యాలయాలు రెండూ ఒకపట్నంలో ఉన్నచోట, వాటిని మార్చుటగూర్చి ఆలోచించుచున్నారు.

30 సంవత్సరాల నాడు

అభివృద్ధి విశేషాలు

- 1949లో ఈ కంపెనీ వ్యాపారం 106% పెరిగింది
- సంవత్సరంక్రితం ఈ కంపెనీయొక్క చెల్లింపబడినమూలధనంరూ॥ 5 50 000 లుండింది నేడిది 12 00 000లు మించింది అంటే 118% పెరిగింది
- ఈ కంపెనీ తన వ్యాపారాన్ని భారతదేశమంతటా అన్ని ముఖ్యనగరాలకూ విస్తరింపజేసింది

ఈ కంపెనీ విస్తర సహకరమైన కార్యక్రమ నిర్వహణకొరకు ... కలుపు దేశ శాఖ నడుపుచేసి మూడు భాగాలు



ట్రిసెంట్ ఇన్‌స్యూరెన్సు భవనము బొంబాయి



ట్రిసెంట్ ఇన్‌స్యూరెన్సు భవనము, గాంధీరోడు, బొంబాయి



హైదరాబాదు—ట్రిసెంట్ హౌసుపక్క బొంబాయి

ది ట్రిసెంట్ ఇన్‌

ఉపాధ్యాయులకు ప్రథమ చికిత్స శిక్షణ

కడపలో సెంట్ జాన్స్ అంబ్యులెన్స్ సంఘం ఏర్పాటుచేసిన తరగతుల సమాప్తి

కడప, సెప్టెంబరు 6 గత జూన్ 26 వ తేదీన సెంట్ జాన్స్ అంబ్యులెన్స్ సంఘంచే ప్రారంభింపబడిన ప్రథమ చికిత్సా శిక్షణ తరగతులు ఈ నెల 1 తో ముగిసినవి. ఈసందర్భంలో కడప డి. ఎమ్ ఓ. డా॥ జి. తిమ్మారెడ్డిగారు అధ్యక్షతన సభజరిగింది. డి. ఇ. ఓ. నారాయణరెడ్డిగారు పరిసమాప్తి ఉపన్యాసంచేశారు.

తరగతులను నిర్వహించిన కె. జార్జ్ ఓటర్ గారు నివేదికను చదువుతూ, 40 మంది ఉపాధ్యాయులు రెండు బాచ్‌లుగా ప్రథమ చికిత్స శిక్షణ పొందారనీ, శిక్షణ నిచ్చిన డా॥ కె. జగన్నాథరావుగారికి పరీక్షలు పెట్టిన త్రిముఖ, జగన్నాథరావుగారికి, శిక్షణలు బాచ్‌లకు కార్యదర్శులైన పి. గుండాచార్, పి. నారాయణాచార్ గార్లకు తాము కృతజ్ఞులమనీ, సెప్టెంబరు 24 నుండి మరొక బాచ్ ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వబడునని చెప్పారు. ఈ జిల్లాలలో రెడ్ క్రాసు శాఖ చేసే పనికి తోడ్పడవలసిందనీ, ఆడవారికి ఇంటిలో వర్సింగు మొదలైన పనులు నేర్పటంకూడా మంచిదని ఆయన సూచించారు. జిల్లా రెడ్ క్రాసు శాఖ కార్యదర్శి కె. ఎ. పీటర్సు తమ సంఘ కార్యక్రమాలను వివరించారు.

పి. నారాయణాచార్ గారి వందనాలతో సభముగిసింది. (స్వ వి)

ప్రకటన

బెజవాడ డి॥ మునసబు కోర్టులో
O S 181/1950.
వాది రామకోటయ్య శేషయ్య ప్రొప్రైటరు ఇటూరి పాలబిషరావుగారు
ప్రతివాది: తెరుకూరి సిదనరసింహారాజుగారు
వాది ప్రతివాదివల్ల రావలసిన రు 1,656-10-0 లకు బెజవాడ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో దావా దాఖలుచేసినాడు. సదరు దావా వాయిదా తేదీ కనుక 11 గంటలకు హాజరై ప్రతివాది కేసుమీద అక్షేపణ అన్నయెడల సదరు కోర్టువారితో మరల కేసుకోరలెను
సుద్దాల వెంకటేశ్వర శివశర్మ,
వాది అడ్వొకేటు.

కావలెను

గోపురం అందమైన సచిత్ర తెలుగు క్యాలెండర్లకు అర్డర్లను సంపాదించుటానికి ఏజంట్లు కావాలి. National Calendar Manufacturing Co Howrah

అమ్మకమా

ఆరుంధో యింజన్ 24 హార్స్‌పవర్ వర్కింగు ఆర్డరులో వుండునది వీక్రయమునకు సిద్ధముగావున్నది తిరువరములకు: నూనే వెంకట్రామయ్యట్టి & కంపెని, నెల్లూరు

AT LESS THAN HALF PRICE FOR 3 WEEKS ONLY EACH GTD 10 YRS.



No 415		Size 10½
5 Jewels	Chrome Case	26/ 13/
Bright	Chrome Superior	34/ 15/
Bright	Radium	38/ 18/
No 416		Size 8¾
5 Jewels	Chrome	32/ 30/
5 Jewels	Rolled Gold	38/ 35/
5 "	Rolled Gold Superior	50/ 38/
No 417		Size 8¾
15 Jewels	Chrome	32/ 39/
15 Jewels	Rolled Gold	44/ 44/
15 "	Rolled Gold Superior	60/ 48/

Parker 51 Model Gold Cap 12/ 6/
" " " Superior 20/ 9/-
Postage free Purches Two at a time
SOLAR WATCH CO.
POST BOX 1 ... MADRAS

"మన సంస్కృతిఉద్ధరణ కవతరించిన వ్యక్తి"

విజయవాడలో ప్రభాకరశాస్త్రిగారి మృతిసంతాప సభ, బాపిరాజుగారి ప్రసంగం

విజయవాడ, సెప్టెంబరు 3 "వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఆంధ్ర సంస్కృతిని ప్రచారముచేయటానికి, ఉద్ధరించటానికి మనలో అవతరించిన మహాపురుషుడు—ఆ మహా ఉద్యమాన్ని కొనసాగించటంలోనే వారు ప్రాణాల్ని పోగొట్టుకున్నారు. దివ్యక్షేత్రమైన తిరుపతిని ఆంధ్రసంస్కృతికి కేంద్రంగా చేయాలని వారి సంకల్పం. తిరుపతికి తెలుగుతెలుగు నిత్యారు కాని పని పూర్తి కాకముందే పరమపదించారు. వెంకటేశ్వర స్వామి ఆస్థానంలోని ఆ మహాజ్యోతి ఆరిపోయింది. మరి ఆ కళ్ళవాసాని లీల ఏమిటో అర్థము అవటంలేదు" అని అడవి బాపిరాజు గారు విజ్ఞానసమితివారేర్పాటుచేసిన సంతాప సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

బాపిరాజుగారు ఇంకా ఇలా ఉపన్యసించారు. ప్రభాకరశాస్త్రిగారి శీలం నిరుపమానమైనది ఎవ్వరూ బిలెత్తి చూపదగిన దోషం ఆయనలో కానరాలేదు కఠినమైన వారి శీలం, నియమబద్ధమైనవారి జీవితం, మనకందరకూ పరమాదర్శమైనదే - కాని జీవన్ముక్తి అంతిపరమో తక్కస్థాపరణగా కడపగలవాడు మనలో ఎక్కడో గాని కన్పించడు. ఆయన పరమ సాధువు; దయార్ద్రహృదయుడు; ఇది వారిని పొగడటంకాదు, వారినిగురించి చెప్పటమే, వారి సంపర్కం వల్ల ఆనేకులు పొందిన అనుభవమే తుంగభద్రాణంలో వెనక అధివసించి మానవులకు సజ్జార్గదర్శకత్వాన్ని అలవడజేసిన మాస్టర్ వెంకాస్వామిరావుగారి శిష్యులలో వేటూరి వారొకరు—ముముక్షులు.

ప్రభాకరశాస్త్రిగారు కళ్ళలేని తెలుగు సంస్కృతిని మనకు ప్రసారించారు. ప్రతి తెలుగు శబ్దానికి చెక్కబడ్డ చరిత్రను అమూలాగ్రం తెలిసినవారున్నారు. వారి జీవితమే తెలుగుజాతికి పట్టుగొమ్మ అయిపోయింది. చెళ్ళపిళ్ళ కళాప్రపూర్ణులు కవులకు కవులు ప్రభాకరశాస్త్రిగారు సంస్కృతిపరులకు సంస్కృతిపరుడు. వారు శుర్వలలోకి దిగగానే ఎన్నడూ చూడలేదు తెలుగుసంస్కృతియొక్క హృదయాంతరాళాల్లోనుంచి వారి సంభాషణ రూపకరూపంగా ఉండేది

తిరుపతి క్షేత్రంలో తెలుగు విజ్ఞాన ప్రదర్శన శాలను స్థాపించటానికి వారెంతో శ్రమపడ్డారు దేవస్థానాధ్యక్షులు వెంకటస్వామి నాయుడు గారు వారికి శాలా ప్రోత్సాహ మిచ్చారు. కోటసుబ్బారావు గారి బిద్దనుండి సాహస్యత, కళాప్రస్తుతులను వారిపై తియడానికి చేరబెయటంలో శాస్త్రి గారు దిట్టయిన్నారు అంతే, ఆరోగ్యం కుటుబడలేదు, మృత్యువు కచ్చిపెబడింది మనకు శాస్త్రి గారు లేకుండా పోయారు, తిరుపతికి వారు కూర్చిపెట్టిన కోశము, గ్రాంథ్యతనం; నిలుపు కొనటానికి గాని, కొనసాగించటానికి గాని ఆ వెంకటేశ్వరుడు ఏమి చేయ సంకల్పించాడో చూడాలి చెప్పలేం

కవిపతి గారి విజ్ఞాన సమితి వారు సంతాప మను పుల్లడించుటతో సభ ముగిసెను.

(స్వ. వి)

మద్రాసు

విజేతాపంద కళాశాల, తెలుగు ఎసోసియేషనూ తరపున సెప్టెంబరు 2 వ తేదీ 6 గంటలకు, వేటూరి ప్రభాకర శాస్త్రి గారి నిర్యాణమునకు సంతాపము తెలియ జరగటకు, సమావేశము జరిగినది కోటయందర రామశర్మ గారు, శ్రీశాస్త్రి గారితో వారికిగల పరిచయం మున్న సుజాతని గురించి శాస్త్రి గారి కుటుంబ మునకు సానుభూతి తెలుపుతూ, ఉపన్యసించిరి. తరువాత శ్రీశాస్త్రి గారి ఆత్మశాంతి కోసం ప్రార్థనతో సభముగిసినది

కోట కవిసోదరుల సంతాపం

చెన్నపట్నం, సెప్టెంబరు 3. కోటకవి సోదరులిట్లువ్రాసిరి. సుప్రసిద్ధ సాహితీపరులు పత్రికావిశ్వరులు, శ్రాంతీకాంధ్ర కాజ్యమోద్ధారకులు, రసికులు, ఆప్తులు, విమర్శకాగ్రేసరులు మధురకవులు, పెటూరి. ప్రభాకరశాస్త్రి గారి స్వర్గమించుట తెనుగుభాషకే దివాకరాస్తమయమైనట్లైంది. వీరాజుకూ విద్వాంసులే గాక అదిసుండియను, ఆధ్యాత్మిక దృష్టిగలవారు తిరుపతిలోనుండి ఎందరెందరికో పండితులుగ, ఎక్కవిశ్వరులుగ తయారుచేసిన మధుర మూర్తులు. తరువాతగా తమ్మయ్య అఖండ మేధావంపత్రికల పండిత ప్రకాండులు గోల్పోవుట మనకు సాహిత్య మనకతీరని లోటుజాటిల్లిన మనకతన్నదు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయుగాక.

శోకం

ప్రభాకర శాస్త్రిగారి యస్తమయమునకు సూర్యి విద్యాశాఖ వారు దొరస్వామిశర్మగారిట్లు స్పందించుచున్నారు.

వేటూరి ప్రభాకర శాస్త్రిగారు జగమెఱిగిన గ్రామ్యజులు. ఆంధ్ర వాఙ్మయమునకు వీరు గావించినసేవ వాఙ్మయచరిత్రలోని శాశ్వతముగా నిలిచిపోవునటంకు సందియము లేదు. ప్రాచీన అముద్రిత శిథిలశాసనశకలోద్ధరిగ్రంథరత్నముల లెక్కకు మిక్కిలి వెలువరుచు చెచ్చిరి. పాఠభేద నిర్ధారణయందును, శబ్దార్థ నిర్ణయమందును, విషయపరిశీలనమందును వీరందె కనిపించువారు సుప్రసిద్ధ వ్యాఖ్యాతలు వారి యస్తమయము యావదాంధ్రదేశమునకు, సాంధ్రభాషకు తీరనిలోటు వారి కుటుంబమునకు, వారి బంధుమిత్రవర్గమునకు వారసానుభూతి వారి యాత్మకు ప్రశాంతి సంఘటిల్లుగాత.

పెదనందకొలను

ఆంధ్రదేవాలయమితి యాజకుడ్యమున తూరిలో సభ జరిగెను. అధ్యక్షులు మందల పర్తి ఉపేంద్రశర్మగారు, ప్రభాకరశాస్త్రి గారు ఆంధ్రభాషకు వాఙ్మయమునకు, చరిత్ర పరిశోధనకు, చేసిన అపారసేవను తూర్చి వివరించుచు మాట్లాడిరి.

సత్తెవీడు

వేటూరి ప్రభాకరశాస్త్రి మృతికి స్థానికోన్నత పాఠశాల ఛాత్రసమాజ, పుపాధ్యాయులు, విద్యార్థులు ఆంధ్రజాగ్వర్ధనీ సంఘ యాజకూర్యమున 1 వ తేదీన సంతాపసభ జరిపిరి పామిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి తల్లా రాజాకృష్ణశర్మగారు వేటూరి ప్రభాకరశాస్త్రి గారి స్మృతివివరించి పుపన్యసించిరి.

వివిధ పక్షాలవారు శాస్త్రిగారికొర వార్థం విదుదివిమనులు మౌనముగా నుండిరి.

బరంపురం

ప్రభాకర శాస్త్రిగారి నిర్యాణమును గూర్చిన సంతాపసభ, విశ్వసాయంత్రం యిచ్చటి ఆంధ్రులు, ఆంధ్రభాషాభివర్ధనీ సమాజంలోనూ జరిపిరి. విశ్వేశ్వర పరాశరశర్మగారి అధ్యక్షతన వహించిరి. బ్రహ్మశ్రీ కంచాన్నుల ఆదిదాసాయణశాస్త్రి గారు ప్రభాకరశాస్త్రిగారి సత్వచరితను, సారస్వత ప్రేమను, సంఘ సంస్కారప్రియత్వమునుగూర్చి విపులంగా ప్రసంగిస్తూ, ముఖ్యంగా శ్రీచరిత్రగ్రంథ సంపాదకత్వం లోని ఆయన కృషి అనూచ్యమని చెప్పిరి వేదుల కృష్ణమూర్తిశాస్త్రి గారు ప్రసంగిస్తూ ఆయనకవి, విమర్శకుడు, పండితుడు, అని, ఈ మూడుప్రజ్ఞలు ఆయనలో సమాన స్థాయిలో నున్నవని, చెప్పిరి తర్వాత అధ్యక్షులు శాస్త్రిగారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయు తీర్మానము చదువగా అందరూ ఆమోదించిరి.

గుడివాడ

కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి మృతి సానుభూతిసభ గుడివాడకళాశాల విద్యార్థి సంఘయాజకూర్యమున కళాశాల భవనమందు 1 వ తేదీన జరిగింది సంఘాధ్యక్షులు ఎలిశ్శ గోపాలరావుగారు అధ్యక్షత వహించిరి ప్రిన్సిపాలు ఎ. యిఫ్. శాస్త్రిగారు, ఇతర ఆధ్యాపకులు సభకు హాజరై కళాశాలాంధ్రోపన్యాసకులు యస్రోజా సానుభూతివాక్యములు గానం ఉపన్యసించిరి.

పొన్నూరు

ప్రభాకరశాస్త్రిగారి నిర్యాణమునుగూర్చి పొన్నూరు శ్రీ భారద్వాజరామస్వామివారి సంస్కృత కళాశాలలో డా॥ శ్రీ విశ్వేశ్వర శాస్త్రిగారి అధ్యక్షతను సంతాపసభ జరిగింది శ్రీయుత చల్లా శివయ్యశాస్త్రి (ప్రిన్సిపాల్) మూళ్ళపూడి నారాయణశాస్త్రి గార్లు పుపన్యసించారు. శ్రీ శాస్త్రిగారిని కూర్చి విద్యార్థులచేత ప్రాయబడిన పద్యములు చదివి వారికి ఆత్మశాంతిసూర్పు గాక యని భగవంతుని ప్రార్థించుచు సభను పూర్తి చేశారు. (స్వ వి.)

ఎమ్.కాం. పరీక్షాఫలితాలు

వాల్తేరు, సెప్టెంబరు 6: 1950 జూన్ నెలలో జరిగిన ఎమ్. కాం డిగ్రీ ఫైనల్ పరీక్షలో ఈ క్రిందివారు కృతార్థులయ్యారు

పెరుగు క్లాసు—516, 518, 519, 520, 521

ఫస్టు క్లాసు—517, 522

గోదావరి వీటిమట్టం

మద్రాసు, సెప్టెంబరు 7: గోదావరి వీటిమట్టం ఈ నెల 6 వ తేదీన 4.4 అడుగులుండి.

"నూనెవాడకం పెరిగింది"

(3-వ పేజీ తరువాయి)

తేలుగలదనుకొని. కాని ఆ సంఘంవారు తమ కేలా భంగపడి మా తమ కేయ తమ కమక ప్రభుత్వానికి పట్టం కట్టి నేనెలాని అనుకూలంగానుండునని

కేంద్రమంత్రి సీతారామ రెడ్డిగారు ప్రతిగింజలను గూడ పిల్లలలో పిండి నూనె తీసి క్రమంగ తరతమాలనించి పిల్లల మాత్రమె కడుపుల నేలా కిచ్చుట మంచిదని యాయనకు చక్కగా తెలియజేయు, ఆ ఆయన ఆ ఆ ఆ

కావలెను

క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక పచీత్రవార భారతి మాసపత్రికలను వారి స్వంతిభాగ్యతపై విక్రయించుటకు స్టాకిస్టులు కావలెను.

1 రాయబోటి (కడపజిల్లా)
2 కమలాపురము (")

వివరములకు
మేనేజరు.
ఆంధ్రపత్రిక, జటి మద్రాసు.

ధరలలో యింకను తగ్గింపు
భోజన పాత్రలు, రబుకులకు
1—9—1950 నుండి
ధరలు యింకను తగ్గింపబడినవి
మెరుగు గ్యారంటీ.
సెయిల్‌లెస్ ఉక్కుపాత్రలు



ప్రతి యింటికి, హోటలుకు, హాస్టలుకు, ఆస్పత్రికి, కాంటీనులకు కావలసిన సమస్త సామగ్రి సప్లయి చేయబడును
శాలాకైనవి చౌక ఆరోగ్యకరంకైనవి
చాలకాలం మన్నును

పెద్దగూడా కలపండి
రంగు
హెరాల్డు రంగులు మన్నికైనవని పై భాగంలో గోడపూతంలా అద్దరుపైనా లాగా కనుపించు పెట్టి మూత కలపనవసరము అద్దరుగుడుమూలం అనేక రంగులలో 1 పౌండు 2 పౌండు డబ్బాలలో లభించును ఆర్డరుండి కాళ్ళిస్ అండ్ ఎలాయిడ్ కం పెనీ కలకత్తా తయారైనవి.
మంచిరంగుకు
S
చిహ్నము
ప్రతిచోటను విక్రయింపబడుచున్నవి.
కర్త: మీరమంతి దగుల తెల్పిన పేనేజింగ్ ఏజెన్సీలు క్రాయిడు.
ప్యారీ అండ్ కో లిమిటెడ్
పోస్టు బాక్సు 12 మద్రాసు రోస్టు బాక్సు. 173 మ్యా రోడ్డు పోస్టు బాక్సు 205 కలకత్తా
కొలంబో లిప్టిజ్జాలు
గ్రీన్స్ కాటన్ అండ్ కో లిమిటెడ్
పోస్టు బాక్సు 31 కొలంబో

'తూర్పు పాకిస్థాన్ నుంచివచ్చిన 50 లక్షల కాందిశీకులకు స్థిర జీవన సౌకర్యాలుచూపాలి': — మోహన్‌లాల్ సక్సేనా నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: ఢిల్లీ ఒడంబడికను సఫలీకృతం చేయడానికి ఒకవంక గట్టిగా ప్రయత్నిస్తూనే రెండవవంక తూర్పు పాకిస్థాన్ నుండి వచ్చిన 50 లక్షలమంది కాందిశీకులకు ఇండియాలో స్థిరమైన జీవనసౌకర్యం ఏర్పాటు చేయడానికి భారతప్రభుత్వం కట్టుదిట్టమైన పథకం ఒకటి తయారు చెయ్యాలని మాజీ పునరుద్ధరణశాఖామంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనాగారు భారతప్రభుత్వానికి ఒక నివేదికలో సూచించారు.

ఢిల్లీ ఒడంబడిక పూర్తిగా ఫలప్రదమైన తర్వాతగాని కాందిశీకులు తూర్పుబెంగాలుకు తిరిగివెళ్లడానికి సాధ్యపడదు, అంగుచే తులోగా వారి పునరుద్ధరణకు అవసరమైన ఏర్పాట్లన్నీ ఆలోచించుకొని ఉంచుకోటం ఎందుకైనా మంచిదని సక్సేనాగారు అంటున్నారు పక్షేనాగారు ఈ నివేదికను అనధికారికంగా తయారుచేశారు. ఆయన నివేదికలోని ప్రధానాంశాలు లివి.—

"కాందిశీకుల సమస్య కేవలం పశ్చిమ బెంగాలుకు సంబంధించిందిగాని అందులో తమ కేమీ ప్రమేయం లేదని తక్కిన రాష్ట్రాలు భావిస్తున్నట్లుగా కనపడుతున్నది ఈ బాధ్యతారహిత వైఖరిని వర్జించి అన్ని రాష్ట్రాలూ ఈ సమస్యా పరిష్కారంలో సహకరించాలి కాందిశీకులకు ధర్మభిక్షాలు ఇచ్చేపద్ధతిని ప్రభుత్వం మానివెయ్యాలి ఇందువల్ల కొరమాలిన ఖర్చు ఎంతో తప్పి పోవటమేగాక, కాందిశీకులకు స్వయంశక్తి మీద బతికేటం తప్పనివరి అవుతుంది"

వివిధరాష్ట్రాలకు కాందిశీకులను ఈ విధంగా పంచాలని ఆయన సూచించారు — "అండమాన్ దీవులు 5 లక్షలు, మద్రాసు, మైసూరు, హైదరాబాదులు 8 లక్షలు, ఉత్తరప్రదేశ్ తూర్పుభాగంలో 1 లక్ష, త్రిపురా మణిపూర్ 3 లక్షలు; మధ్యప్రదేశ్ 3 లక్షలు; మధ్యభారత్ 1 లక్ష, వింధ్యప్రదేశ్ 25 నేల 22 లక్షలమందిని పశ్చిమ బెంగాలు, అస్సాం, బీహారు, ఒరిస్సాలమీద పంపకంచెయ్యాలి 5 లక్షల్ని ఉత్తరప్రదేశ్ ధరించాలి ఈ విధంగా 50 లక్షలమంది కాందిశీకులనూ దేశం మొత్తంమీద సర్దివెయ్యాలి" అనిఆయన సూచించాడు పోతే, పునరుద్ధరణశాఖకు ఉద్యోగి బృందాన్ని పేరించే విషయంలో పునరుద్ధరణ శాఖా మంత్రికి సంపూర్ణాధికారం ఇవ్వాలని తమ అభిప్రాయమని కూడా ఆయన వ్యక్తంచేశారు.

అన్నసత్రాలకు విరాళాలవసూలు

విజయవాడ, సెప్టెంబరు 8: ఛిద్రాచలంలోని అన్నసత్రముల సంస్థాధ్యక్షుడు దుగ్గిరాల నరసింహంగారు ఇట్లు ప్రకటించుచున్నారు. శ్రీ ఛిద్రాచలములోని అన్నసత్రము జరుగుటకు దాతలు విరివిగా చందాలు ఇప్పించవలసినదిగా కోరితిని కొంతమంది డొంగ రసీదులతోడబ్బు వసూలుచేసి, మాకుపంపుట లేదు గనుక కాదప్పకుపున్న రసీదులతో వచ్చే ఈ దిగువవారికి మాత్రమే విరాళము లివ్వవలెనని ఆంధ్రప్రజలకు ప్రార్థిస్తున్నాను శిష్టా జానకిరామయ్య, ప్రకాశపత్రికా శ్రీ, అమరవాది వెంకటప్పయ్య, పన్నిధానం విశ్వనాథం, శ్రీరాములు రామమూర్తి, పయిడిమర్రి లక్ష్మణశాస్త్రిగార్లు.

'క్రాస్‌వర్డ్ పజిల్స్‌ను నిషేధించాలి'

—(o)—

పూనా జర్నలిస్టుల విజ్ఞప్తి

పూనా, సెప్టెంబరు 8 బొంబాయి పత్రికలు కొన్ని నడుపుతున్న క్రాస్‌వర్డ్ పజిల్స్‌ను నిషేధించాలని పూనా పత్రికా రచయితల సంఘం నేడు బొంబాయి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ ఆచారం చాలా ప్రమాదకరమైనదనీ ముఖ్యంగా మరాఠీ పత్రికల్లోకూడా ఇది ఎక్కువవుతున్నదనీ ఆ సంఘం హెచ్చరించింది

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ ఈ అలవాటును ఖండించాలనికూడా సంఘ తీర్మానం విజ్ఞప్తి చేసింది తీర్మానానికి అనుకూలంగా 16 వోట్లు, ప్రతికూలంగా 8 వోట్లు వచ్చినవి.

ఆంధ్రలో బుడమ పంట

ధాన్యసేకరణగూర్చి సివిల్ సప్లయి కమిషనరు ప్రకటన

మదరాసు, సెప్టెం 6 ఉభయ గోదావరి జిల్లాలందు, యితర పర్కారు జిల్లాలందు సంచారం చేసివచ్చిన సివిలు సప్లయి కమిషనరు ఎన్ ఎస్ అరుణాచలంగారు అక్కడ ధాన్యసేకరణ యిదివరకున్న చురుకుగాఉరుచున్నదనికి వానలు లేవు కాని యిటీవలపడిన వాన బుడమ పంటకు లాభించినదనియు, యీ నెలలోనే కోతలు కానగల పనియు చెప్పెరి నవంబరులో బహుశా పంట కోతలు కానగలవు. చెరువులలో నీరు చాలదు కావున, చలకన పంట కోతలు కాగానే వ్యవసాయ శాఖవారి సహాయంతో రాగులు, జొన్నలు పండించ రయితులు కోరబడిరి. అన్ని ప్రాంతాలా ధాన్యసేకరణ తృప్తిగా ఉంది బియ్యం చాలని ప్రాంతాలకు గోధుమలు పంపబడినవి

కొందరు ఎక్కువ ధరలకై ధాన్యం దాచేస్తున్నారు అట్టి పనిని ఉద్యోగులు పేర్పుగా నిరోధించుచున్నారు యాజమానుకు ఎరుమతి కాకుండా, గ్రామాల మండి పట్నాలకు దొంగతనంగా రవాణాకాకుండాను నిరోధించుటకు తనిఖీద్ధ నహించబడెనని వారు తెలిపిరి

వింతమోసంచెయ్యబోయిన వ్యక్తి అరెస్టు

లోకనాథం అనువాడు మదరాసులో పైకిక్లు అద్దకు తీసుకుని అని పోరోకరింటి లోఉంచి, వారికి వస్తుసామగ్రి దర్జాగా తెస్తానని చెప్పి డబ్బుతీసుకొని పారిపోవుచు పలువురిని మోసంచేసినందుకు అరెస్టు చేయబడెను.

కూరగాయల బండిలో 112 పళ్ళ బియ్యం

కొత్వాలు బజారువద్ద కూరలబండిలో పూనమల్లినుండి 112 పళ్ళ బియ్యం దాచి తెచ్చిన బండివానిని పోలీసువారు అరెస్టు చేసిరి

'బర్మా ఏ రాజ్యకూటమిలోనూ చేరక నిష్పక్షపాతవిధానాన్నే అనుసరిస్తుంది'

కొరియా సమితి చర్యను బలపరుస్తూ రంగూన్ పార్లమెంటు తీర్మానం: ప్రధాని వివరణ

రంగూన్, సెప్టెంబరు 8. కొరియాలో విశ్వం జ్యసమితి తీసుకున్న చర్యను బలపరుస్తూ బర్మా పార్లమెంటు ఈవేళ ఒక తీర్మానం చేసింది యూటున్‌మియింట్ (హెడ్ సంస్థానాలు) అనే ఒక్కప్రభ్యుడు తప్ప తక్కిన అందరూ తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు. ప్రధాన మంత్రి థాకిన్ నూ బర్మా ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ, బర్మా ఒంటిగా నిలిచే పరదేశ దురాక్రమణను ఎదుర్కోలేదనీ, బర్మా విశ్వరాజ్యసమితిలో చేరిందికూడా ఆత్మరక్షణకోసమేనని, ప్రపంచంలోని ప్రతి కూలపక్షాల్లో జోక్యాల్లోనూ చేరకుండా నిష్పక్షపాతమైన విధానాన్ని అవలంబించడమే తమ ఆశయమని అన్నాడు.

విశ్వరాజ్యసమితిలో చైనా కమ్యూనిస్టు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఇవ్వటం తమకు సమ్మతి మేనని కూడా ఆయన స్పష్టపరిచాడు

యు. పి. లో విద్యార్థుల స్వయం సహాయోద్యమం

—o—

బెరేలీ, సెప్టెంబరు 8. ఉత్తర ప్రదేశ్‌లో 40 నేల పైగా విద్యార్థులు స్వయం సహాయోద్యమము ననుసరించి గత ఎండకాలములో ఉద్యోగములకై అన్వేషించిరని యు పి విద్యార్థి కాంగ్రెసు పేకటించిన లెక్కలవల్ల తెలియుచున్నది. విద్యాభ్యాసమువిరతమైన ఖర్చులోకూడుకొన్న దగుటచేత 25 నేలమంది విద్యార్థులు రోజులో కొంతకాలము పని చేయుట పనులను, లేదా రోజంతియు పని చేయుట పనులను పంపాదించి తమ విద్యను పూర్తిచేయ ప్రయత్నించిరని విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పెను ఎండకాలములో సైనను యజమానులకు, విద్యార్థులకు కొన్ని ఉద్యోగములను ప్రత్యేకించవలెనని, ఇట్లు చేసిన యెడల బీద విద్యార్థులు లాభపడెదరని విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు సూచించెను.

మొదటి ట్రామ్ నిర్మించిన రష్యన్ జన్మదినోత్సవం

లండన్, సెప్టెంబరు 8 70 ఏండ్లక్రింద ఎలెక్ట్రిక్ ట్రామును కనిపెట్టి, మొదటి ట్రామును నిర్మించిన రష్యన్ సైన్సిషియను సిరోట్స్కీ జన్మదినోత్సవములు యిప్పుడు రష్యాలో జరుగుచున్నవని రష్యా రేడియో ప్రకటించెను.

సమితి సర్వసభ్య సమావేశానికి రష్యా ప్రతినిధివర్గం

మాస్కో, సెప్టెంబరు 8: సెప్టెంబరు 19 తేదీన జరుగు విశ్వరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి రష్యా రాయబారవర్గ నాయకుడుగా విశ్వ సోవియట్ విదేశాంగమంత్రి సంకల్పించుచున్నాడు ఈవిషయమును నేడు అమెరికా రాయబారవర్గ అధికారులు చెల్లడించుచు విన్‌స్కీకి అమెరికా విజ్ఞాపన అనగా ప్రయాణానుమతిపత్రమునకై తమకు దరఖాస్తు వచ్చినదని చెప్పిరి.

మద్రాసు మిల్లు కార్మికుల సానుభూతి సమ్మె

మదరాసు, సెప్టెంబరు 8: బొంబాయి నేతపనివారి సమ్మెయెడల సానుభూతి తెలుపుటకు నేడు మదరాసు మిల్లులలో ఉదయం పనికిరావలసిన 9000 మంది పనివారిలో సగంమంది మాత్రమే సమ్మెకట్టిరి. ఎట్టి అల్లరిలేక పని జరుగుచున్నది

ఉద్యోగ వార్తలు

చెన్నపట్నం, సెప్టెంబరు 8: శ్రీ వి సుబ్బరాయన్ గారు ఇండియన్ పోలీసు ఉద్యోగములోనికి గడువుకాలానికి ముందుగానే అతనికిలు సెలవులు అయిపోయిన తరువాత ఉద్యోగంనుండి విరమించుటకు భారత మహానియన్ అన్యతుడు అనుమతి నొసగియున్నాడు.

అమెరికన్ల ఆక్రమణనుండి బయటపడాలని జపాన్ ప్రజల తహతహ

మెక్ ఆర్థర్ పరిపాలన "గుడ్డిలో మెల్ల"

అనిప్రజలలో అధిక సంఖ్యాకుల భావం

టోకియో, సెప్టెంబరు 6 అమెరికన్ ఆక్రమణాధికారుల పరిపాలనలో జపాను ప్రాణం కడబట్టిపోయింది ఆక్రమణ ఎప్పుడు అంతమౌతుందా అని జపానుప్రజలు క్షణాలు లెక్కపెడుతూ కూర్చుంటున్నారు అయితే ఆక్రమణాధికారుల చేతిలను విమర్శించటం ఘోరమైన నేరం అని జనరల్ మెకార్థర్ కాసించి ఉండడంచేత ఎప్పుడూ కూడా ఈ విషయంగురించి పెదా పల్లెత్తుమాట కూడా అనడానికి సాహసించరు అనకోలనివని నాలుగూ లోపల్లోపలే అనుకుంటారుగాని! అయితే దీన్నిబట్టి జపానీయులకు, అమెరికన్లకు మధ్య పర్వగడ్డికేస్తే భిన్నమౌతుందని అనుకోరాదు. వ్యక్తిగతంగా అమెరికన్లంటే ప్రతి జపానీయుడికీ మనస్సులో ఏదోమూల నిజమైన అనురాగమూ, గౌరవమూ వద్దనుకుంటూనే ఏర్పడిపోయినై

అమెరికా ఆక్రమణకు ప్రాతికూల్యం

జపాను రాజకీయ పేత్తల్ని గాని, వ్యాపార పేత్తల్ని గాని, పత్రికా రచయితల్ని గాని ఎవ్వర్ని కదిలించినా, అమెరికా ఆక్రమణ అంటే ఒకవిధమైన కృతజ్ఞత, దానితోపాటు పరమమైన ఆప్యాయతకూడా కనపడుతూంటుంది "ఏమాటకామాటే చెప్పాలి అమెరికన్లను మేమేమీ అనటంలేదు. వాళ్లు స్నేహపాత్రులే. కాని ఈ ఆక్రమణ ఉండే, ఇది నిజంగా ప్రాణాల్ని తీసేస్తుంది. మా ప్రాణానికి మొప్పంలాకుండా ఇక్కణ్ణుంచి వాళ్లు ఎంత త్వరలో దయచేస్తే అంత మంచిది" అంటాయి.

ఇక జపానులోని అమెరికన్లమాట ఏమిటి అంటే "వాళ్లకేం, వాళ్ళ పని హాయిగా నిశ్చింతంగా ఉంది. అంతర్జాతీయ పరిస్థితి చేటపడి రష్యా అమెరికాల సంబంధాలు ఆటో ఇటో తేలిపోయేవరకూ జపానులోంచి వాళ్లు కీకం ఎత్తరు. అదీగాక జపానులాంటి పాడుపైన జాతిని స్వారీచెయ్యడం మొదలు పెట్టిన తర్వాత ఒక పట్టాన వదిలిపెట్టడానికి బుద్ధిపెయ్యరు అయితే కొరియాలోని అమెరికన్ సైనికులమాట వానికి విరుద్ధంగా ఉంది వాళ్లు స్వదేశంమీద తెంగ పెట్టుకొని ఇళ్లకు ఎప్పుడు వెళ్లిపోతామా అని తహతహలాడిపోతున్నారు కాని తమదేశములోని జపానుమాత్రం (అంటే అమెరికన్ సైనికులు) ఈ విధంగా స్వదేశంమీద తెంగ పెటుకొని దిగులపడక పోవటం ఒక విధంగా పంతోషకారణమే అయినా అట్టే మెర్పు తగ్గడి కాదనేభావం జపానీయులకు రూఢి అయిపోయింది. అమెరికన్ల దయాదాక్షిణ్యాల ధర్మమూ అనీ, స్వయంకృషి స్వశక్తి సామర్థ్యాల మూలాన్నీ జపాను యుద్ధములో పంధించిన నష్టంనుంచి క్రమంగా కోలుకొని ఇతర్ల ఆసరాలేకుండా తమకాళ్ల మీద తాము నిలబడగల స్థితికి వచ్చింది ఇప్పుడు దేశానికి శాంతి ఒడంబడిక చేసుకొని స్వతంత్రంగా బతికడానికి తగిన స్వాస్థ్యం చిక్కిందని జపానీయుల నమ్మకం

అమెరికన్లు ఇంతలో జపాన్ వదలిపోరు

కాని వాళ్లనమ్మకం ఎలాఉన్నా అమెరికన్లు ఇంతలో దేశాన్ని విడిచిపోతారనేదికల్ల. ఎందుచేతనంటే నిజంగా చూస్తే జపాను స్థితిగతులతో గాని, శాంతి ఒడంబడికతో గాని ఆక్రమణకు సంబంధం లేదు. రష్యా అమెరికాల బలాబలాలు తేలేవరకూ, లేదా వాటి సంబంధాలు తిన్న బడేవరకూ ఆక్రమణ సాగించక తప్పదని అమెరికన్ల అభిప్రాయం. పోతే అమెరికా రష్యాల మధ్య వచ్చిన ఈ మనస్పర్థల్లో జపాను హృదయపూర్వకంగా ఎవరిపక్షం వహించగోరుతున్నది అంటే, అమెరికా పక్షమే అని నిస్సంశయంగా చెప్పవచ్చును. దూరప్రాచ్యంలో జరుగుతున్న సంఘర్షణలో అమెరికా పక్షం పట్టడానికి జపాను ఉద్యుక్తమైయున్నది; అమెరికా పక్షాన ఉంటే, ఎప్పటికైనా లాభిస్తుందేగాని నష్టం ఉండదనే భావం జపానీయులకు బాగా కలిగింది.

కాని అమెరికన్లంటే ఇతరత్రా ఇంత సుముఖంగా ఇన్నప్పటికీ ఆక్రమణ విషయం దగ్గరమాత్రం జపానీయులు వారిని హర్షించలేకపోతున్నారు. ఆక్రమణ అంటే యీ అనన్యాయం సంగ్రులు దగ్గర్నుంచీ మాదూలు కార్మికులదాకా వ్యాపించిపోయినది.

యోషిడా మంత్రివర్గంలోని ఒక ప్రముఖ మంత్రి ప్రభుత్వ విధానంలో ఉన్న లోటుపాట్లను గురించి కదల చెయ్యగా ఆయన చాలా నిస్పృహగా మొహంపెట్టి "ఏం చెయ్యమంటావు! పరాధీనపుబతుకు బ్రతుకుతున్నామన్న సంగతి కాస్త జ్ఞాపకం పెట్టుకో" అన్నాడు.

అయితే ఆక్రమణవల్ల జపానుకు కూడా కొన్ని విధాల లాభం కలగకపోలేదు ఒక విధంగా గడచిన 5 ఏళ్ళబట్టీ యీ ఆక్రమణే జపానుకు అక్కడ అన్ని వ్యాపారాలకన్నా, పరిశ్రమలకన్నా లాభకరమైన వ్యాపారంగా పరిణమించింది. దీనివల్లనాన్ని అమెరికా పక్షంనుంచి జపానుకు ఇంతవరకు 170 కోట్ల డాలర్ల ప్రత్యక్ష సహాయం లభించింది అంటే గాక జపానులో అమెరికన్లు మన్నుపెట్టే డబ్బుకూడా దాదాపు లోకల్‌గా తీసుకోవలసి ఉంటుంది కాని జపాను ఆర్థికవ్యవస్థ దెబ్బతినకుండా నిలబడాలి అంటే, అది స్వకృషివల్లే జరగాలి గాని పైవారి సహాయంవల్ల కాదు.

మెకార్థర్ పరిపాలన "గుడ్డిలో మెల్ల"

మెకార్థర్ పరిపాలనను చాలామంది జపానీయులు గుడ్డిలో మెల్లగా బాగానే ఉందని హర్షిస్తున్నారు. కాని మెకార్థర్ ప్రకటించిన ప్రజాస్వామ్యపు మార్పులు మరీ తీవ్రమైనవిగా వీరి కళ్ళకు కనిపిస్తున్నవి ఈ మార్పులన్నీ కాస్త మెల్లగా చేసుకునే పోతుండేదని పలువురభిప్రాయం ఈ రీతిగా అమెరికన్ ఆక్రమణలో జపాను స్వరూపం పూర్తిగా మారిపోయింది యుద్ధంవల్ల కలిగిన నివాళి విధ్వంసాల చిహ్నాలు ఇప్పుడు మామూత్రంగానైనా కన్పించటంలేదు క్షేమంలో ప్రధాన నగరాలన్నీ క్రమంగా అమెరికన్ పట్టణాల వలనూ బాలో రూపు రేఖలు దిద్దుకుంటున్నవి ఎక్కడ బడితే అక్కడ నిశాక్రీడా మందిరాలు, "రం" కోలా కోలా "చూయింగ్ గమ్" దుకాణాలు ప్రత్యక్షమౌతున్నయ్ అమెరికా నుంచి ఆధునిక అమెరికన్ జాగరికత అంతా అన్ని పార్శ్వాలా ఇక్కడకు దిగుమతి అయిందని చెప్పుచున్నవడుములనిరిచి విప్రలేగుతూ తిరిగే పూర్వపు జపానీయ సైనికులస్థానే ఇప్పుడు అమెరికన్ సైనికులు, ఆస్ట్రేలియన్ సైనికులు కనిపిస్తారు. రాజకీయానికి, రాజప్రాపాదానికి ప్రాధాన్యంపోయి మెకార్థర్‌కూ, మెకార్థర్ కార్యాలయానికి ప్రాధాన్యం వచ్చింది టోకియో, టోకోహామ లాంటి నగరాల్లో అమెరికన్ ఆక్రమణాధికారులు ప్రత్యేకంగా తమ సైనికులకోసమని హోటళ్లూ, వినోదమందిరాలూ ఏర్పాటు చేశారు ఆక్రమణ అంటే జపానీయులకు కలిగిన విసుగు, అసహ్యం అగమ్యగోచరమైన వాళ్ల ముఖ కవళికలోమాత్రం మనం కనిపట్టలేము. ఆసియాను ఉద్ధరిందడానికే తాము పుట్టామన్న విశువు, అహంభావం జపానీయులలో ఇప్పుడు ఈ ఆక్రమణవల్ల చప్పగా అణిగిపోయింది.

విద్యాసాంస్కృతిక వ్యవస్థలమీద ఆక్రమణ యొక్క ప్రభావం బలంగా పడింది. అయితే అమెరికన్ పంథామే తాము ఎంతవరకు అనుగమించాలి, ఎంతవరకు అనుగమిస్తే మంచిది అన్న విషయాన్ని జపానీయులు లింకాలెముల్చుకో తేకపోతున్నారు విద్యాసంస్థలకులూ, అంతకన్నా ఎక్కువగా యువకులూ కాలేజీలకు, విద్యాసంస్థలకు ఊరికే ఎగబడుతున్నారు

అయితే ఇటీవలి జపానీయ పౌరస్వాతంత్రాలూ, స్త్రీ పురుష సంబంధాలకూ చెరి ప్రాధాన్యం ఇవ్వబడుతున్నదనీ, అలాగే రాజకీయ రంగంలో కమ్యూనిజం కూడా తలెత్తిందనీ, ఇవి అటే శుభసూచనలు కావనీ ఒక జపానీయ ప్రొఫెసరు వాపోతూ అన్నాడు.

విద్య ఇంత విశృంఖలంగా ఉండటం బాల్యదశలో ఉన్న జపానుకు మంచిది కాదని ఆ ప్రొఫెసరు అభిప్రాయం ఈ మధ్య అమెరికానుంచి ఒక ప్రఖ్యాత పత్రికా మణి టోకియోకు వచ్చి ప్రియుణ్ణి ఎలా ముద్దు పెట్టుకోవాలో, ఆ ముద్దు పెటుకోటంలో ఏం ఒయ్యారాలూ, ఏం ఒడుపులూ ఒలికిందరక్కుచూ చూపటానికి ఒక బహిరంగ ప్రదర్శనం ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనంగురించి మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా, ఆ ప్రొఫెసరు "బాగా" (అంటే చెరిసంగాయిలు, జపానుభాషలో ఇంతకన్నా నీచమైన తిట్టులేదు) అని అరిచాడు.

స్త్రీలపై ప్రజాస్వామికవిధాన ప్రాబల్యం

మెకార్థర్ పెట్టిన ప్రజాస్వామీకరణ విధానంయొక్క ప్రభావం మగవాళ్లలోకన్న ఆడవాళ్ళలో ఎక్కువగా కనపడుతుంది. ఆడవాళ్లు పూర్వపుదుస్తులు వర్జించేసి పాశ్చాత్యదుస్తులు వేయటం మొదలు పెట్టారు. ఏ ఆడదాని ఒంటిమీదా పూజా పురస్కారాలప్పుడు తప్ప కిమోనో కనిపించదు విదేశీయులతో వేట్టాపటాలు పట్టి తక్కువగా తాగుతూ తిరగటం ఇప్పటి స్త్రీలకళ్ళకు అసభ్యంగా కన్పించటం మానేసింది స్త్రీలకిప్పుడు వోటింగుహక్కు, పార్లమెంటులో సభ్యత్వం లభించింది. చిరకాల దాస్యం నుంచి ఒక్కసారిగా స్వాతంత్ర్యంలోకి వచ్చేసరికి స్త్రీలకు మతిపోయినట్టయిందని ధాందసులైన మగవాళ్లు అంటున్నారు.

జపాను పతనంగురించీ, ఆక్రమణగురించీ ఒక వృద్ధ రాజకీయ నేత్త వాపోతూ ఇలా అన్నాడు: గతయుద్ధంలో జపాను ఓడిపోవటం ఒకవిధంగా మా మంచికే అయిందని ఒప్పుకుంటాను జపాను రాజధాన్నిని అణగార్చి కళ్లుకిందికి దిగేలాను చెయ్యడానికి ఈ పరాజయం పనికివచ్చింది ఉన్నతి గిరికిఖరాల నుంచి అమాంతం అధమాన అఖాతంలోకి జపాను పడిపోయింది ఈ పరాభవం జపానుకు కొంతవరకు హితకారిఅయినా అదే పనిగా తెగేవరకూ విగిందటం మంచిదికాదు"

ఈ యేటి ఉత్తమ చిత్రం
జీవితం
AVM
నిర్మాణము

యూనియన్ స్వయం సంపూర్ణమైన బియ్యం మరనేడు





కళాశాల విద్యార్థులు టెన్నీసుఆటను ప్రేమింతురు

వీరందరు ప్రేమించునది
పార్లేవారి
పెప్పర్‌మెంట్లు
మరియు
టోఫీలు
షుగోసుతో తయారయినది.

మనోహరమైన జి. సౌదామిని సుందరమైన తన చర్మమును రక్షించుటకు లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఎన్నుకొనుటకు కారణములు ఇవే

కేరళ సబ్బుయొక్క శ్రేష్ఠమైన మరుగు మీ దర్మములోనికి, లోతుగా యినికి శుభ్రపరచి, చర్మమునకు అధిక మృదుత్వమును కలుగచేయును. వీటి యొక్క రేతయైన, పరిశుద్ధతైలములు, సహజపరిమళములను, క్రీమ హారగుణమును, చర్మపు క్రింది భాగమునకు లోతుగాకూడ కొనిపోయి బాగుగ పని చేయును అయినను దన్నిళ్లలో కేరళ సబ్బుపరుగునకు తుణమాత్రములో కడిగి వేసికొనవచ్చును. కేరళసబ్బుయొక్క శుద్ధమైన పరిమళము స్నానమైనతరువాత గంటలకొలది ఎరచును.

కేరళసబ్బు
శ్రీ పరిశుద్ధ సైనుమతో తయారైనది
కేరళ సబ్బుపోని చేసమాత్రమే చర్మ గతి చేరుగను క్రీమిపౌడరును గను తంగుంచేత వేసవిలో శరీరమునకు పౌష్యము, రక్షణ ఇచ్చును



కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్
కాలికట్.
పారిశ్రామిక వాణిజ్యశాఖ
మద్రాసు ప్రభుత్వము
SISTA'S LS Telugu

కాంతరిడైట్
తలనూనె
ప్రశస్తమైన హెయిర్ టాయిలెట్
హెయిర్‌టానిక్

బిట్టరల. జుట్టు పన్నవడుట అశాంతంలో పెరయుట మున్నగు పెంద్రుకల యొక్కయు తలవర్మంయొక్కయు జబ్బులన్నిటిని పోగొట్టును

బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూర్
ఎ. బేయర్ గాండర్ అండ్ కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు

ఒక శాస్త్రీయమైన
ఔషధ రాజము
అన్ని విధముల నరముల
బలహీనతకు, మెదడు
బలహీనతకు.
• అదియే పెరమసాన్
90 టాబ్లెట్ల సీసా 1 కి 5-4-0 మాత్రమే
వ్రవేశపెట్టిందన అన్ని మందుల షాపులలోను స్టోర్సులలోను దొరకును
మీరు వైద్యుడు అడిగింది ఎక్కువగా ప్రాయవచ్చు.
అమెరికన్ ప్రొడక్ట్స్ కో
లిమిటెడ్.
43 పోస్టు పెట్టి బొంబాయి.

Edited Printed & Published by
S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras

చెన్నరాష్ట్రంలో ఆహారస్థితి

అసెంబ్లీలో ప్రశ్నల పరంపర

చెన్నపట్నం, సెప్టెంబరు 6. చెన్నరాష్ట్రంలో ఆహార పరిస్థితి బాగుపడుతున్నదని ఆహార మంత్రి శ్రీ వి. విక్టోరియాగారు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరముల సమయమున తెలిపిరి.

హమీద్ ఖాన్ గారు – భారతప్రభుత్వం పంపవలసిన పరుపులో ఎంత పంపినది ?

స.– సమాధాన మిచ్చుటకు వ్యవధికావలెను కొంతసరుకు వచ్చినది కొంత రవాణాలో ఉన్నది పరిశీలించి చెప్పవలసి ఉన్నది.

పలాంగారు :– బర్మా, సింహళాలనుంచి చెన్నరాష్ట్ర ప్రభుత్వమే తెప్పించు కొనరాదా ?

స.– అట్లు వీలులేదు.

బేగం అమీరుద్దీన్ – శత్రుత్వానికి పరియైన గిడ్డంగులు లేనందున లక్షటన్నుల ధాన్యము ధ్వంసమై పోయినదిగదా ? ఏమి చేయుచున్నారు ?

స – అందుకే గిడ్డంగులను నిర్మించు కార్యక్రమమును ప్రభుత్వంవారు కొనసాగించుచున్నారు.

హనోయా :– ఈజిప్టునుంచి వచ్చే బియ్యంలో మనశేమెలా ఉన్నదా ?

స :– మన ప్రేరణపైనపే కేంద్ర ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినారు. తప్పక మనభాగం అందు ఉండెగలదు.

ప్ర :– మొత్తంమీద పరిస్థితి ఎట్లున్నది ?

స.– సంతృప్తికరముగా ఉన్నది

ప్ర – అధికాగలు దుస్థితికి కారకమైన చర్యగైకొందురా ?

స :– తప్పక చర్యతీసుకొనగలము

పలాంగారు.– రాష్ట్రంలో వాణిజ్య పంటలు తెరిగిపోయినందువల్ల ఈ యిక్కట్టు వచ్చినదిగదా ? దానిని నిరోధించుటకు ఏమి చేసినారు ?

స.–ప్రభుత్వంవారు అప్రమత్తులయ్యి పరిపాలించుచున్నారు.

రజాఖాన్ గారు.– రాష్ట్రంలో పరిస్థితి క్లిష్టమైనదని ఉన్నదని ప్రధాని తెలిపినారా ?

స.– తెలిపియే ఉన్నారు

హమీద్ ఖాన్ గారు.– రవాణా సులభమగుటకు జిల్లా ప్రాంతములుగా విభజించి పాలించెదరా ?

స.– ఈ క్లిష్టస్థితి తప్పినప్పుడు.

హైదాన్ గారు.– మళ్లీ పది ఔన్సుల బియ్యం ఎప్పుడు లభించునో చెప్పగలరా ?

స.– ముందు 8 ఔన్సులైనా ఇవ్వనలిగితే పది ఔన్సుల సంగతి తర్వాత (నవ్వు).

శ్రీ లింగరాజు.– భద్రావలం ఏజెన్సీలో ఆహారదుస్థితి ఉన్నదని తెలియునా ?

స.– గౌరవసభ్యునివల్ల తెలిసినది తగుచర్య తీసుకొని, తక్షణ్యార ఆ జిల్లాలో ఉంచే మిగతాచోట్లనుంచి రవాణాచేస్తాము

కన్నియప్పన్ (తమిళంలో)– పట్టణంలో ఇచ్చినట్లు గ్రామాల్లో ఇస్తున్నారా ?

స.– ఉన్నంతవరకు ఇవ్వటానికి యత్నిస్తున్నారు.

ప్ర – ఈ మధ్యన బాగపూరునుంచి వచ్చినది బాగుండలేదని తెలియునా ?

స.– ఆ సంగతి మన దేశెంటుకు వ్రాసి తగుచర్య గైకొనవట్లు చూడగలము.

తెన్నేటి విశ్వనాథం గారు.– విశాఖ జిల్లాలో రేషను సరిగా పుట్టడం లేదని తెలియునా ? అందుకు రోమి చేసెదరు?

స.– విశాఖజిల్లా కష్టమైన జిల్లా. గౌరవ సభ్యులు వారు తెలిపినతర్వాత కలెక్టరుకు, బోర్డుకు తగుచర్య గైకొనవలెనని తెలిపినాను.

ఒంగోలు పశువుల ఎగుమతి

ఒంగోలునుంచి పశువుల ఎగుమతికి చెన్నరాష్ట్రప్రభుత్వం కారకముగాదని, భారతప్రభుత్వమేనని మద్రాసు వ్యవసాయమంత్రి ఎం. పి. పెట్టిగారు చెన్నలగంటి రాఘవయ్యగారిప్రశ్నకు సమాధానముగా అసెంబ్లీలో తెలిపిరి

మంత్రిగారు తమ సమాధానము దిట్టుగా చెప్పిరి –

"ఫిలిప్పీన్సు దీవుల కొనుగుతిచేయు ప్రతిపాదన తమ ప్రభుత్వముతో లేదు 880 ఒంగోలు పశువులతో సహితము మొత్తం 690 పశువులను ఫిలిప్పీనులకు ఎగుమతి చేయుటకు భారతప్రభుత్వము అంగీకరించినారు. వ్యవహారం ఖరారుగా లేదు గనుక రుదుకు ఎన్ని పశువులు ఎగుమతి అగునో తెలియదు. రెండో ప్రపంచ యుద్ధం గ్రామ కారణంగా పశుగణం ఆ దేశమందు నాశనమైనందున పశువులను సరఫరాచేయుటకు భారతప్రభుత్వం అంగీకరించింది. పరిశీలనకు, పశుగణాభివృద్ధికి ఈ పశుగణము ఉపయోగించబడును."

శ్రీ రాఘవయ్య – ఇక్కడే పశుగణము తక్కువగా ఉన్నప్పుడు ఇంకొకచోటికి ఎగుమతి చేయుటం తనకుమాలిపనిధర్మం మొదలు చెడ్డ పేరం వంటిది గాదా ?

స.– దీనికి భారతప్రభుత్వమే కారణం కేవలంగోట పశుగణాభివృద్ధికే ఇది తోడ్పడెను. ఇతర మార్కెట్లను చెడగొట్టుకొనుట మంచిదిగాదు.

ప్ర.– జిల్లాకొక ఆలోచన ప్రభుత్వం సప్లయి చెయ్యలేనపుడు ఉన్నవాటిని ఎగుమతి చేసుకొనుట ఏమిధర్మం ?

స.– జిల్లాకొకటి సప్లయిచేయబడుచున్నది.

తదితర విషయాలపై ప్రశ్నోత్తరాలు

చెన్నపట్నం, సెప్టెంబరు 6 కమతం మణ్యంగంగారి ప్రశ్నకు సమాధానముగా ప్రాథమిక సూత్రములకు అనుకూలముగా ప్రమోతిలోఉన్న లేబరు లేడీలేబర్లకు సెలవు ఇవ్వబడుచున్నదని కార్మికమంత్రి అసెంబ్లీలో తెలిపిరి.

చెన్నరాష్ట్రంలో కమిషనర్లు

చెన్నరాష్ట్రంలోఉన్న 94 మంది కమిషనర్లలో ఒక్కరు హరిజనులని కమతం మణ్యంగంగారికి స్థానికశాఖా మాత్యులు కల్లూరి చంద్రమౌళిగారు తెలిపిరి

ఉపప్రశ్నలకు సమాధానముగా ఈ సర్వీసు ఇంకా రాష్ట్రీయం చేసులేదనియు, ప్రత్యక్షముగా వీరి నియామకం జరుగదనియు డిపార్టుమెంటువారు నియామకం ఏర్పాట్లు చేయుగురనియు, బంట్రోతు ఉద్యోగాలకు పనికివచ్చేవారు కమిషనర్లుగా పనికిరారనియు మంత్రిగారు తెలిపిరి

సంబాగోధుమ

సంబాగోధుమ పల్లపుభూముల్లో పైరు గాదనియు, హామర్లకోటలో పరిశోధన జరుగుచున్నదనియు ఫలితములు తెలియలేదనియు నాగప్పగారి ప్రశ్నకు వ్యవసాయ మంత్రి సమాధానము చెప్పిరి

మద్యనిషేధం

మద్యనిషేధ శాసనబంధనలు మార్చబడుచున్నవనియు, మద్యనిషేధము బాగుగా పని చేయుటకు, జయప్రదమగుటకు అని ఉద్దేశించబడినవనియు, నేరస్థులను విపరీతంగా దండించుటకే శాసనసవరణ ఉద్దేశింపబడినదనియు మద్యనిషేధమంత్రి నీలం సంజీవరెడ్డిగారు మనేశర్ ప్రశ్నకు సమాధానముగా తెలిపిరి.

పి. నరేశన్ గారు. మద్యనిషేధ సంఘాధ్యక్షుడే త్రాగుబోతుఅని హైకోర్టువారు ఇచ్చిన తీర్పును గమనించినారా ?

స : మంచివారిని కమిటీలలో వేసినాము. కాదని తెలిసినపుడు తీసివేసినాము మన జారుసంగతి ప్రత్యేకంగా తెలియదు.

శ్రీ కాళేశ్వరరావుగారు పారాయి పట్టుకున్న ఉద్యోగులే తప్పత్రాగి తిండాలాం త్రొక్కుచున్నారని తెలియునా ?

స. మా ఉద్యోగులంతా చిత్తశుద్ధి గలవారని నా ఆశయం

తోళ్ళు బాగుచేసే చెక్క

తోళ్లు బాగుచేసేచెక్క రాయలసీమలో పెంచుటకు తగిన వాతావరణము లేదని తాము నమ్మకొనుచున్నామని మంత్రి సంజీవరెడ్డిగారు బాగప్పగారికి చెప్పిరి

కమ్యూనిస్టు అల్లర్లు

1950 మార్చినుంచి 1950 జూన్‌వరకు ఆంధ్రజిల్లాలలో కమ్యూనిస్టులవల్ల ఎన్నిసంఘటనలు జరిగినవో చెప్పుటకు అందుకు పశ్చిమకు తగిన ప్రయోజనం ఉండదని లేకాఖామంత్రి ఇస్మయిల్ (కానిపాడ)గారికి తెలిపిరి.

టోలుగేట్ల పరిహారం

టోలుగేట్లవల్ల స్థానికసంస్థలకు ఇచ్చే పరిహారముపట్ల బనియావలె అర్థికమంత్రి వ్యవహరించక ఉదారంగా ఉండరాదాఅని నరేశన్ గారు అడుగగా బనియావలె వర్తించుటకై తనశాఖకు ఇవ్వబడినదని ఖజానామంత్రి గోపాలరెడ్డిగారు తెలిపిరి.

జైళ్లలో ఖైదీలు

జైళ్లలో శిక్షపడినవారి సంఖ్య 18,742 బోరర్లు స్కూలులో 883, విచారణలో ఉన్నవారు 2,625 సివిల్ ఖైదీలు 86 గురు, డెటినియూలు 400 మంది ఉన్నారని జైళ్ల మంత్రి మాధవమీనన్ గారు ఇస్మయిల్ (కానిపాడ)గారికి సమాధానముగా తెలిపిరి మార్చిలో పదిమంది, ఏప్రిల్‌లో పదిమంది, మేలో 11 మంది జూన్‌లో 8 గురు మొత్తం 89 మంది మరణించిరనిరి

పలాంగారు : ఇందుకు భగవంతు డెన్నింటికి కారణం? ప్రభుత్వమెన్నింటికి (నవ్వు)

స. అన్నిట్లకూ వ్యాధియేకారణం.

వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్లు

ప్రతిగ్రామం ఇన్నిపొర్లు వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరు చూడాలని విధినిషేధము లేదనియు, అతిను దివకృత్యములను వ్రాయుచుండునవనియు, నెలలో 20 రోజులు పర్యటించుననియు, చిన్నతాలూకాలో మేస్త్రీలు పెద్దతాలూకాలో 15 మందివరకు ఆయా తాలూకాల అవసరములబట్టి ఉండెదరనియు వ్యవసాయమంత్రి కమతం మణ్యంగారి ప్రశ్నకు సమాధానముగా తెలిపిరి.

ఆహార సలహాసంఘం

రాష్ట్రీయ ఆహారసలహాసంఘం ఆరుసార్లు సమావేశమైనదనియు, వారి సలహాలను వీలైనంతవరకు ప్రభుత్వం పాటించుచుండాలనియు, ఎంతవరకు వాటిని పాటించినారో తెలుపుటకు పశ్చిమకు వల్ల ప్రయోజనము లేదనియు ఆహారమంత్రి లచ్చన్నగారి పేరిట ప్రశ్నకు సమాధానమిచ్చిరి లచ్చన్నగారు స్థానంలో లేనందున రామస్వామిగారిప్రశ్నకు తెలిపిరి.

ప్ర : జిల్లాలో రవాణాసందర్భమున చేసిన నూడుసైనా పాటించినారా ?

స. ఆ సూచన ఆలోచనలో ఉన్నది

ప్రభుత్వ బుణములు

మద్రాసు ప్రభుత్వం అడిగిన ఆగుంట్ల బుణము మా కేంద్రప్రభుత్వం అంగీకరించలేదనియు, ఆయవ్యయముల పరిశీలించ వీలు లేనందున వారు ఇవ్వలేక పోయిరనియు అర్థికమంత్రి ఇస్మయిల్ (కానిపాడు) గారి ప్రశ్నకు సమాధానముగా అర్థికమంత్రి తెలిపిరి. ఉపప్రశ్నలకు ఎట్లనో ఖర్చులు తగ్గించుటాని పొదుపు చేయుచున్నారనియు, ఇంద్రజాలమువల్ల కాదనియు మంత్రిగారు చెప్పిరి.

ఋణపరిశీలన సంఘములు

1948 నుంచీ ఋణపరిశీలన సంఘములు పని చేయుటలేదనియు, 92 అదివరలో స్థాపించబడెనియు, అవి ఇప్పుడు లేనందున అందు ఎందరు హరిజనులు ఉన్నారని ఇప్పుడు విచారించి ప్రయోజనము లేదనియు వ్యవసాయమంత్రి పెట్టిగారు కమతం మణ్యంగంగారి ప్రశ్నకు సమాధాన మిచ్చిరి ఋణనివారణచట్టం ఒక్కటే చాలునని మంత్రిగారు మరోప్రశ్నకు తెలిపిరి.

ఇండియాకు 60 వేల టన్నుల ఈజిప్టు బియ్యం దిగుమతి

బొగ్గు ఎగుమతిచేసి తూ. పాకిస్థాన్‌నుంచి 65 వేల టన్నులబియ్యంతెప్పించడానికి కేంద్రప్రభుత్వయేర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: ఈజిప్టునుండి 60 వేల టన్నుల బియ్యం దిగుమతి చేయడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది. ఇందుకు అవసరమైన యేర్పాట్లన్నీ పూర్తి అయినవి. బియ్యం దిగుమతి విషయమై ఇటలీ ప్రభుత్వముతో జరిపిన రాయబారాలు ఫలించలేదు.

బొగ్గును, తదితర ముడిపదార్థాలను తమకు ఎగుమతిచేసే పక్షంలో ప్రత్యామ్నాయంగా 65 వేల టన్నుల బియ్యం పంపుతామని తూ. పాకిస్థాన్ ప్రభుత్వం చెప్పినట్లు తెలియవచ్చింది భారతప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తున్నది.

విశాఖజిల్లా బోర్డుల ఎన్నికలు

అసెంబ్లీలో చంద్రమౌళి గారి ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబరు 6 విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో సెప్టెంబరు 18 న నామినేషన్లు, అక్టోబరు చివరలో ఎన్నికలు జరుగుటకు ఏర్పాట్లు చేయబడినవని నేడు ఒక ప్రశ్నకు సమాధానముగా స్థానిక శాఖా మాత్యులు కల్లూరి చంద్రమౌళిగారు అసెంబ్లీలో తెలిపిరి (ఇందుకుసంబంధించి విశాఖపట్నంనుంచి వచ్చిన వార్త నిన్నటి పత్రికలో ప్రకటింపబడినది)

ప్ర :—పరోక్షజన ఓటు పై ఎన్నికలు జరపరాదా ?

స.–వీలులేదు

శ్రీ రామస్వామి.—18 న నామినేషన్లు అని ప్రకటించినమీదట ఇంకా మీమీంపలేమి ?

స —మీ మీంపు, ఆలస్యము ఏమీలేదు.

శ్రీ విశ్వనాథం.—పార్టీలు ప్రజలు, ఆయత్తపడటానికి ఒకనెల వ్యవధి ఇచ్చెదరా ?

స.—ఉండనే ఉన్నది ఈ నెల 18 నామినేషన్లు, ముప్పయిరోజుల తరువాత ఎన్నికలు.

పలాంగారు :—ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము రద్దు అయిపోయినది గనుక, కాంగ్రెసు పక్షంవారు అభ్యర్థులు పెట్టుకోవడానికి మరికొన్ని నెలలు వాయిదా వేయరాదా ? (నవ్వు)

స :—వాయిదా వేయవలసిన అవసరమేమీలేదు.

సముద్రం పోటు

మదరాసులో 66 గుడిసెలు కూలిపోయినవి

మదరాసు, సెప్టెంబరు 6 రాయపురంలో సముద్రంలోన్నివారాలు గాముందుకు త్రోసుకవచ్చి ఒడ్డుకోసేస్తున్నందుం 66 గుడిసెలు కొట్టుకపోయినవి. కార్పొరేషను కమిషనరు, ఇంజనీరు నేడుదయం అచ్చోటికిపోయి చూచి నష్టపోయిన వారికి మార్కెటువద్దగాని, వేరొక చోటగాని తిరిగి గుడిసెలు వేసుకొనుటకు తావుచూపిరి.

ధర్మాదాయముల బోర్డు చట్టం

మదరాసు, సెప్టెంబరు 6 హిందూ ధర్మాదాయములబోర్డు చట్టాన్ని శాసనసభి ప్రస్తుత సమావేశమునందే దర్శించుటకు మంత్రివర్గం నిన్న పాయంకాలం నిశ్చయించినట్లు డా॥ రాజుగారు తెలిపిరి. తాము ఢిల్లీపోయినపుడు కేంద్రప్రభుత్వంతో యీవిషయం దర్శింపగా వారికి కొన్ని ప్రతికూల విన్నపములు వచ్చినప్పటికి, చట్టం చేయుటకు ఆక్షేపించరని తెలిసినదని మంత్రిగారు చెప్పిరి.

మదరాసు కార్పొరేషన్

మదరాసు, సెప్టెంబరు 6 కార్పొరేషను జాగాలోనున్న మురికివాడెలు బాగుపరచుటకు అయే ఖర్చులో 3/4 వంతు, ప్రభుత్వంవారి జాగాలోనున్న వాటికి 3/4 వంతు గ్రాంటు ఇవ్వవలసిందిగా కోరుచు కార్పొరేషను సంఘంవారు నిన్న పాయంత్రం ఏకగ్రీవంగా తీర్మానించిరి మొత్తం 190 గూడెములున్నవనియు, ముందుగ 7 గూడెములు బాగుచేయుటకు 1 3/4 లక్షరూపాలనియు కమిషనరుగారు తెలిపిరి.

నీటి కుళాయిమీటర్లు రెండు మూడు రకాలవాటికి 8 అ, రూ 1. రూ 2 వరకు పెంచుచు కేరొక తీర్మానం అంగీకరించబడెను

శిబ్బందిని తగ్గించి రూ 3 3/4 లక్షల ఖర్చు తగ్గించుటకు కమిషనరు గానించిన సూచనలు తిరిగి ఉపసంఘవిచారణకు పంపిరి. ఆసంఘంలో పభ్యులుగ డా॥ యు. కృష్ణరావు గారు చేర్చుకొనబడిరి.

మార్కాపురండిపోనుంచి స్టేషనుకు బస్సు

బండ్లవాళ్ళ ఆందోళన

మార్కాపురం, సెప్టెంబరు 3. ఈ పట్టణమునుండి 8 1/2 మైళ్ల దూరమునున్న రైల్వే స్టేషనుకు గతి మూడురోజులుగ ఒక బస్సు నడచుచున్నది ఈ మార్గంలో ఒంటెద్దు బండ్లు, జట్కాబండ్లు తోలుకొని జీవనము చేయువారు నిన్న తంతిమూలకముగ పై అధికారులకు బస్సునుమళ్లీ రద్దుచేయవలెనని తెలుపుకొన్నారు గుంటూరు లేబరు ఆఫీసరుగారు వచ్చి ఈ బండ్లసంఘమునకు రు 10/- లు విరాళముగ యిచ్చిరి

బండ్ల యజమానులు నిన్న కార్మికసంఘాధ్యక్షుడు చీమలమర్రి వీరరాఘవయ్యగారధ్యక్షతను సమావేశమై ఈ బస్సు పడినందున 70 పైచిలుకు బీదకుటుంబాలకు జీవనోపాధి పోవుచున్నదని, కావున ఆ బస్సు రూటును వెంటనే రద్దుచేయవలెనని ప్రభుత్వమునుకోరుచును, తమమొరఆలకించనిచో సత్యాగ్రహం జరుపుటకు తీర్మానించిరి (స్వ వి)

ఉద్యోగముల ఖాళీలు

"VACANCIES"

(వారపత్రిక)

ఇండియాలోను విదేశములోను ప్రతివారముఖాళీలుగా వుండు ఉద్యోగముల జాబితాను ప్రకటించు ఏకైకపు యింగ్లీషు వారపత్రిక యిది యొక్కటే

విడిప్రతి రు 0-4-0. 8 నెలలకు రు 3-0-0

అన్నిచోట్లా ఏజంట్లు కావాలి

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

The Managing Editor, "Vacancies"
Weekly, Chetput, Madras 10

స్థాలూరు తాలూకాను శ్రీకాకుళం జిల్లాలో చేర్చినందుకు అసమ్మతి

పాలూరు, సెప్టెంబరు 5: పాలూరుతాలూకాను శ్రీకాకుళం జిల్లాలో చేర్చినందుకు తీవ్ర అసమ్మతి వెల్లడిస్తూ ఈవూరి పంచాయతీబోర్డువారు తీర్మానించారు బోర్డు అవసర సమావేశం అల్లు యిరుకుపాయుడుగారి అధ్యక్షతను జరిగింది ప్రజాభీష్టానికి విరుద్ధంగావున్న ఈ ఏర్పాటును ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని తీర్మానంలో ఉద్ఘాటించారు న్యాయ, పాలనాశాఖల విభజన సందర్భంలో ఈవూరిలోని స్టేషనరీ సబ్‌జేజ్ స్ట్రీటు కోర్టును తీసివేయుటవల్ల ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నవి కనుక ఆ కోర్టును తిరిగి ఇక్కడ పెట్టవలెనని కూడ తీర్మానించారు.

శ్రీ కృష్ణాటాకీస్‌లో
(మింటో బస్‌స్టాండు ఎదురుగా)
మద్రాసు 21
ప్రజాప్రోత్సహకులు వారి
మొదటిరాత్రి (కొత్త)
7—9—50 తేది
సా॥ 6 15; రా॥ 9 30 గంటలకు
8—9—50 నుండి రోజూ 3 ఆటలు;
మ॥ 2 45; సా॥ 6 15; రా॥ 9 30 గంటలకు.
ఉ. 9 గం నుండి 12 గం ల వరకు టిక్కెట్లు ముందుగా కొనుక్కొనవచ్చును.
ఫోన్ 4093

8—9—50 తేది నుండి విడుదల
మదరాస్ అశోక్ థియేటరులో
రోజూ 8 ఆటలు : మ॥ 2-45, సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు
చలనచిత్ర మధుర స్వరరాణి
సురయ
అమితముగా పటించిన
కర్టీస్ వారి
నాచ్
శ్యాం, ఓం ప్రకాశ్, వస్తి, కుల్దీప్ పాల్గొన్న చిత్రం.
సంగీతం, నాట్యములు, రంజకమైన హాస్యములతో నిండిన నాటకరాజము.
బాల్కనీ తిరగటులు ముందుగా రిజర్వుచేసుకొనవచ్చును



ఆక్వా వాచీలో పేరొందిన అయిస్టర్ పేటెంటు వాటర్ - ప్రూఫ్ సాధనము ఆకర్షణీయమే. అందువల్లనే ఇది యీ తరగతి గడియారములలో అనేక సంవత్సరములనుండి ప్రత్యేకస్థానంగా నున్నది.

పి. ఆర్. & సన్సు లిమిటెడ్.,
మదరాసు - ఉదకమండలము.

నాణ్యతకు చిహ్నము
అశోకా
వనస్పతి
రెండుమార్లు శుద్ధిచేసిన నూనె

అశోకాను ఉపయోగించుట వలన మీ వంట చిక్కులన్నియు తీరును. పైగా, ఇది పోషణకరమైన వంటనే మీ తలుపులకు కంతకును చేరుచేయును.

తయారు చేసినవారు
ఈస్టు కోస్టు ఫుడ్ ప్రొడక్ట్సు లిమిటెడ్
తాడేపల్లి : గుంటూరు జిల్లా.
పోర్ మెరింగ్ ఏజంట్లు:
లూయాడ్రేఫస్ అండ్ కంపెనీ లిమిటెడ్
99, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.